



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 20-8-2025 పేజీలు: 22


## 30న విశాఖలో జనసేన విస్తృత స్థాయి సమావేశం




- ముున్సిపల్ స్టేడియంలో బహిరంగ సభ
- హాజరుకానున్న పవన్ కళ్యాణ్
- వివరాలు వెల్లడించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**విశాఖపట్నం, ఆగస్టు 19, రీజనల్ బ్యూరో:** జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఈనెల 30వ తేదీన విశాఖలో నిర్వహించను న్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు. మంగళవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 30వ తేదీన స్థానిక మున్సిపల్ స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని చెప్పారు. దేశం కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకుంటూ ఈ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. వైసిపి పాలనలో ఎన్నో అరాచకాలను, ఇబ్బందులను ఎదుర్కొన్నామని, వీటన్నింటికీ తట్టుకొని పవన్ కళ్యాణ్ బలమైన శక్తిగా ఎదిగారని చెప్పారు. అందుకే రాష్ట్రంలో 100కు పైగా స్ట్రైక్ రేట్ తో త తమ పార్టీకి ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. 21 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలు సాధించి ఉప ముఖ్యమంత్రి పదవిని పవన్ కళ్యాణ్ దక్కించుకున్నారని (తరువాయి 2వ పేజీలో)

## పోర్టులో బొగ్గు మాఫియా హల్చల్!



- విశాఖ పోర్టు అడ్డగా మాఫీయా డన్‌లు తిష్ట
- పోర్టు సరుకుల దోపిడీకి 9 గ్యాంగులు పహారా..?
- కోన్నేళ్లగా నడుస్తున్న అక్రమ వ్యాపారం
- నిందితుడు కానిస్టేబుల్ కనుసన్నల్లో విచ్చలవిడిగా దొంగతనాలు
- కీలక సూత్రధారులుగా వెనుక నుండి మాజీ పోలీసులు
- తుపాకి కాల్పుల కేసులో పోలీసులకు చిక్కని ప్రధాన నిందితుడు
- తనని పట్టుకోలేరు అంటూ వన్ టౌన్ పోలీసులకు సవాల్
- స్పెషల్ బ్రాంచ్ పోలీసులపై అవినీతి ఆరోపణలు..!!
- ఏ విషయం సిపి దృష్టికి వెళ్లకుండా అవినీతి మత్తు
- మూడు పువ్వులు- ఆరు కాయలుగా కొనసాగుతున్న మాఫియా వ్యాపారం




(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖ పోర్టులో బొగ్గు మాఫియా హల్చల్ చేస్తుంది. అధికారులను అడ్డం పెట్టుకుని అనేక అక్రమ లావాదేవీలను చేపడుతుంది. ప్రస్తుతం విశాఖపట్నం పోర్టులో 9 గ్యాంగులు తమ కార్య కలాపాలను నిర్వహిస్తు న్నాయి. సుమారుగా అన్ని గ్యాంగ్‌లు యాక్టివ్ గా ఉన్నాయి. అటు పోర్టు అధికారులు అండదండలు ఇటు పోలీసు అధికారుల సహకారంతో వీరి అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. ఈ వ్యాపారంలోకి ఎవరైనా కొత్తగా వస్తే వారిని భయపెట్టి బెదిరించి (తరువాయి 2వ పేజీలో)

## 20 నుండి 24 వరకు
## కోర్టు ఉద్యోగాలకు పరీక్షలు




- అభ్యర్థులు 15 నిముషాలు ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి
- ప్రలోబాలకు లోను కావద్దు
- జిల్లా ప్రధాన న్యాయ ముర్తి చిన్నంశెట్టి రాజు

## అవినీతి మత్తులో వైద్య ఆరోగ్య శాఖ!



- నకిలీ ఆర్ఎంపీలపై చర్యలు శూన్యం..
- విచ్చలవిడిగా మధురవాడ,భీమిలీ, ఆనందపురం,పద్మనాభం లో తిష్ట
- పరిధికి మించి వైద్యం
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు
- అధికారులకు భారీగా ముడుపులు
- నకిలీలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్

(పద్మనాభం, ఆగస్టు 19, మేజర్ న్యూస్)

నకిలీ ఆర్ఎంపీ వైద్యులు పై వైద్య ఆరోగ్యశాఖ ఎటువంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తూ ఉండటం పట్ల పలు విమర్శలు వస్తున్నాయి. కొన్ని రోగాలకు వైద్యం చేయడానికి ఎంబిబిఎస్ డాక్టర్లు ఆలోచించే పరిస్థితులు ఏర్పడతాయి. కానీ ఆర్ఎంపీ వైద్యులు లేదా నకిలీ ఆర్ఎంపీ వైద్యులు ఎంబిబిఎస్ వైద్యులు చేయలేని వైద్యం కూడా చేసేస్తున్నారు. నిషేధించిన ఇంజక్షన్లు గాని అలాగే మందులు గాని రోగులకు ఇచ్చేస్తున్నారు. పరిమితికి మించి తెలిసి తెలియని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారు. గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు దూర ప్రాంతాలలో ఉన్న హాస్పటల్ కి వెళ్లి వైద్యం చేయించుకుని పరిస్థితులు ఉండటంతో తప్పనిసరి గ్రామాలలో ఉన్న ఆర్ఎంపి వైద్యులనే ఆశ్రయిస్తున్నారు. ఇదే తమకు అనుకూలంగా భావించి నకిలీ ఆర్ఎంపీ వైద్యులు పుట్టుకొస్తున్నారు. తమకి తెలిసి తెలియని వైద్యం చేస్తూ రెండు చేతుల సంపాదిస్తున్నారు. రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల పద్మనాభం మండలం రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో భద్రయ్యపేట గ్రామంలో నకిలీ వైద్యుల బాగోతం వెలుగులోకి వచ్చింది. కొద్దిరోజుల క్రితం సూర్య దినపత్రికలో వెలుగులోకి కిడ్నీ వ్యాధిగ్రస్తుల పై ప్రచురితమైన కథనాలలో జిల్లా యంత్రాంగం కదిలింది. నామమాత్రపు విచారణ చేసి వదిలేసారు. మండలంలో ఎంతమంది ఆర్ఎంపీలు ఉన్నారు, ఎంతమంది నకిలీ ఆర్ఎంపీలు ఉన్నారో కనీసం గుర్తించకుండా నిమ్మకినీరు నీరు ఎక్కినట్లుగా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వస్తున్నాయి. కొంతమంది (తరువాయి 2వ పేజీలో)




## డోర్ టు డోర్ చెత్త సేకరణ శత శాతం షురూ

ప్రణాళికలు సిద్ధం

పారిశుధ్య విభాగం

(మొదటి పేజీ తరువాయి)

## 30న విశాఖలో జనసేన విస్తృత స్థాయి సమావేశం

మనోహర్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రిగా ప్రజల కోసం అహరహం శ్రమించి పవన్ అందరి మన్ననలు అందుకుంటున్నారని ఆయన చెప్పారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే దిశగా చర్యలు, అమరావతిలో అద్భుత రాజధాని నిర్మాణానికి అడుగులు ముందుకు వేస్తోందని తెలిపారు. ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు తీసుకున్న ప్రజాహిత నిర్ణయాలను ఒక్కటొక్కటిగా అమలు చేస్తున్నామని మనోహర్ వివరించారు. ఇదిలా ఉండగా జనసేన పార్టీకి 12 లక్షల సభ్యత్వం ఉందని, వర్తమాన రాజకీయాలు, భవిష్యత్తు కార్యాచరణ గురించి తమ పార్టీ విస్తృతస్థాయిలో చర్చించుకోవాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించినట్లు తెలిపారు. 30వ తేదీన జరిగే ఈ విస్తృతస్థాయి సమావేశం లో గత ప్రభుత్వం చేసిన అరాచకాలు, ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తామని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పార్టీ శ్రేణులు తరలి వస్తాయని వివరించారు. ఇందుకు తగిన ఏర్పాటు చేసేందుకు పార్టీ సీనియర్ నాయకులతో 12 కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని మనోహర్ తెలియజేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు మనోహర్ సమాధానం చెబుతూ తెలుగు వారికి సెంటిమెంట్ అయిన స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించవద్దని పవన్ కళ్యాణ్ గతంలోనే కేంద్ర మంత్రి అమిత్ షాను కోరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ విషయంలో తమ నిబద్ధతను కొనసాగిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతున్న స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం పోరాడుతామని, కలిసివచ్చే పార్టీలతో కేంద్రం వద్దకు వెళ్లి తమ అభిప్రాయం తెలియజేయటానికి పవన్ కళ్యాణ్ సిద్ధంగా ఉన్నారని మనోహర్ చెప్పారు. అయితే స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ విషయంలో ప్రతిపక్ష నాయకుడు జగన్ ఎందుకు స్పందించడం లేదని, కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని మనోహర్ ప్రశ్నించారు.

(మొదటి పేజీ తరువాయి)

## వైద్య ఆరోగ్య శాఖ!

నకిలీ ఆర్ఎంపీ వైద్యులు వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో జలగాటమాడుతున్నారు. ఇదంతా తెలిసిన వైద్య ఆరోగ్యశాఖ కనీసం వారిపై చర్యలు తీసుకోకపోగా, మాకేంటి సంబంధం అనే విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా చేయని వైద్యం మేము చేస్తాం అన్నట్టుగా నకిలీ ఆర్ఎంపి లందరూ మూడు ఐ వి ఇంజక్షన్లు,ఆరు సెలైన్ బాటిలతో అన్న విధంగా వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్య ఆరోగ్యశాఖ ఎటువంటి చర్యలు చేపట్ట పోవడంపై సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి.

గ్రామాలలో జరుగుతున్న నకిలీ ఆర్ఎంపి వైద్యుల అరాచకాలు బయటికి రాకుండా ఉండేందుకు కొందరు వైద్యులు

వైద్యాధికారులకు కావలసిన మొత్తంలో ముడుపులు ఇస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.నెలసరి మామూలు కూడా అధికారులకు దండిగా వస్తూ ఉండటంతో నకిలీ ఆర్ఎంపీ బాధ్యులపై ఇటువంటి చర్యలు తీసుకోవడం లేదు.

పద్మనాభంలో ఖరీదైన మందులను వివిధ రోగులకు నకిలీ ఆర్ఎంపీ వైద్యులు ఇస్తూ వస్తున్నారు. ఈ మెడిసిన్ ఎక్కువగా వాడుతున్నారు. ఈ మెడిసిన్ లు ఇవ్వాలంటే ఒక ఎంబిబిఎస్ డాక్టర్ కూడా ఇవ్వడానికి భయపడతాడు. అలాంటిది వీళ్ళు 50 రూపాయలు ఉండే ఈ మెడిసిన్ ని 500 రూపాయలకి మార్కెట్లో అమ్ముతున్నారు.

ఈ మెడిసిన్ వలన డ్రింకింగ్ చేసేవాళ్లు డ్రింకింగ్ చెయ్యకుండా కంట్రోల్లో ఉంటారు అని చెప్పి వాడుతున్నారు. ఇది వాడేటప్పుడు ముక్కులో నుండి బ్లడ్ రావటం, మనిషి శరీరంలోని అవయవాలు పాడవడం జరుగుతుంది.అంతేకాకుండా ఈ మెడిసిన్ వాడటం వలన లైంగిక సమస్యలు ఎక్కువుగా వస్తాయని పలువురు చెబుతున్నారు.

చాలా మంది ఆర్ఎంపీ లు అబార్షన్ కోసం కూడా మెడిసిన్ సప్లై చేస్తున్నారు.క్లినిక్ లలో బెడ్స్ వేసి మరీ మినీ ఆపరేషన్ లు చేసేస్తున్నారు.

వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వీరిపై దృష్టి సారించకపోతే వీరి చేతిలో మరింత రోగులు తమ ప్రాణాలను వదులుకోవాల్సి వస్తుందని చాలామంది గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలు చెబుతున్నారు.

# పోర్టులో బొగ్గు మాఫియా హల్చల్!

(మొదటి పేజీ తరువాయి)

ఫోర్ట్ ఏరియాలోకి అడుగు పెట్టకుండా చేస్తున్నారు. అవసరమైతే భౌతిక దాడులకు కూడా తెగబడుతున్నారు. హత్యలు చేయడానికి కూడా వెనకడుగు వేయడం లేదు. ఈ క్రమంలోనే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిలకపేట వద్ద చేపల రాజేష్ అనే వ్యక్తిపై దూడ నూకరాజు, కానిస్టేబుల్ సత్ఫల నాయుడు దేశీయ తుపాకితో కాల్పులు జరిపి పరారయ్యారు. ఈ ఘటనలో తుపాకీ బుల్లెట్ గాయంతో కేజీహెచ్ లో చేరిన చేపల రాజేష్ ప్రాణాలతో బయటపడినట్లు తెలుస్తుంది.అతనికి వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఈ కేసులో నిందితులు ఉన్న కానిస్టేబుల్ వన్ టౌన్ పోలీసులకు సవాల్ విసిరుతూ వరుస నేరాలకు పాల్పడుతున్నారు. సిపి ఆదేశాలతో వన్ టౌన్ సీఐ జీడి బాబు నిందితులను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

### కోకొల్లలుగా మాఫీయా గ్యాంగ్లు తిష్ట...

విశాఖపట్నం పోర్టులో చుట్టుపక్కల ప్రాంతాలకు సంబంధించి ఉన్న కొందరు నేరస్తులు అటు పోలీసు అధికారులతోనూ ఇటు పోర్టు అధికారులతోనూ చేతులు కలిపి బొగ్గు అక్రమ రవాణా తరలింపులో చాలా యాక్టివ్ గా ఉన్నారు. ఈ వ్యాపారంలో కోట్ల రూపాయలు వస్తూ ఉండటంతో ఇతర గ్యాంగులు కూడా ఈ వ్యాపారం లోకి అడుగుపెట్టాయి. ఇక్కడే అసలు సమస్య మొదలయ్యింది. ఇక్కడ గ్యాంగులు ఎక్కువ కావడంతో తమకు వచ్చే ఆదాయం తగ్గుతూ వస్తూ ఉంది.దీంతో గ్యాంగుల మధ్య వార్ మొదలైంది. ఈ వ్యాపారం నుంచి తప్పుకోవాలని ఒకరికొకరు వార్నింగులు ఇచ్చుకున్నారు. వార్నింగ్ ఇచ్చిన వెనక్కి తగ్గకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని మరోసారి హెచ్చరించుకున్నారు. అయినప్పటికీ ఒకరి మాటొకరు పట్టించుకోలేదు.

తమ వ్యాపార లావాదేవీలను కొనసాగిస్తూ వస్తున్నారు. చర్చల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రయత్నించినప్పటికీ కూడా అవి విఫలమయ్యాయి. ఈ క్రమంలోనే ఒకరి మధ్య ఒకరికి గొడవలు జరగడం ప్రారంభమయ్యాయి. సుమారుగా తొమ్మిది గ్యాంగులు ఇప్పుడు అక్కడ తిష్ట వేసుకుని కూర్చున్నట్లు తెలుస్తుంది.

### పోలీసులే డాన్ లు గా..?

పోలీసులే డాన్ లు గా ఇక్కడ వ్యాపార లావాదేవీలు కొనసాగుతున్నాయి. కొందరు పోలీసుల అధికారులు గుట్టుగా పోర్టు లో అక్రమ వ్యాపారాలు చేస్తున్నారు. అక్రమ మార్గంలో కోట్లాది రూపాయలు వెనుకేసుకుంటున్నారు. ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై ఇప్పటికే ఈ ఏడాది లో అనేక లోపాలు పెట్టిన హార్బర్ పోలీసులు బయట పెట్టడం జరిగింది.గత 10 ఏళ్ల గా పోర్టు మాఫీయా దొంగలు భారీగా సంపాదించినట్లు తెలుస్తుంది.బొగ్గు, మాంగనీసు, కుకింగ్ బొగ్గు,సెల్ఫర్, ముడి సరుకులు దొంగలించడంలో వీరు సిద్ధహస్తులు.గతంలో పని చేసిన అధికారులే ఈ అక్రమ వ్యాపారాలకు సూత్రధారులుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే పోర్టు లో వీరి బినామీ ల పేరు లతో కోట్లాది వ్యాపారాలు నడుస్తున్నాయి.ఇప్పటి వరకు సీపీ దృష్టి పెట్టలేకపోయారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### విచ్చలవిడిగా సంపాదన..?

2018 నుండి 2023 వరకు విచ్చలవిడిగా హార్బర్ క్రైం, లా అండ్ ఆర్డర్ పోలీసులు విచ్చలవిడిగా సంపాదించినట్లు సమాచారం. పోర్ట్ ఏరియాలో ఉన్న గ్యాంగులతో చేతులు కలిపి వారు చేస్తున్న అక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తూ వారి నుంచి పోలీసులు భారీగా ముడుపులు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. పోలీసులకు నెల మామూలు కూడా ఆ గ్యాంగుల నుంచి వస్తున్నట్లు తెలుస్తుంది. అందుకే పూర్తి ఏరియాలో జరుగుతున్న బొగ్గు మాఫియా అక్రమ లావాదేవీలపై పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అయితే ప్రస్తుతం హార్బర్ పోలీసులు కేసులు తో భయపడ్డ మాఫీయా గ్యాంగ్లు తమ కార్యకలాపాలను కొద్దిగా తగ్గించినట్లు తెలుస్తుంది. సిపి ఆదేశాలతో అనేక గ్యాంగ్ లపై హార్బర్ లా అండ్ ఆర్డర్ పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపించినట్లు సమాచారం. తుపాకీ కాల్పుల కేసు లో ఏ3 గా ఉన్న కానిస్టేబుల్ నాయుడు మహారాణి పేట క్రైం కానిస్టేబుల్ గా ఉన్న సమయంలోనే పోర్టు లో బొగ్గు అక్రమ తరలింపు విషయంలో బీజం పడినట్లు తెలుస్తుంది.

### అంతర్జాతీయ మార్కెట్లో విశాఖ పోర్టుకు మంచి గుర్తింపు..

అంతర్జాతీయ స్థాయిలో లో విశాఖ పోర్టుకు మంచి గుర్తింపు ఉంది. విశాఖపట్నం పోర్టులో ఎగుమతులు అంటే, పోర్టు ద్వారా ఇతర దేశాలకు వస్తువులను పంపడం. దిగుమతులు అంటే ఇతర దేశాల నుండి వస్తువులను పోర్టు ద్వారా తెప్పించుకోవడం. ఈ విశాఖ పోర్టు, భారతదేశంలోని ఒక ముఖ్యమైన ఓడరేవులలో ఒకటి, ఇక్కడ నుండి వివిధ రకాల వస్తువులు ఎగుమతి, దిగుమతి అవుతాయి. ఇందులో వివిధ రకాల వస్తువులు ఉంటాయి, ఉదాహరణకు, ఇనుప ఖనిజం, బొగ్గు, ఎరువులు, ఆహార ఉత్పత్తులు, మొదలైనవి. విశాఖ పోర్టు, కంటైనర్ ఎగుమతులకు కూడా ప్రసిద్ధి చెందింది. అమెరికా వంటి దేశాలకు రొయ్యల ఎగుమతి కూడా విశాఖ పోర్టు ద్వారా జరుగుతుంది. విశాఖపట్నం పోర్టు, ఆంధ్రప్రదేశ్ , చుట్టుపక్కల ప్రాంతాలకు ఎగుమతులు, దిగుమతులకు ముఖ్యమైన కేంద్రం. ఇది దేశంలోనే నాల్గవ పెద్ద ఓడరేవు, పురాతన నౌకా నిర్మాణ కేంద్రం. విశాఖ పోర్టు, అంతర్జాతీయ మార్కెట్లో వివిధ రకాల ఉత్పత్తులను రవాణా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

### 9 గ్యాంగ్లు విశాఖ పోర్టులో తిష్ట ?..

దాదాపు 9 గ్యాంగ్లు పైగా ఈ పోర్టు లో తిష్ట వేసి వచ్చిన సరుకులు ను దర్జాగా దొంగతనం చేసి ఇతర రాష్ట్రాల కి అమ్మకాలు చేస్తూ దర్జాగా కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఈ గ్యాంగ్ లపై సీపీ సరైన దృష్టి పెట్టకపోవడం వల్ల ఆ గ్యాంగులు మరింతగా రెచ్చిపోతున్నాయి. ఇక్కడ బొగ్గు అక్రమ తరలింపు మాఫీయా నడుస్తోందనే విషయమే సీపీకి తెలియదంటే కింద స్థాయి పోలీసు అధికారులు ఎంత అవినీతికి పాల్పడుతున్నారో అర్థమవుతుంది. స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు ఇక్కడ వ్యవహారం పూర్తిగా పూసగుచినట్లు తెలుసు అందరికి పెద్ద మొత్తంలో సూట్ కేసులు వెళ్లడంతో ఏ పోలీసు బాస్ వచ్చిన ఇక్కడ మాఫీయా కోసం బయటికి రానివ్వడం లేద..?

### స్పెషల్ బ్రాంచ్ పై అవినీతి ఆరోపణలు ?..

విశాఖ పోర్టు ఏరియాలో జరుగుతున్న అక్రమ లావాదేవీలకు సంబంధించి అలాగే అక్రమ బొగ్గు తరలింపు విషయంలో పూర్తి విషయాలు స్పెషల్ బ్రాంచ్ కి తెలిసినప్పటికీ కూడా ఆ విషయం సిపి వరకు చేరవేయడంలో విఫలమయ్యారని తెలుస్తుంది. ఇటువంటి విషయాలు సిపి దృష్టికి తీసుకు రాకుండా జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం.ఈ వ్యవహారంలో స్పెషల్ బ్రాంచ్ అధికారులకు కూడా ముడుపులు పెద్ద ఎత్తున వస్తూ ఉండటంతో ఆ గ్యాంగులకు వీళ్ళు పెద్ద ఎత్తున సపోర్ట్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్పెషల్ బ్రంచ్ లో ఇంత అవినీతి దాగున్న, విదేశీయాల పాస్ పోర్టు వేరఫికేషన్ లో లంచాలు మింగేసారని ఆరోపణలు వచ్చిన కనీసం చర్యలు తీసుకోకుండా చోద్యం చూడడం తప్ప సరైన పరివేక్షణ లేదనే విమర్శలు వస్తున్నాయి.జిల్లా మంత్రి చెప్పారనే భయం తో కమిషనరేట్ అధికారి కి దైర్యం సరిపోవడం లేదని కమిషనరేట్ లో అధికారులు,సిబ్బంది గుసగుసలాడుతున్నారు.

### వన్ టౌన్ పోలీసులకు నిందితుడు సవాల్..!!


తుపాకీ కాల్పుల ఘటనలో నిందితులు పోలీసులకు సవాల్ విసినట్లు ఉంది. వన్ టౌన్ సీఐ జీడి బాబు నిందితుల సవాల్ ను ఛాలెంజింగ్ గా తీసుకున్నారు.ఈ కేసు లో ఇప్పటికే ఇద్దరు ఇద్దరు రిమాండ్ కి తరలించినట్లు తెలుస్తోంది. ప్రధాన నిందితులు పోలీసు కానిస్టేబుల్ వన్ టౌన్ సీఐ కి సవాల్ విసరడంతో వన్ టౌన్ పోలీసులు కూడా ఈ కేసు పై సీరియస్గా దృష్టి సారించారు. పోలీసు వ్యవస్థలో ఉన్న లోసుగులు అన్ని తెలిసిన నిందితుడు కానిస్టేబుల్ దమ్ముంటే తమను పట్టుకోవాలని వన్ టౌన్ సీఐ కి సవాల్ విసిరాడు. అయితే 48 గంటలు గడిచిన ప్రధాన నిందితుడిని పట్టుకోలేకపోయారు.. దీనితో వన్ టౌన్ సీఐ కొన్ని బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం వేట సాగిస్తున్నాయి.




# ఈ 30న పవన్ కళ్యాణ్ సమావేశాన్ని విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

**అచ్చుతాపురం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** ఏపీ ,తెలంగాణ లో ఉన్న జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పాల్గొన్న ..ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు వంశీకృష్ణ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన విశాఖ లోని మున్సిపల్ స్టేడియంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నాము. ఈ సమావేశానికి ఏపీ తోపాటు తెలంగాణ నుంచి క్రియాశీలక కార్యకర్తకను ఆహ్వానించము. అధినేత పవన్ కళ్యాణ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఉంటుంది. సమావేశం విజయవంతం చేయడానికి 12 కమిటీలు ఏర్పాటు చేసుకున్నాము. 12.43 లక్షల మంది సభ్యులు జనసేన పార్టీ కి ఉన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రేవేటికరణ ఆపాలని కేంద్రం పై జగన్ ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదు స్టీల్ ప్లాంట్ విషయంలో నిర్దిష్టమైన నిర్ణయం అవసరం. స్టీల్ ప్లాంట్ విషయంలో మా చిత్తశుద్ధి, బాధ్యత పై ఎవరు ఆలోచించాల్సిన అవసరం లేదు. స్టీల్ ప్లాంట్ విషయంలో అందరు కంటే ముందు పవన్ కళ్యాణ్ ఢిల్లీ కి వెళ్లారు. స్టీల్ ప్లాంట్ ప్రేవేటికరణ వద్దని అమిత్ షా కలసి అబ్యర్థించారు.



# 30న అంబేద్కర్, జగజ్జీవన్‌ల విగ్రహావిష్కరణ కార్యక్రమం

### పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**దేవరాపల్లి, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** మండలంలోని కలిగొట్ల గ్రామంలో ఆగస్టు 30న ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత్ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ల విగ్రహాల ఆవిష్కరణ జరుగుతుంది. ఈ మేరకు మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం దళిత నేతల విగ్రహాల ఆవిష్కరణ పోస్టర్ ను మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న జరిగే విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలిగొట్ల గ్రామ ఉత్సవ ఆహ్వాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందించిన

### ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే సిసి రోడ్డుకు మరమ్మతులు



**అచ్చుతాపురం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం అచ్చుతాపురం పంచాయతీలో గల సీసీ రోడ్డు గోతుకులమయంగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని నిన్న సూర్య దినపత్రిక లో వచ్చిన వార్తకు స్పందించి మంగళవారం ఎట్టకేలకు సిసి రోడ్లు గుంతలను కప్పడం జరిగింది. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని పూడిమడక రోడ్డు నుండి ఎలమంచిలి వెళ్లే రోడ్డు వరకు గొయ్యిలను పూడ్చారు.

# మండలంలో 49 మందికి దివ్యాంగ పెన్షన్లు రద్దు

### ఎండిఓ సీతారామస్వామి



**రావికమతం, ఆగస్టు 19 ,మేజర్‌న్యూస్:** గత కొంతకాలంగా దివ్యాంగ పెన్షన్లు పొందుతున్న 49 మందికి సెప్టెంబర్ నెల నుంచి పెన్షన్ నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎండిఓ సీతారామస్వామి మంగళవారం తెలిపారు. దివ్యాంగ పెన్షన్ పొందుతున్న వారి వైకల్యంపై ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు విచారించి కొత్తగా సర్టిఫికెట్లు జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ పెన్షన్ పొందుతున్న శారీరిక మానసిక దృష్టిలోపం ఉన్న దివ్యాంగులకు మే, జూన్ నెలలో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి లలో వైకల్యం నిర్ధారించే పరీక్షలు వైద్యులు నిర్వహించారు. వీరిలో 40శాతం కన్నా తక్కువ వైకల్యం ఉండి దివ్యాంగ పెన్షన్ పొందుతున్న 49 మందికి పెన్షన్ పూర్తిగా రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. అలాగే 20 మందికి దివ్యాంగ పెన్షన్ నుంచి వృద్ధాప్య పెన్షన్లకు మార్పు చేస్తూ కూడా ఉత్తర్వులు జారీ అయ్యాయని చెప్పారు.మరో ముగ్గురికి తాత్కాలిక వైకల్యంగా నిర్ధారించారు. ఈ లబ్ధిదారులు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు వ్యక్తిగతంగా సచివాలయ సిబ్బంది అందజేసారని తెలిపారు. వీటిపై అభ్యంతరాలు ఉంటే తనకు ఫిర్యాదు చేయాలని కూడా ఆయన వివరించారు.

### పంచాయతీరాజ్ పనులపై సమీక్షించిన

# జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** పంచాయ తీరాజ్ అధికారులు తమ శాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ సూచించారు.మంగళవారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పంచాయితీ రాజ్ అధికారులతో పి.ఆర్ కి సంబంధించిన పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ఆర్ కి సంబంధించిన పనులకు సంబంధిత అధికారులను నియోజకవర్గాల వారీగా నాబార్డు, పాట్ హెూల్స్, మరియు ఇతర గ్రాంట్స్ వారీగా అడిగి తెలుసుకున్నారు. నాబార్డు ఆర్.ఐ.డి.ఎఫ్ (XXIX మరియు XXX) కి సంబంధించి మిగిలిన పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగులో ఉన్న మిగిలిన పనుల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో పంచాయితీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్లు ఆర్ .యస్. ప్రసాద్ , జి. యస్ .యస్ ప్రసాద్ , జి.శారదా కుమారి మరియు ఇతర ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఈ 31 నాటికి అన్ని సంక్షేమ వసతి గృహాల్లో ప్రవేశాలు పూర్తి చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు మరియు పాఠశాలలు, కళాశాలల్లో ఈ నెల 31 నాటికి శత శాతం ప్రవేశాలు పూర్తి చెయ్యాలని , మరియు అన్ని వసతి గృహాల్లో ప్రతి రోజు పక్కాగా మెనూ అమలు చెయ్యాలని కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలో అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులతో కలిసి వసతి గృహ సంక్షేమ అధికారులతో ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహములు, మరియు రెసిడెన్షియల్, కె జి బి వి పాఠశాలలో ప్రవేశల పై వీడియో కన్ఫరన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీ, మోడల్ కాలేజీ, మహాత్మా జ్యోతిరావ్ పూలె వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, కస్తూరిభా గాంధి బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూల్లో ఈ నెల 31 లోపు శత శాతం సీట్ల భర్తీ మరియు పక్కాగా మెనూ అమలు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలకు



బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత సంక్షేమ వసతి గృహల అధికారులదేనన్నారు.ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల, సాంఘిక, గిరిజన సంక్షేమ అధికారులు కె. శ్రీదేవి, రామనందం, మంగవేణి, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ పాఠశాలల కో-ఆర్డినేటర్లు, వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా మోడల్ స్కూల్, కె.జి.బి.వి. ల ప్రిన్సిపాల్స్, వసతిగృహ సంక్షేమ వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.


మహా విశాఖ నగర పాలక సంస్థ

పబ్లిక్ నోటీసు

రహదారి అభివృద్ధి ప్రణాళికపై పౌరుల అభ్యంతరాలు / సూచనలు

RC No. 510/2025/ACP-V/G1, Dt.01.08.2025

కమీషనర్, మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం వారు PT Corridor BRTS 100 feet wide Road పెందుర్తి DRM Office నుంచి అభివృద్ధి పనులు కారణంగా ప్రభావితమైన అయినా స్థలమునకు శ్రీమతి మేడసాని కరుణకుమారి గారు W/o శ్రీ మేడసాని మధుసూదన్ రావు గారి భార్యకు 1:4 నిష్పత్తిలో TDR జారీ చేయాలని ప్రతిపాదించి ఈ ప్రక్రియ G.O.Ms.No : 223 Dt: 09.07.2018 ప్రకారం జరుగుతుంది.

| S.no | Road | Name | Survey No. | Effected Site Extent |
|---|---|---|---|---|
| 1. | BRTS 100 feet wide | Medasani Karuna Kumari W/o Medasani Madhusudanarao | 121/1A1A of Marripalem Village | 70 Sq.Yds |

పై స్థలం బి.ఆర్.టి.ఎస్ రోడ్ నిబంధన ప్రకారం TDR సర్టిఫికెట్ కోసం పెండింగ్‌లో ఉన్నది.అందువల్ల ప్రజలు తమ అభ్యంతరాలు సూచనలు G.V.M.C నందు సమర్పించి సమాచారం అందజేయవలసినదిగా కోరడమైనది దీనికి సంబంధించి పిటి కారిడార్ అభివృద్ధి పనుల్లో స్థలం కోల్పోయిన వారికి TDR జారీ చేయుటకు G.V.M.C ద్వారా ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుండి 7 రోజుల్లోకి సూచనలు అభ్యంతరాలు మొదలైనవి లేనట్లయితే TDR నిబంధనల ప్రకారం ప్రాసెస్ చేయబడుతుంది.

Sd/- కమిషనర్, జి.వి.యం.సి.




## మరిచిపోయిన గతాలను గుర్తు చేసేదే ఫోటోగ్రఫీ: సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శంకర్రావు



**చీపురుపల్లి ఆగస్టు 19 మేజర్ న్యూస్ :** మరిచిపోయిన గతాలను ఎన్నో గుర్తు చేయడంలో ఫోటోగ్రఫీ కీలకమైందని చీపురుపల్లి సీఐ జి శంకర్రావు అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గంలోని సీనియర్ ఫోటోగ్రాఫర్ మల్లెంపూడి నర్సింగరావును మంగళవారం తన కార్యాలయంలో సత్కరించి పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాయాచిత్రాలు తీయడం అనేది దేవుడిచ్చిన వరం గా భావించాలన్నారు. తమకు గుర్తులేని ఎన్నో గతాలను ఫోటోల ద్వారా ఫోటోగ్రాఫర్లు తమ సేవలను అందజేస్తూ గుర్తు చేస్తారన్నారు. ఎప్పుడో జరిగిన సన్నివేశాలను కూడా కళ్ళకు అద్దినట్టు ఫోటోలు తీయడం లో ఫోటోగ్రాఫర్ల చాకచక్యం ప్రధానమైందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## "పెన్షన్ రద్దు మార్పులుపై అప్పీల్‌కు అవకాశం



**బాడంగి, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** పెన్షన్ రద్దు లేదా పెన్షన్ రకం మార్పు నోటీసులు అందు కున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించింది. ఇందుకోసం ఎంపీడీఓ కార్యాలయంలో పత్రాలు సమ ర్పించి మళ్లీ రీ–అసెస్‌మెంట్‌కు హాజరు కావాల్సి ఉంటుంది అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీనికోసం సమర్పించవలసిన పత్రాలుఎంపీడీఓ గారికి ఉద్దేశించి రాసిన అప్పీల్ అర్జీ, ఆధార్ కార్డు జిరాక్స్,పెన్షన్ రద్దు/మార్పు నోటీసు ప్రతులు, పాత సదరం సర్టిఫికేట్,కొత్త సదరం సర్టిఫికేట్,పెన్షన్ దారుడు ఆసుపత్రిలో చికిత్స పొందినట్లయితే సంబంధిత మెడికల్ డాక్యుమెంట్లు, అప్పీల్ సమర్పించిన తర్వాత ఎంపీడీఓ కార్యాలయం ద్వారా లబ్ధిదారులకు మళ్లీ "రీ–అసెస్‌మెంట్"నోటీసు జారీ చేయబడుతుంది. లబ్ధిదారులు మళ్లీ హాజరై వైద్యపరమైన పునఃపరిశీలనలో పాల్గొనవలసి ఉంటుందని ఎంపీడీఓ రామకృష్ణ ప్రజలకు తెలియజేశారు.

## మరమ్మత్తులకు గురైన కల్వర్టులపై
# పలకలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటారు
### – మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి



**బొబ్బిలి, ఆగష్టు 19, మేజర్ న్యూస్ :** వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ పక్కాగా ఉండాలని, మరమ్మత్తులకు గురైన కల్వర్టులపై పలకలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కమిషనర్ ఎల్.రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మల్లంపేట సచివాలయ పరిధిలో పర్యటించారు. అనంతరం మల్లమ్మ పేట సచివాలయ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. రోడ్డు పక్కన ఉన్న హీప్ లను తొలగించి కాలువలలోకి నీరు పారే విధంగా చూడాలని ఆదేశించారు. కాలువల బ్లాక్‌లను క్లియర్ చేయించాలని ఆదేశించారు. మరమ్మతులకు గురైన కల్వర్టును పరిశీలించి దానిపై పలకలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారిని ఆదేశించారు. ఒక ప్రాంతంలో కాలువ యొక్క ప్రవాహం సరిగ్గా లేదని గుర్తించి ఆ కాలువకు వెంటనే మరమ్మతులు చేయించి నీరు పారే విధంగా చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి ఆదేశించారు.

## వినాయక చవితి ఉత్సవాలకు మైక్ ఫర్మిషన్ తప్పనిసరి



**నెల్లిమర్ల, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలకు మైక్ ఫర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ బి గణేష్ తెలిపారు. నెల్లిమర్ల పోలీసు స్టేషన్ లో మహిళ పోలీసులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలలో తీసు కోవాల్సిన నియమాలపై చర్చించారు. ఉత్సవాలు నేపథ్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసే ముందు పోలీసుల అనుమతి తప్పనిసరి అని చెప్పారు. అలాగే ఊరేగింపులో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా పెద్ద పెద్ద శబ్దాలతో డీజే బాక్సులు పెట్టడం, మందు గుండు కాల్చడం నిషేధమన్నారు. పై వివరాలను వినాయక మండపాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులకు తెలియజేయాలని సూచించారు.

## కందివలసలో ఘనంగా షిరిడి సాయి సత్య వ్రతాలు





**పూసపాటిరేగ, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** మండలంలోని కందివలస శిరిడి సాయి గ్రామస్థాయి 18 వ వార్షికోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. షిరిడి సాయి గురుదేవులు అమ్ముల సాంబశివరావు 77వ జన్మ దినం సందర్భంగా సాయి గురు బొడ్డు విజయరామయ్య పుణ్య దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఉదయం వేకువ జాము నుంచే షిరిడి సాయి కి, దైవజ్ఞులుగా భావించే అమ్ముల సాంబశివరావు గురుదేవునికి కాకడ హారతి తో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమ య్యాయి. షిరిడి సాయి స్వామివారికి పంచామృతాలతో కూడిన అభిషేకా లతో పాటు కుంకుమ పూజలను కూడా నిర్వహించారు. అదేవిధంగా సాయి గురువు విజయరామయ్య ఆధ్వర్యంలో సాయి సత్య వ్రతాలను నిర్వహించగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్రాత విశిష్టతను విజయరామయ్య వివరించారు. అనంతరం భారీ ఎత్తున అన్న వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. చివరగా షిరిడి సాయిబాబా తో పాటు గురుదేవులు అమ్ముల సాంబశివరావు చిత్రపటాలతో పల్లకితో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సాయి సేవకులు, రిత్వికులు పాల్గొన్నారు.

## స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా కంపెనీలో
# వైభవంగాలో శ్రీ లక్ష్మి గణపతి సహితీ శత చండీ రుద్ర యాగం





**లక్కవరపు కోట, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** మండలంలోని శ్రీరాంపురం గ్రామ కేంద్రంగా నడపబడుతున్న స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ యాజమానులు బండి సురేష్ కుమార్వ పద్మ దంపతులు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి సహిత శత చండీ రుద్రయాగం కంపెనీ ఆవరణలో వేద పండితులు వేద మంత్రోచ్ఛర్ణ లతో మంగళవారం నుంచి ప్రారంభించారు తొలి రోజు ఉదయం యాగ సంకల్పం గోపూజ యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ట చండీ పరాయణ దీక్ష మండపారాధన అర్చన నీరాజన మంత్రపుష్పం వేద స్వస్తి చండీ హోవనం తదితర పూజా కార్యక్రమాలు వేద పండితులు సురేష్ దంపతులచే నిర్వహించడం జరిగింది తొలి రోజు పూజ కార్యక్రమం లో ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు పాల్గొనగా వేద పండితుల ఆశీర్వాధం అందజేశారు.

యాగశాల నిర్మాణం ఇతర ఏర్పాట్లను కంపెనీ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ పర్యవేక్షిస్తున్నారు అలాగే బుధవారం ఆగస్టు 20వ తేదీ మండపార్చన చండీ పరాయన ప్రారంభం శ్రీ చక్ర నవవా రార్చన చండీ హెూమం నిర్వహించడం జరుగుతుందని ఆగస్టు 21 గురువారం చండీ పరాయణ హెూమం మహా పూర్ణాహుతి అవబ్రదం వేద స్వస్తి మహాదాశీర్వచనంతో ఈ పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా గురువారం నాడు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాద పంపిణీ కంపెనీ ఆవరణ నిర్వహిస్తామని బాల కృష్ణ తెలిపారు కంపెనీలో ఉద్యోగులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎండీ కుమార్ సురేష్ తెలిపారు ఈ కార్యక్రమం లో సురేష్ కుమార్ కుటుంబ సభ్యులు కంపెనీ ప్రతి నిధులు పరిసర ప్రాంతం ప్రజలు నాయకులుకార్మికులు పాల్గొన్నారు


రేఖా నెం 10/2025, తే 19-08-2025

గ్రామ పంచాయతీ కార్యాలయం
పెదభోగిల

**బహిరంగ వేలం**

విజయనగరం జిల్లా సీతానగరం మండలం పెద్ద భోగిల గ్రామపంచాయతీ పరిధిలోగల రోజువారీ మార్కెట్, వారపు సంత యొక్క బహిరంగ వేలం 2025 -26 సంవత్సరమునకు తే 21- 08- 25 వ బహిరంగ వేలం గురువారం ఉదయం 11 గంటలకు యీ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు శ్రీ కార్యనిర్వాహణాధికారి /కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని నిర్వహించబడును. సదరు బహిరంగ వేలమును శ్రీ మండల విస్తరణాధికారి (PR&RD) సీతానగరం వారి సమక్షమున నిర్వహించబడును. పాటలో పాల్గొన్న సభ్యులు పంచాయతీనకు ఎటువంటి బకాయిలు ఉండరాదు. పాటలో పాల్గొన్నవారు ధరావత్తు మరియు సాల్వెన్సీ ముందుగా సమర్పించవలెను.

| క్రమ సంఖ్య | వేలం వివరములు | డిపాజిట్ | సాల్వెన్సీ |
|---|---|---|---|
| 1 | రోజువారి మార్కెట్ మరియు వారపుసంత | 5000/- | 2,00,000/- |

**గమనిక :** శ్రీ డివిజనల్ పంచాయతీ అధికారి పార్వతీపురం వారి నిర్ణీత ధరకు లోబడి వేలం జరుపబడును. ఏదైనా కారణము వలన గాని, నిర్ణీత ధర రాకపోయిన ఎడల వాయిదా ప్రకటన, దండోరా మూలముగా తెలియజేయబడును. మరియు పంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి వేలంపాట ఖాయ పర్చుట లేదా నిరాకరించుట పూర్తి అధికారం పంచాయతీ వారిది.

సం/- **పి. సురేష్**
కార్యనిర్వాహణాధికారి / కార్యదర్శి
పెద్ద భోగిల గ్రామపంచాయతీ




## ప్రతి పేదవాడి ఆకలి తీర్చడమే
# కూటమి ప్రభుత్వ ధ్యేయం
### ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్



**రణస్థలం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** రణస్థలం మండల కేంద్రం లో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ లో ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.60 లక్షలతో భవన నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.నియోజకవర్గం లో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. తొలిగా రణస్థలం లో అన్న క్యాంటీన్ మంజూరైందని చెప్పారు.నిత్యం వేలాదిమంది పేదలు, కూలీలు ఆకలి తీర్చే అన్న క్యాంటిన్ ఏర్పాటు కు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు,కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## కెజిబివి పొన్నాడలో న్యాయ అవగాహన సదస్సు

**- పిల్లలపై లైంగిక వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయి**
**అప్రమత్తంగా ఉండండి - బాల్యవివాహాలను నిషేధిద్దాం**
**- చట్టాలపై అవగాహన ఎంతైనా అవసరం**



**శ్రీకాకుళం,ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** చట్టాలపై పిల్లలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు తెలిపారు. పిల్లలపై లైంగిక వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని అలాంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జునైద్ అహ్మద్ మౌలానా వారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి కె. హరిబాబు స్థానిక పొన్నాడలో గల కెజిబివిను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలు విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు స్థానిక పొన్నాడలో గల కెజిబివి ను సందర్శించి 'జాతీయ న్యాయ సేవాధికార సంస్థ బాలలు స్నేహపూర్వక న్యాయ సేవలు' మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు తెలుసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు.

# ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలి
### ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వర రావు



**పలాస, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక భావాలు ప్రతీ ఒక్కరిలో కలిగి ఉండాలని పలాస మండలం రామకృష్ణా పురం శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వర రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపూర్ణ మహా అవతార్ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్యాశీస్సులతో అఖిల భారత శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో ఆగస్టు 17 న పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా దివ్య సన్నిధిలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్,హిమవాహిని రత్నాకర్,శ్రీ సత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ చక్రవర్తి,అఖిల భారత శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ప్రెసిడెంట్ నిమిష్ పాండ్య,కమలా పాండ్య చేతుల మీదుగా ప్రారంభించబడి భారతదేశంలో గల 60 పట్టణాల్లో,పల్లెల్లో,గ్రామాలలో శ్రీ సత్యసాయి రన్ అండ్ రైడ్ ఫర్ స్పిరిట్ ఆఫ్ యూనిటీ అనే 5 జ్యోతులు జ్యోతి కార్యక్రమము ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ఆగస్టు 31 మొదలు అయ్యి వచ్చే ఏడాది ఏప్రిల్ 24 వరకు 18000 కిలోమీటర్లు ప్రయాణం చేయును. ఇందులో భాగంగా 2 జ్యోతులు వెస్ట్ బెంగాల్ కు పయనవుతూ మార్గమధ్యంలో శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణా పురం నకు మంగళవారం మధ్యాహ్నం చేరుకోగా జ్యోతులకు ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు,వైస్ ప్రెసిడెంట్ తాళాసు శ్రీనివాస్,ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వేద మంత్రోచ్చారణ మరియు బ్రాస్ బ్యాండ్ తో పాటుగా భజన సంకీర్తనలతో స్వాగతము పలికారు. ఈ జ్యోతిలు దేశ నలుదిశలా పర్యటిస్తూ సత్య,ధర్మ,శాంతి,ప్రేమల తో పాటుగా ఆధ్యాత్మిక భావాలు అందరిలో పెంపొందించడమే ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశ్యం అని ట్రస్ట్ చైర్మన్ రామేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కన్వీనర్ బైరాగి మాస్టర్,సమితి కన్వీనర్ ఇప్పిలి తిరుమల,జోనల్ బాలవికాస్ కో ఆర్డినేటర్ శ్రీమతి అరుణ,పొట్నూరు శ్రీనివాసరావు,బెల్లాల వెంకటరమణ,శరత్ బాబు,జగదీష్,అనుదీప్,దాలేటి, లావణ్యకృష్ణ,మౌనికా, అనిత, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంకు
# నిర్మాణం కోసం స్థల పరిశీలన



**కోటబొమ్మాళి, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు పార్కు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో డిసిసిబి బ్యాంకు నిర్మాణం కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మంగళవారం ఆర్‌డీవో ఎన్, కృష్ణమూర్తి, స్థానిక తహసీల్దార్ ఆర్. అప్పలరాజులతో కలిసి స్థల పరిశీలన చేశారు. అంతకు ముందు కోటబొమ్మాళి పెద్ద చెరువుకు పడిన గండిని వారు పరిశీలించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్, ఆర్‌డీవో, తహసీల్దార్ వర్షాలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ఆగస్టు 20 నుండి డిగ్రీ ప్రవేశాలు...



**నరసన్నపేట, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాలు ఈనెల 20వ తేదీ నుండి నిర్వహించబడతాయని ప్రిన్సిపల్ శ్రీమతి శాంతి హేమ్ తెలియజేశారు. కళాశాలలో నిర్వహించబడుతున్న వివిధ రకాల కోర్సులకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు కళాశాల వెబ్సైట్ నందు గాని కళాశాల కార్యాలయం నందు గాని సంప్రదించవచ్చునని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో సైన్స్ విభాగంలో కంప్యూటర్ సైన్స్ కెమిస్ట్రీ మ్యాథమెటిక్స్ బోటనీ జువాలజీ మేజర్ కోర్సులను, బీకాం కోర్సులో కంప్యూటర్ అప్లికేషన్ బిఏ కోర్సులు ఎకనామిక్స్ పొలిటికల్ సైన్స్ మేజర్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నట్లు ఆమె తెలియజేశారు. ఇతర వివరాలకు 9441279592,9346444595 నెంబర్లకు సంప్రదించవచ్చునని ఆమె సూచించారు...

# తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**ఆమదాలవలస, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** రాజకీయంగా ఎదుర్కొనలేకే కొంతమంది తన వ్యక్తిత్వం పై దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పొందూరు మండలం లోలుగు కేజీబీవీ ప్రిన్సిపాల్ పై ప్రజలు ఫిర్యాదు చేయడంతోనే ఆమెను వేరొక ప్రాంతానికి అధికారులు బదిలీ చేశారని అన్నారు. ఆమెను మానసికంగా, శారీరకంగా హింసించినట్లు ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై ఎటువంటి ఆధారాలు ఉన్నా బయట పెట్టాలని సవాల్ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో ముగ్గురు ప్రిన్సిపాల్ తో మాట్లాడానే తప్ప, మరేనాడు ఆమెతో మాట్లాడలేదని తెలియజేశారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చట్టపరంగా ముందుకు వెళ్లి, న్యాయపరంగా ఎదుర్కొంటానని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై రివ్యూ చేసే అధికారం ఎమ్మెల్యేలకు ఉంటుందని తెలియజేశారు. దీనిపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం సరికాదని సూచించారు. ఈ తప్పుడు ఆరోపణలపై శాసనసభలో ప్రివిజిలైజేషన్ కమిటీ దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. ప్రిన్సిపాల్ దళితులకు సంబంధించిన అడ్మిషన్లు ఇవ్వనందున వారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. ప్రిన్సిపాల్ పై అనేక ఆరోపణలు ఉన్నాయని, అనేకసార్లు అవినీతికి పాల్పడ్డారని తెలియజేశారు. ఇటువంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమెను విచారించి అధికారులు బదిలీ చేశారని, ఈ బదిలీను తిరస్కరిస్తూ ఆమె నిరాధారణమైన ఆరోపణలు తనపై చేస్తున్నట్లు వివరించారు. ప్రిన్సిపాల్ ను అడ్డం పెట్టుకొని కొందరు వైకాపా నాయకులు రాజకీయాలు చేస్తున్నారని, ఇటువంటి నాయకుల బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలకు తన వ్యక్తిత్వం



పై నమ్మకం ఉందని, ప్రజలకు తనంటే ఏమిటో తెలుసునని ఇటువంటి ఆరోపణలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఎస్సీ చట్టాన్ని ప్రిన్సిపాల్ దుర్వినియోగం చేస్తూ పలువురు పై అక్రమ కేసులు పెట్టారని, బ్లాక్ మెయిల్ చేయడమే ఆమె నైజం అని తెలియజేశారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ చేసే ఆమెను పాముగా వైకాపా నాయకుల వాడుకొని తనపై బురదజల్లే ప్రయత్నాలు తెలిపారు. తన 30 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నడు మహిళల పట్ల, సమాజం పట్ల చులకనగా చూసిన ప్రస్తావన ఎక్కడా లేదని, నాపై కుట్రలు చేస్తూ వ్యక్తిత్వాన్ని హననం చేసేందుకు ప్రయత్నిస్తున్న కొందరిపై చట్టపరంగా ముందుకెళ్తానన్నారు. తన కుటుంబ సభ్యుల ప్రస్తావన గురించి మాట్లాడితే మర్యాదగా ఉండదని హెచ్చరించారు. తప్పుడు ఆరోపణలు చేసిన వాళ్ళందరూ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, కేజీబీవీ ప్రిన్సిపల్స్, నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ బోర్డు డైరెక్టర్ పంచకర్ల సందీప్‌కు అభినందనలు తెల్పిన భువనేశ్వరి



**తగరపువలస, ఆగస్టు 19 మేజర్ న్యూస్ :** స్థానిక జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు డైరెక్టర్ గా సోమవారం విజయవాడ (ఆటో నగర్ )వద్ద పొల్యూషన్ బోర్డు కార్యాలయం లో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిబాధ్యత స్వీకరించిన భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డా. పంచకర్ల నాగ సందీప్ కి జి వి యం సి 1వ వార్డు జనసేన అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి తాతా రవి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు పరిమి ప్రితం కృష్ణ, జనసేన నాయకులు శ్యామ్, వెంకటేశ్వర రావు, జుబేధర్, వీర మహిళలు హైమ, తదితరులు పాలొగొన్నారు.

## భీమిలి ప్రింట్ మీడియా అసోసియేషన్ ఏర్పాటు



**భీమిలి, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** భీమిలి ప్రింట్ మీడియా విలేఖరుల సంక్షేమం కోసం భీమిలి ప్రింట్ మీడియా అసోసియేషన్ మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పిఆర్వీ వర్మను (ఆంధ్రజ్యోతి) అధ్యక్షునిగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సుత్తి శ్రీనివాసరావు (విశాలాంధ్ర), ఉపాధ్యక్షునిగా లచ్చుబుగత గణపతి రావు (శ్రీ సూర్య), సహాయ కార్యదర్శిగా ముద్దాడ అప్పల రాజు (న్యూస్ 2020), కార్యనిర్వాహక కార్యదర్శిగా రాజేటి బసవ కృష్ణమూర్తి (మన భీమిలి), కోశాధికారిగా ఆరంగి రోజా (విజన్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పిఆర్వీ వర్మ మాట్లాడుతూ పత్రిక విలేఖరుల గౌరవాన్ని పెంచడంతో పాటు, వారికి సంక్షేమం, ఆరోగ్య భీమాలను కల్పించడం తమ సంస్థ లక్ష్యమని తెలియజేశారు. విలేఖరులంతా నీతి నిజాయితీలతో పని చేయాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా నిబద్ధతతో బాధ్యతను నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పి. రంగథామరావు, డి.వి. చలపతిరావు, కె. చిరంజీవిరావు, ముసునూరి సూర్య శ్రీనివాస్, భాగం లక్ష్మి పాల్గొన్నారు.

## శ్రీ పోలమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఆరిలోవ, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి మంగళవారం పురస్కరించుకుని మంగళ గౌరీ పూజ లో భాగంగా మహిళలచే కుంకుమ పూజలు ప్రధానార్చకులు రమేష్ శర్మ వేదమంత్రాల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ అధ్యక్షులు ఒమ్మిరాజు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



# ఘనంగా ఎన్ఎస్‌టీఎల్ 56వ వ్యవస్థాపక దినోత్సవం



**గోపాలపట్నం, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** రక్షణ పరిశోధన,అభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఓ) యొక్క ప్రీమియర్ నావల్ రీసెర్చ్ లాబొరేటరీ అయిన నావల్ సైన్స్ మరియు టెక్నలాజికల్ లాబొరేటరీ (ఎన్.ఎస్టి.ఎల్) తన 56వ వ్యవస్థాపక దినాన్ని పండుగ రీతిలో జరుపుకుంది. 1969 ఆగస్టు 20న 10 మంది సిబ్బందితో స్థాపించబడిన,(ఎన్.ఎస్టి.ఎల్) ప్రస్తుతం 184 మంది శాస్త్రవేత్తలు సహా 662 మంది సిబ్బందితో అలరారుతూ బహుముఖంగా అభివృద్ధి చెందింది రక్షణ పరిశోధన మరియు అభివృద్ధికి గణనీయమైన కృషి చేస్తోంది,నీటి అడుగున ఆయుధాలు మరియు వ్యవస్థల అభివృద్ధిలో నిమగ్నమవుతూ డి.ఆర్డి.ఓ యొక్క ప్రీమియర్ ప్రయోగశాలలలో ఒకటిగా గుర్తింపు పొందింది. అత్యాధునిక మరియు భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడం మరియు అందించడం ద్వారా భారత రక్షణ రంగాన్ని బలోపేతం చేయడానికి ఎన్.ఎస్టి.ఎల్ కట్టుబడి ఉంది. కనులపండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీడీ ఆర్ & డీ కార్యదర్శి & డీఆర్డీఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్, గౌరవ అతిథిగా నావల్ సిస్టమ్స్ & మెటీరియల్స్ (ఎన్.ఎస్& ఎం) డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.వి. హరప్రసాద్ మరియు విశిష్ట అతిథిగా మెటీరియల్ అసిస్టెంట్ చీఫ్ (డాక్ యార్డ్ &రీఫిట్) రియర్ అడ్మిరల్ అరవింద్ రావల్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులు దీపం వెలిగించి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. శాస్త్రవేత్త 'ఎఫ్' & ఎల్.ఆర్డి.సి -2025 చైర్మన్ డాక్టర్ పి.కె. పట్నాయక్ ఎల్.ఆర్.డి.సి-2025లో భాగంగా నిర్వహించిన అన్ని కార్యక్రమాల గురించి తన స్వాగత ప్రసంగంలో వివరించారుబీవివిధ సందర్భాలలో వర్క్స్ కమిటీ చేపట్టిన పలు కార్యకలాపాలతో కూడిన వార్షిక నివేదికను వర్క్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ హెచ్. ఎన్.దాస్ అందించారు.ఎన్.ఎస్.టి.ఎల్ సివిల్ ఎంప్లాయీస్ యూనియన్,వర్క్స్ కమిటీ మరియు ఎన్ఎస్టి.ఎల్ సభ్యుల సహకారంతో నిర్వహించిన సామాజిక సేవా కార్యకలాపాల గురించి ఆయన ప్రస్తావించారు. ఎన్.ఎస్టి.ఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ ఎన్.ఎస్టి.ఎల్ ఈఏడాది సాధించిన ముఖ్యమైన సాంకేతిక విజయాలను వివరించారు. భారత నావికాదళం యొక్క అవసరాలకు అనుగుణంగా నీటి అడుగున ఆయుధాల అభివృద్ధిలో ఆత్మ నిర్భరతను సాధించాలనే లక్ష్యంతో.. ప్రస్తుతమున్న ప్రపంచస్థాయి పరీక్షా సౌకర్యాలతో ఎన్.ఎస్టి.ఎల్ తన ఉత్తమ ప్రయత్నాలను చేస్తూ ముందుకు సాగుతోందని ఆయన అన్నారు.25 సంవత్సరాల సేవాకాలాన్ని పూర్తి చేసుకున్న అధికారులు మరియు సిబ్బందిని ఈసందర్భంగా సత్కరించారుబీ ఉత్తమ గ్రంథాలయ వినియోగదారులకు ప్రశంసాపత్రాలను పంపిణి చేశారుబీ మరియు 40 మంది సిబ్బందికి ముఖ్య అతిథులచే ప్రశంసా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్టిఎల్ సిబ్బంది యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన విద్యా భారతి రాష్ట్ర ఖేల్ కూద్ పోటీలు

**ఆరిలోవ, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 9వ వార్డు పరిధిలో గల విశాలాక్షి నగర్‌లోని బివికె హైస్కూల్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు భారతీయ విద్యకేంద్రం ఆతిధ్యం ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న రాష్ట్ర స్థాయి క్రీడా కార్యక్రమం. భారీ వర్షాలు ఉన్నప్పటికీ, ఆగస్టు 17, 18 మరియు 19 తేదీల్లో ప్రణాళిక ప్రకారం ఈ కార్యక్రమం జరిగింది, మొత్తం 592 మంది విద్యార్థులు, 377 మంది బాలురు మరియు 215 మంది బాలికలు, 32 మంది ఫిజికల్ డైరెక్టర్లు 100 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.లాంగ్ జంప్, షాట్‌పుట్, జావెలిన్, డిస్కస్ త్రో వంటి అథ్లెటిక్స్, అలాగే వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, చెస్, యోగా, ఖో-ఖో ఈవెంట్‌లను మొదటి రోజు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫిజికల్ సైన్సెస్ హెచ్‌ఓడి ప్రొఫెసర్ ఎ. పావని ప్రారంభించారు.ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిగుర ప్రతాప్ సింహ శాస్త్రి, యువతలో దేశభక్తి, శౌర్యం, జట్టుకృషి నైపుణ్యాలను పెంపొందించడంలో క్రీడల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, వారి సమగ్ర అభివృద్ధిని క్రీడలు చాలా ఉపయోగ పడతాయని ఆయన చెప్పారు. బివికె చైర్మన్ ఆచార్య జి. నాగేశ్వరరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, విద్యా భారతి కార్యదర్శి జి . ప్రతాప్ సింహ శాస్త్రి, కార్యకారిణి సభ్యురాలు ధరణి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ రాష్ట్ర స్థాయి క్రీడలలో శ్రీ విజ్ఞాన విహారం - విజయవాడ ఆల్ రౌండ్ ఛాంపియన్‌గా నిలిచింది.200 మంది విద్యార్థులు క్షేత్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని నిర్వాహకులు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి సంఘటనా కార్యదర్శి కన్నా భాస్కర్, , బివికె కార్యదర్శి వి.ఆర్. సత్యనారాయణ, ఏవీఎస్ ఆచార్యులు, బి నారాయణ రావు, సత్యనారాయణ, కె. ఎస్ చక్రవర్తి, మరియు కె శంకర్ పాల్గొన్నారు.

## జోన్5 ఏసీపీగా తిరుపతిరావు

**కంచరపాలెం, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** జీవీఎంసీ జోన్5 ఏసీపీగా ఎం.తిరుపతిరావు మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు గతంలో జోన్2 ఏసిపిగా విధులు నిర్వహించి జోన్5 కి బదిలీ వచ్చారు. జోన్లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులను పరిశీలిస్తామని నిబంధన అధిక్రమిస్తే చర్యలు తప్పవని ఏసీపి తెలిపారు జీవీఎంసీ, ఆదాయానికి గండి కొట్టే నిర్మాణాలపై చర్యలు తప్పవని జీవీఎంసీ ఆదాయాన్ని పెంచి సంస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టే దిశగా అడుగులు వేస్తామని తెలిపారు క్రింది స్థాయి సిబ్బంది సహకారం తోనే ఇది సాధ్యమవుతుందని తెలిపారు.



## వార్డు సమస్యలపై మేయర్‌కు వినతి

**మధురవాడ, ఆగస్టు 19 మేజర్ న్యూస్ :**వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావుకు ఐదవ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ మొల్లి హేమలత వినతిపత్రం అందించారు. ముఖ్యంగా వార్డులో దశాబ్దాల క్రితం వేసి పూర్తిగా మరమ్మత్తులకు గురై ఉన్న రోడ్లు,కాలవలను వెంటనే పున:నిర్మించాలని, శివశక్తి నగర్ నుండి మారికవలస ఐటీ సెజ్ రోడ్డును కలుపుతూ కల్వర్టు మరియు రోడ్డును వెంటనే వేయాలని, బోరవానిపాలెం ప్రధాన రహదారి,కాలువలను పునర్మించాలని, బొట్టవానిపాలెం చెరువును ఆధునికరించాలని, మారికవలస పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయాలని అలాగే మారికవలస నుండి ఐటీ సెజ్ కు వెళ్ళే 100 అడుగుల రోడ్లో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని, వార్డులో వీధి లైట్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, ప్రధాన కూడళ్లలో రింగ్ పోల్ లైట్ లు ఏర్పాటు చేయవలసిందిగా, తదితర వార్డు సమస్యలును తెలియజేస్తూ సత్వరమే పరిష్కరించాలని కార్పొరేటర్ హేమలత మేయర్ ను కోరారు. సానుకూలంగా స్పందించి దసలవారీగా వార్డు సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని మేయర్ శ్రీనివాసరావు హామీ ఇచ్చారని కార్పొరేటర్ హేమలత తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.



## ఆసియా కప్ టీమిండియా మేనేజర్‌గా ప్రశాంత్



**ఆనందపురం, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** ఆసియా కప్ టీమిండియా మేనేజర్ గా పివిఆర్ ప్రశాంత్ ఇది తెలుగు వారికి అపూర్వ గౌరవం అని ఆనందపురం మండలం తర్లవాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు పేర్కొన్నారు ప్రశాంత్ భీమవరం ఎమ్మెల్యే రామాంజనేయులకు కుమారుడు కాగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావుకు అల్లుడు కావడం భీమిలి నియోజకవర్గం క్రీడా అభిమానులు ప్రశాంత్ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని సర్పంచ్ బి ఆర్ బి నాయుడు తెలిపారు

### ప్రపంచ ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్

# గొప్ప అనుభూతినిచ్చింది

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్






**విశాఖపట్నం, ఆగష్టు 19 మేజర్ న్యూస్ :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఛాయాచిత్ర ప్రదర్శన తనకు గొప్ప అనుభూతినిచ్చిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ అన్నారు. బీచ్ రోడ్డులో బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విశాఖ మ్యూజియంలో వైజాగ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని రెండు రోజుల ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఫోటోగ్రాఫర్ల ప్రత్యేక ఛాయాచిత్ర ప్రదర్శనను నిశితంగా పరిశీలించి ఆయన స్వయంగా తన మొబైల్ ద్వారా పలు ఫోటోలను క్లిక్ మనిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజాగ్ ఫోటో జర్నలిస్టులు ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ ఆద్యంతం అద్భుతంగా ఉందన్నారు. ఈ ఎగ్జిబిషన్ ఒకవైపు నగరాభివృద్ధికి సంబంధించిన ఫోటోలు తో పాటు మరోవైపు పలు సమస్యలను ప్రతిబింబిస్తూ, ఇంకోవైపు అనేక విజయాలకు స్ఫూర్తిగా నిలిచింది అన్నారు. ఈ ఎగ్జిబిషన్ ను సందర్శిస్తే గత ఏడాదిగా జరిగిన అనేక సంఘటనలు మనకు గుర్తుకు రావడం ఖాయం అన్నారు. ఫోటోగ్రాఫర్లు తీసే ఛాయాచిత్రాలు అక్కడ జరిగే సంఘటన కళ్ళకు కట్టేలా ప్రతిబింబిస్తాయని తెలియజేశారు. ఆయా ఫోటోల ద్వారా నగరంలో అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందన్నారు. వచ్చే సంవత్సరం తప్పకుండా స్క్రీన్ ద్వారా ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శన ప్రతి ఒక్కరూ తిలకించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. దానికి జీవీఎంసీ తరఫున సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయన్నారు. ప్రపంచ స్థాయిలో సైతం ఫోటోగ్రాఫర్స్ కు గుర్తింపు ఉందన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన రెండు రోజులు ఫోటో ఎగ్జిబిషన్ లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించడానికి వచ్చిన పలు స్కూలు విద్యార్థులతో కమిషనర్ మాట్లాడుతూ ఇక్కడ ప్రదర్శించిన మంచి ఫోటోలను గుర్తించి సోషల్ మీడియాలో ఉపయోగించాలని వారికి సూచించారు . జీవీఎంసీ జోన్ – 3 జోనల్ కమిషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ అద్భుతమైన రీతిలో ఫోటో ఎగ్జిబిషన్ ఉందన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాలు చూస్తుంటే ఒక్కసారిగా గత ఏడాది నుంచి ఇప్పటివరకు చోటుచేసుకున్న అనేక విషయాలు తెలుస్తున్నాయన్నారు . అనంతరం కార్యక్రమంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని విజయవాడ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో ఉత్తమ ఫోటో జర్నలిస్టులుగా గెలుపొందిన ఫోటో జర్నలిస్టులకు కమిషనర్ చేతుల మీదుగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమానికి వైజాగ్ ఫోటో జర్నలిస్టుల ప్రెసిడెంట్ వై. రామకృష్ణ అధ్యక్షత వహించగా సెక్రటరీ ఎండి నవాజ్, కోశాధికారి ఎ.శరత్ కుమార్ ఇతర సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులంతా కలిసి జీవీఎంసీ కమిషనర్ ను ఘనంగా సత్కరించి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ మ్యూజియం అసిస్టెంట్ డైరెక్టర్ ఫాల్గుణరావు, జీవీఎంసీ పిఆర్ఓ నాగేశ్వరరావు, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు నగర ప్రజలు పాల్గొన్నారు.

### 20 నుండి 24 వరకు

# కోర్టు ఉద్యోగాలకు పరీక్షలు



- **అభ్యర్థులు 15 నిముషాలు ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి**
- **ప్రలోబాలకు లోను కావద్దు**
- **జిల్లా ప్రధాన న్యాయ ముర్తి చిన్నంశెట్టి రాజు**

**విశాఖపట్నం, ఆగస్ట్ 19 , మేజర్ న్యూస్:** జిల్లాలోని న్యాయ స్థానాలలో సిబ్బంది నియామకానికి ఈ నెల 20వ తేది నుండి 24వ తేది వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు తెలిపారు. పరీక్షల నిర్వహణపై హై కోర్టు జారీచేసిన సూచనలను చిన్నంశెట్టి రాజు జిల్లా జడ్జి ఛాంబరులో మంగళవారం మీడియాకు వివరించారు. జిల్లా కోర్టులో స్టెనోగ్రాఫర్–III, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఎక్జామినర్, కాపియిస్ట్, డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీసు సబార్డినేట్ పోస్టులకు పరీక్షలు నిర్వహిస్తారని, 3 షిఫ్ట్ లలో ఈ పరీక్షలు కంప్యూటర్ ద్వారా జరుగుతాయని తెలియజేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్తులు పరీక్షా సమయానికి 15 నిముషాలు ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. గేటు మూసిన తర్వాత పరీక్ష కేంద్రానికి అభ్యర్థులను అనుమతించరన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఐడి ప్రూఫ్ ను తీసుకురావాలన్నారు. హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవడంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే హెల్ప్ డెస్క్ నంబరు 0863-237252 లేదా ఈమెయిల్ helpdesk-hc.ap.aij.gov.in ద్వారా సంప్రదించాలన్నారు. పరీక్షలలో అర్హత సాధించిన స్టెనోగ్రాఫర్–III, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, కాపియిస్ట్, డ్రైవర్లకు తరువాత స్కిల్ టెస్ట్ నిర్వహిస్తానన్నారు. దివ్యాంగులైన పరీక్ష రాయలేని వారికి మెడికల్ ఎమర్జెన్సీ వలన పరీక్ష రాయలేని వారికి వారి అభ్యర్థన మేరకు స్క్రైబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నోటిఫికేషన్ లో ఇచ్చిన నిబంధనల ప్రకారం పరీక్షలు జరుగుతాయని అభ్యర్థులు ఎటువంటి ప్రలోభాలకు లోనుకావద్దని పుకార్లను నమ్మవద్దని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు తెలిపారు.

## పాత పరదేశి పాలెం వంతెనను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, ఆగష్టు 19 మేజర్ న్యూస్ :** జీవిఎంసి జోన్ వన్ పరిధిలో గల పాత పరదేశి పాలెం లోని పురాతన వంతెన వలన ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నూతన వంతెన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను, రోడ్లు & భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీర్లను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ పరిధిలోని 1వ జోన్, 2 వ జోన్ ల మధ్య ఉన్న పాత పరదేశి పాలెం వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పాత పరదేశి పాలెం ప్రాంతంలో ఉన్న గెడ్డ పారే వంతెన వర్షాకాలంలో వంతెన పైనుంచి వర్షపు వరదనీరు పారుతున్నందున సమీపంలోని ప్రజల రాకపోకలకు చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ప్రత్యామ్నాయ చర్యలు ఏర్పాటు లో భాగంగా ఆ వంతెన స్థానంలో నూతనంగా వంతెన నిర్మాణం చేపట్టేందుకు జీవీఎంసీ, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా ఒక ప్రణాళిక ప్రకారం అంచనాలు తయారు చేయాలని కమిషనర్ ఆదేశించారు.

### డోర్ టు డోర్ చెత్త సేకరణ

# శత శాతం షురూ

### ప్రణాళికలు సిద్ధం పారిశుధ్య విభాగం





**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో:** విశాఖపట్నం ఆగస్టు 19: ప్రతి ఇంటి నుండి వ్యర్థాలు సేకరణ శత శాతం నిత్యం జరగెందుకు జీవీఎంసీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజా ఆరోగ్యపు విభాగంపై జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, ఇతర ప్రజా ఆరోగ్య అధికారులతో పాటు టెలి కాన్ఫరెన్స్ లో శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. నగరంలో వర్షాలు కురుస్తున్నందున ప్రజా ఆరోగ్యపు అధికారులు, పారిశుధ్య కార్మికులు నిత్యం చెత్త పేరుకు పోకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి నూరు శాతం చెత్త సేకరణ చేయాలని, చాలా వార్డులలో చెత్త సేకరణ అనుకున్న స్థాయిలో జరగడం లేదని ఆయా శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆరా తీశారు. వర్షాల వలన సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు వారి విధులు పట్ల అంకితభావంతో ఉండి వారి పరిధిలో ఉన్న అన్ని పనులు సక్రమంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. ఆగస్టు 27న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా అనుమతుల కొరకు సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ జివిఎంసి అన్ని జోనల్ కార్యలయాలతో పాటు ప్రధాన కార్యలయం లోను ఇప్పటికే ఏర్పాటు చేసామని, సాధ్యమైనంతవరకు అనుమతుల కొరకు ప్రధాన కార్యాలయమునకు రాకుండా జోనల్ కార్యలయములోనే అనుమతులు ఇచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన జీవీఎంసీ పరిధిలోని గెడ్డలు ఎక్కడా పొంగిపోర్లలేదని, అందుకు నిత్యం గెడ్డలలోని వ్యర్థాలను సకాలంలో తొలగించడమే కారణమని తెలిపారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అపరాధ రుసుం సరిగా వసూలు చేయకపోవడం వలన ప్లాస్టిక్ వినియోగం పెరిగే అవకాశం ఉందన్నారు. దుకాణాల ముందు వ్యర్థాలపై అపరాధ రుసుం వసూలు చేయాలని, నగరంలో ట్రేడ్ లైసెన్సులు కొత్తగా వేయడంపై దృష్టి సారించాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లను ఆదేశించారు. నగరంలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా చూడాలని, వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమలు వృద్ధి చెందకుండా కావలసిన కెమికల్స్ సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. నగరంలో పందులు, వీధి కుక్కలు, పశువుల నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని, వీధికుక్కల నియంత్రణకు ప్రతిరోజు ఆపరేషన్లు, వ్యాక్సినేషన్స్ వేయాలని ఆదేశించారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. 40వ వార్డు ఏకేసి కాలనీ–1 సచివాలయం శానిటరీ కార్యదర్శి సన్యాసిరావు విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉన్నందున అతనకి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారులు, జీవీఎంసీ బయాలజిస్ట్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శిలు, మలేరియా సిబ్బంది, వెటర్నరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాతుగుడబ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 19 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలం, బాతుగుడబ బీటీ రహదారి పునర్నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మంగళవారం శంకుస్థాపన చేశారు. మూలిగూడ ప్రధాన రహదారి నుండి బాతుగుడబ గ్రామం వరకు 70 లక్షల రూపాయలతో 2.3 కిలోమీటర్లు వరకు బీటీ రోడ్డు పునర్నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రహదారులకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, కూటమి నాయకులు దాసు, ధర్మారావు, లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ జ్యోతి, విజేష్, అనిల్, బలరాం, పురుషోత్తం, కృష్ణారావు, చంద్రశేఖర్, కోటేశ్వరరావు,రమేష్, శరత్, చిరంజీవి, అనిల్, ఎంపీడీవో త్రివిక్రమరావు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం


ప్రతి గ్రామానికి రహదారి మార్గం కల్పిస్తాం

అడ్డాపుశీల- పిన్నింటిరామినాయుడువలస రహదారిని ప్రారంభించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగానే రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం మండలం అడ్డాపుశీల నుంచి పిన్నింటి రామినాయుడువలస వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులు 75 లక్షలతో నిర్మాణం చేపట్టిన బీటీ రోడ్డును మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేయ డంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, కూటమి ప్రభుత్వం రోడ్లు వేయడానికి శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో రోడ్లు అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభు త్వం కృషి చేస్తోందని స్పష్టం చేసారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోకపోవడంతో పల్లె ప్రజలు తీవ్ర ఇబ్బంది పడేవారని ఆవేదన వెలిబుచ్చారు. ఇదిలా ఉండగా అడ్డాపుశీల నుండి పిన్నింటి రామునాయుడు వలస వరకు తారు రోడ్డు ఏర్పాటు చేయడం పట్ల ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాలు నెరవేర్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్రకు వారు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెన్షన్ రద్దు మార్పులుపై అప్పీల్‌కు అవకాశం : ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్



**సీతానగరం, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** పెన్షన్ రద్దు లేదా పెన్షన్ రకం మార్పు నోటీసులు అందుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించిందని మండల అభివృద్ధి అధికారి ఎంఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెన్షన్ రద్దు లేదా పెన్షన్ రకం మార్పు నోటీసులు అప్పీల్ చేసుకునే అర్జీదారులు నేరుగా ఎంపీడీవో కార్యాలయంకి రాకుండా ఆయా గ్రామ సచివాలయం కి వెళ్లి పత్రాలు ఉద్దేశించి రాసిన అప్పీల్ అర్జీ,ఆధార్ కార్డు జిరాక్స్,పెన్షన్ రద్దు/ మార్పు నోటీసు ప్రతులు, పాత సదరం సర్టిఫికేట్,కొత్త సదరం సర్టిఫికేట్,పెన్షన్ దారుడు ఆసుపత్రిలో చికిత్స పొందినట్లయితే సంబంధిత మెడికల్ డాక్యుమెంట్లు, అప్పీల్ సమర్పించిన ఐదు రకాల పత్రాలు సంబంధించి వివరాలు తెలుసుకొని అనంతరం ఎంపీడీవో కార్యాల యంకి రావాలని ఈ సందర్భంగా ఆయన అర్జీదారులకు సూచించారు. ఎంపీడీఓ కార్యాలయం ద్వారా లబ్ధిదారు లకు మళ్లీ "రీ-అసెస్మెంట్"నోటీసు జారీ చేయడం జరుగుతుందని. ప్రభుత్వ సూచించిన హాస్పిటలకు లబ్ధిదారులు మళ్లీ హాజరై వైద్యపరమైన పునఃపరిశీలనలో పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో టైపిస్ట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరాడ మండలంలో పర్యటించిన సబ్ కలెక్టర్







**కొమరాడ, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** పార్వతీపురం సబ్ కలెక్టర్ డాక్టర్ ఆర్.వైశాలి కొమరాడ మండలంలో మంగళ వారం విస్తృతంగా పర్యటించారు. మాద లంగి దగ్గర్లో గల గుమ్మిడి గెడ్డను పరిశీలించారు. గుమ్మిడిగెడ్డ మీదుగా నీటి ప్రవాహంను పరిశీలించారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం గుండా దాట కుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గుమ్మిడిగెడ్డకు ఇరు వైపులా ఎవరు దాటకుండా తాడును ఏర్పాటు చేశామని స్థానిక అధికారులు తెలిపారు. వర్షాలు తద్వారా వస్తున్న వరదలకు ఏ ఒక్కరు కూడా గురి కాకుండా పూర్తి అప్రమత్తంగా ఉండాలని, గ్రామ, మండల స్థాయి అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం కొమరాడ మండల రెవెన్యూ కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఎరువుల విక్రయ కేంద్రాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. వైద్య సేవలు చక్కగా అందించాలని ఆమె ఆదేశించారు. వర్షాకాలంలో వైద్య సిబ్బంది అందరూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పరిస్థితుల్లోనైనా వైద్య సేవలను అందించుటకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఎరువుల పరిస్థితిని సమీ క్షిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిర్దేశిత ధరల కంటే ఎక్కువ మేరకు విక్రయిస్తే చర్యలు చేపడతామని హెచ్చరించారు రికార్డులు విధిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే సహించేదిలేదు

- అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు - నానో డీఏపీ వాడకంపై రైతులు అవగాహన పెంచుకోవాలి

- దుగ్గేరులో ఎరువులు దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





**మక్కువ, ఆగస్టు 19,(మేజర్ న్యూస్) :** జిల్లాలో ఎరువులు సమృద్ధిగా ఉన్నప్పటికీ, కృత్రిమ కొరత సృష్టిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఎరువుల దుకాణదారుల్ని హెచ్చరిం చారు. మంగళవార పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం దుగ్గేరు గ్రామంలో గల ఎరువులు దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు సరిపడా ఎరువులు ఉన్నప్పటికీ, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. రైతులు కావలసిన ఎరువులు జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని ఎరువుల కొరతపై అపోహలు నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రైతులకు ఎంతో లాభదాయకమైన నానో డీఏపీ వాడకంపై రైతులు అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఎరువులు దుకాణంలో యూరియా తదితర ఎరువులు స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమంటే మక్కువ మండల తహసిల్దార్ కె.భరత్ కుమార్, వ్యవసాయ అధికారి చింతల భారతి తదితరులు ఉన్నారు.

## ఈనెల 26వ తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ఎంపీపీ ఉరిటి రామారావు అధ్యక్షతన సమావేశం : ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి



**గరుగుబిల్లి, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** ఈనెల 26వ తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశము మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో నిర్వహించనున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి వెల్లడిం చారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో మంగళవారం స్థానిక విలేక రులతో మాట్లాడారు.మండల పరిషత్తు సర్వ సభ్యసమావేశం మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు అధ్య క్షతన నిర్వహించడం జరుగుతుంద ని పేర్కొన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మండలా నికి సంబంధించిన పలు సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖల అధికారులు సమాధానం చెప్పవలసి ఉందన్నారు. ఈమేరకు మండల పరిషత్తు సర్వసభ్య సమా వేశంకు ఎంపీటీసీ సభ్యులు, సర్పం చులు హాజరుకావాలని తెలిపారు. అదే విధముగా ఆయా శాఖల అధికారులు మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశంకు విధిగా హాజరు కావాల్సి ఉందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

## నిండుకుండలా తుమ్మిరి గెడ్డ జలాశయం



**పీఎం పాలెం, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** జీవీఎంసీ జోన్2 పరిధి 6వ వార్డులో పీఎం పాలెం ఆఖరి బస్ స్టాప్ నుండి మన్నెపాలెం రోడ్డులో గల జలాశయం ప్రకృతి సిద్ధంగా ఏర్పడినది. గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు పూర్తిగా నీటితో కళకళలాడుతుంది. ఈ జలాశయం నీటిని చుట్టుపక్కల ప్రాంతాలకి ఉపయోగించుకునే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని ఆరో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్ అధికారులను కోరారు. అలాగే గతంలో ఈ జలాశయానికి పంట పొలాలకు నీళ్లు ఉపయోగించుకునే విధంగా ఓ ఇనుప గేటు ఉండేదని, ప్రస్తుతానికి ఆ గేటు లేనందున నీరు వృధాగా పైకి పోతుందన్నారు. గతంలో తెలుగుదేశం హయాంలో ఉన్నప్పుడు నీరు మీరు పథకం కింద కొంత నిధులుతో జలాశయం వద్ద ఉన్న గోడకి ప్యాచ్ వర్క్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. తర్వాత ప్రభుత్వం మారాక పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులతో మాట్లాడి అనుమతులు తీసుకుని ఈ జలాశయం నీటిని వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు.

## టిడిపి పశ్చిమ నియోజ కవర్గం సమన్మయ సమావేశం



**గోపాలపట్నం ఆగస్టు 19, మేజర్ న్యూస్:** విశాఖ పశ్చిమ నియోజకవర్గ పార్టీ కార్యాలయం,గోపాలపట్నం ప్రభుత్వ విప్ గణబాబు ఆధ్వర్యంలో టీడీపీ పశ్చిమ నియోజ కవర్గం సమన్మయ సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశంలో గణబాబు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి మెయిన్ కమిటీ, అనుబంధ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం ద్వారా బూత్ స్థాయి నాయకులు లో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి పొందిన పథకాలను ప్రజలకు చేరువ చేసినందుకు ప్రతి నాయకులకు, బూత్ ఇంచార్జ్ లకు,మహిళా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్,బొమ్మిడీ రమణ,గల్లా చిన్న,శరగడం రాజశేఖర్,టీడీపీ నాయకులు వివిఎస్ఎన్ మూర్తి యాదవ్, కూటమి కార్యకర్తలు, పాల్గొన్నారు

## అనర్హులను గుర్తించి దివ్యాంగ పెన్షన్లు రద్దు చేసిన ప్రభుత్వం



**పద్మనాభం,ఆగస్టు 19,మేజర్ న్యూస్:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో అనర్హులైన వారికి పెన్షన్ లు రద్దు చేసినట్లు ఎంపీడీవో ఎం విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న 811 దివ్యాంగ పెన్షనర్లను పరీక్షించగా వారిలో 117 మందిని అనర్హులుగా గుర్తించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ 117 మందిలో 22 మందిని 60 సంవత్సరాల పైబడిన వారు కావటం వలన, వారికి వృద్యాప్య పించనుకు అర్హత కలిగించినట్లు తెలిపారు. మిగిలిన 95 మందిని అనర్హులుగా గుర్తించడం జరిగిందని తెలియజేశారు. ఈ 95 మందికి సుమారు వృద్ధాప్య శాతం 40 శాతం కంటే తక్కువగా ఉన్న కారణం చేత పెన్షన్ రద్దు చేసినట్లు తెలిపారు. పెన్షన్ రద్దు అయిన వారు అభ్యంతరాలు ఉంటే, తమ అభ్యంతరాలను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో లిఖిత పూర్వకంగా తెలియజేయాలని ఎంపీడీవో ఎం విజయ్ కుమార్ తెలిపారు.

## మంత్రిని కలిసిన భీమిలి ఏఎం సి చైర్మన్ రామస్వామి నాయుడు



**ఆనందపురం, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** రాష్ట్ర పౌర సర్ఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ గారిని భీమిలి ఏ ఎం సీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు భీమిలి భూత్ ఇంచార్జ్ సాకరి శ్రీను బాబు వేములవలస పి. ఎ. సి.ఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు బి వి కృష్ణయ్య శ్రీకాంత్. మజ్జి శ్రీను విశాఖ జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్స్ వి బి నాయుడు, రాజు, సాగర్ మరియు ఆనందపురం మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు ఉపాధ్యక్షులు బాలు ప్రధాన కార్యదర్శి మూర్తి , పద్మనాభం మండలం నుండి ముఖ్య నాయకులు పద్మనాభం బ్యాంక్ పిఎసిఎస్ డైరెక్టర్ కిలారి రమణబాలి వర్ధన్ జిల్లా నాయకులు మండల అధ్యక్షులు వార్డు అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## నగరాల కార్పొరేషన్ చైర్మన్ కలిసిన జనసేన నాయుకులు



**మధురవాడ., ఆగస్టు 19, మేజర్ న్యూస్:** రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపళ్ళ తిరుమల రావు ( తిరుమలేష్ )ను జీవీఎంసీ 7వ వార్డ్ జనసేన అధ్య క్షులు నాగోతి నర సింహ నాయుడు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర నగరాల అభివృద్ధి కి పూర్తిస్థాయిలో అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అలాగే ప నగరాల కార్పొరేషన్ లో ప్రభుత్వం చేపడుతున్న పలు నైపుణ్య శిక్షణ శిబిరాలను చేపట్టి విద్యార్థుల అభివృద్ధి కి తోటపాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పిళ్ళా శ్రీను, గుడేలా కామేష్, పోతిన తిరుమలరావు,పోతిన సాయి, పట్నాల త్రినాధ్, మజ్జి విజయపాత్రుడు, స్వాతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన స్థాయి సంఘం సభ్యులు



**విశాఖపట్నం, ఆగస్టు 19 మేజర్ న్యూస్ :** ఇటీవల నూతనంగా ఎన్నికైన జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యులు మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ను కమిషనర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘ సభ్యులను అభినందిస్తూ స్థాయి సంఘానికి వచ్చిన ప్రతి నగరాభివృద్ధి పనులపై క్షుణ్ణంగా స్థాయి సంఘంలో చర్చించి ఆమోదం తెలిపి విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఎట్టకేలకు ఉక్కు ఉద్యోగి రామచంద్రరావు కుటుంబానికి నష్టపరిహారం అందజేత



**గాజువాక, ఆగస్టు 19 మేజర్ న్యూస్ :** నా భర్త విశాఖ ఉక్కులో ప్రమాదం లో మరణిస్తే ప్రమాదం కాదు పొమ్మన్నారు.దాన్ని పట్టు పట్టి వినియోగ దారులు హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ పట్టా రామ అప్పారావు నాకు రావలసిన పరిహారాన్ని ఇప్పించడం ఆనందదాయకముగా వుంది అన్నారు సీతిన లక్ష్మి.అగనంపూడి పిన మడక కు చెందిన అచ్యుత రామ చంద్ర రావు విశాఖ ఉక్కు ఉద్యోగి. ఆయన ఆగస్టు 2016 లో ప్రమాదం లో మృతి చెందారు.దానిపై జాయింటు లేబర్ కమిషనర్ , రాష్ట్ర కమీషనర్ వద్దకు యాజమాన్య అమానవీయ చర్యలను చూపించి బాధితులు వర్క్ మేన్ కాంపిన్సేషన్ జూన్ 2025 లో మంజూరు చేయించారు రామ అప్పారావు . ఏళ్ల తరబడి తాత్సరం చేసి ఎట్టకేలకు మంగళవారం జే సి ఎల్ కార్యాలయం కి పూర్తి మొత్తాన్ని 8 సంవత్సరాల 10 నెలల వడ్డీ తో సహా చెల్లించింది ఉక్కు యాజమాన్యం. బాధితులు ఇంతకాలం పడ్డ కష్టాలు కొంత మేర తొలగించిన రామ అప్పారావు కు కృతజ్ఞతలు చెప్పుకున్నారు మృతుడు అచ్యుత రామచంద్రరావు భార్య సీతిన లక్ష్మి.

## ఉద్యమ నేతకు జోహార్లు



**గాజువాక, ఆగస్టు 19 మేజర్ న్యూస్ :** విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ ఢిల్లీ రావు కి జోహార్ లని సిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శి పి శ్రీనివాసరాజు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం కామ్రేడ్ బి.ఢిల్లీ రావు అకాల మరణానికి చింతిస్తూ తమ సంతాపాన్ని వారి కుటుంబానికి సిపిఎం స్టీల్ డివిజన్ తరఫున తెలియజేశారు. ఈ సందర్భంగా పి శ్రీనివాసరాజు మాట్లాడుతూ కామ్రేడ్ బి ఢిల్లీ రావు శ్రీకాకుళం జిల్లా లోని పలాస దగ్గర వామపక్ష ఉద్యమాల పురిటి గడ్డ అయిన బొడ్డపాడు గ్రామం లో జన్మించారు. ఆయన విశాఖ నగరంలో ప్రధానంగా పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకలో జరిగిన ప్రతి ఉద్యమంలోనూ భాగస్వామ్యం అయ్యారని ఆయన వివరించారు. నేడు స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల అనుభవిస్తున్న అనేక హక్కులను, సౌకర్యాలను పొందేందుకు జరిగిన ప్రతి ఉద్యమంలో మాజీ ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం ద్వారా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సిపిఎం పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మించి ప్రజలలో పార్టీ పట్ల గౌరవాన్ని మరింత పెంచే విధంగా ఆయన కృషి చేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారని పెద్దవాడు బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడని, చిన్నవాడు స్టీల్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పని చేస్తున్నాడని అన్నారు. ఆయన అకాల మరణం పార్టీతో పాటు స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ కు తీరని లోటని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం ద్వారా ఆయన ఆత్మ శాంతి కలుగుతుందని అన్నారు. వారి కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని కలిగించే విధంగా సిపిఎం స్టీల్ డివిజన్ గా అండగా ఉంటామని తెలియజేశారు.

## కురసాలకి నివాళులర్పించిన కెకె రాజు



**అక్కయ్యపాలెం, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ , మాజీ మంత్రి వర్యులు కుర సాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ స్వర్గస్తులైన నేపధ్యంలో వై. యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పట్నం జిల్లా అధ్యక్షులు కె.కె.రాజు గారు కాకినాడ లో గల వారి నివాసంలో పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మొల్లి అప్పారావు ,జీలకర్ర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఆమె జీవితం.. ఉపాధ్యాయ వృత్తికే అంకితం

## స్వచ్ఛంద పదవీ విరమణ సన్మాన సభలో ఎంపీపీ ఉమా లక్ష్మి వెల్లడి



**తెర్లాం ఆగస్టు 19 మేజర్ న్యూస్ :** గత 36 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఆ వృత్తికి అంకితమైన ఆమె జన్మ ధన్యమని మండల అధ్యక్షురాలు నర్సుపల్లి ఉమా లక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళావేదికపై జరిగిన స్వచ్ఛంద పదవీ విరమణ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదన్నారు. సమాజ సేవలో సామాజిక రంగంలో పేరు పొందిన పరవాడ చిన్నమ్మలు మహిళా ఉపాధ్యాయురాలు సేవలు ప్రశంసనీయమన్నారు.. కొన్ని కారణాలు వలన ఆమె స్వచ్ఛంద పదవీ విరమణ చేయడం అన్నది చాలా బాధాకరమైన విషయమే అయినప్పటికీ ఆమె విధి నిర్వహణలో క్రమశిక్షణ కలిగి కాలమాన ప్రకారం ఆమె పాఠశాలకు రావడం ఎంతో గర్వకారణం. అలాగే మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు ఆమె నిర్వహించిన విధులు అభినందించక ఉండలేమన్నారు. ఆమె విధులకు పది నిమిషాలు ముందే పాఠశాలకు వచ్చి ప్రార్థనలో నుంచి చివరకు జనగణమన వరకు ఆమె తరగతులు ఉంటూ పిల్లలతో మమేకమై తరగతి చెప్పిన తీరు వర్ణనాతీతమన్నారు. అలాగే యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి బి శంకర్రావు మాట్లాడుతూ చిన్నమ్మలు ఆమె పేరులో చిన్న అనే అక్షరం ఉంది కానీ ఆమె వినయ విధేయతలో గాని పిల్లలతో మమేకమై ఉల్లాసభరితమైన పాఠ్య బోధన తీరు ప్రశంసనీయమన్నారు. ఆమె భర్త ప్రముఖ వైద్యులు డాక్టర్ నల్ల భాస్కర రమేష్ నాయుడు బడుగు బలహీన వర్గాల వారికి ఉచిత వైద్యం చేస్తూ ప్రజల హృదయాల్లో సుస్థిరమైన స్థానాల సంపాదించుకోవడం గర్వకారణమన్నారు. ఒకరు విద్యాసేవ మరొకరు వైద్య సేవ ఆ ఇంట అన్ని రంగాల సామాజిక సాంఘిక సేవలతో అలలారుతూ ఉండడం ఆనందదాయకం అన్నారు పిల్లలు కూడా వైద్య వృత్తిలో రాణిస్తూ ఆమె ఉపాధ్యాయురాలిగా ఇంట్లో సపరి చర్యలు చేస్తూ పది నిమిషాలు ముందే పాఠశాలకు రావడం ఎంతో ఆశ్చర్యకరమన్నారు. అలాగే జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు చప్ప నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆమె ఇంట గెలిచి రచ్చ గెలిచిందని ఇంట్లో కుటుంబంతో ఎలా కలిసిమెలిసి ఉంటామో అదే విధంగా పిల్లలతో తరగతులు ఉన్నంతకాలం మరల ఇంటికి వచ్చేంతవరకు వారిని ఉల్లాసపరిచి ఉత్తేజపరిచే పాఠ్యాంశాలపై దృష్టి మరల్చే విధంగా ఆమె బోధన అభినందనీయమన్నారు. అలాగే నర్సింగ్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీర రామారావు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలుచిన్నమ్మలు విద్యా సేవలో రాణించి స్వచ్ఛంద విరమణ చేసి ఆమె జన్మ ధన్యమని చెప్పకు తప్పదు. అన్నారు. అలాగే ప్రముఖ సీనియర్ న్యాయవాది రెడ్డి రామ మూర్తి నాయుడు మాట్లాడుతూ చిరంజీవి ఉపాధ్యాయురాలు చిన్నమ్మలు వృత్తికి అంకితమై అందరూ అన్ని విధాలుగా కొనియాడడం పైన ప్రశంసిస్తూ ఆ చిరంజీవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ఉండాలని ఆయన ఆశీస్సులు అంత చేశారు. అలాగే ప్రముఖ న్యాయవాది బూరీ దామోదర్ విశ్రాంతి డెవలప్మెంట్ ఆఫీసర్ ఎల్ఐసి గొట్టాపు కృష్ణమూర్తి నాయుడు తోటి ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు ఆమె సేవల పైన ప్రశంసల వర్షం కురిపించారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్ రమేష్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఉపాధ్యాయురాలు సన్మాన గ్రహీత



పరవాడ చిన్నమ్మలు భర్త డాక్టర్ నల్ల భాస్కర రమేష్ నాయుడు దంపతులను స్వాగతించి సన్మాన సత్కార సభను విజయవంతం చేశారు.

**సన్మాన గ్రహీత కు పలువురుసన్మాన సత్కారాలు :** జూలై 31 వ తేదీన స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన మహిళ ఉపాధ్యాయురాలు పరవాడ చిన్నమ్మలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళావేదిక పైన పలువురు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా తొలిత ఆమె పనిచేసిన తె ర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది దుస్సాలువ కప్పి రజిత పరికరాలను అందించి సన్మాన పత్రాన్ని వ్యాఖ్యాత కరణం శంకరరావు మాస్టారు చదివి వినిపించారు. అలాగే ప్రముఖులు బూరి దామోదరరావు గొట్టాపు కృష్ణమూర్తి శీ ర రామారావు ప్రముఖ న్యాయవాది అమరపు రామకృష్ణ పలువురు ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు సిబ్బంది మండల పరిషత్ ఉద్యోగులు తదితరులు కప్పి ఘనంగా సన్మానించే సత్కరించారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

### – నలుగురికి గాయాలు – పోలీసుల కేసు నమోదు



**పూసపాటిరేగ, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** మండలంలోని పేరాపురం జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు పేరాపురం వద్ద ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొట్టడంతో ఆర్టీసీ బస్సు ముందు భాగం నుజ్జు గుజ్జయింది. దీనితో ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులంతా బీటిల్లిపోయారు. ముందును కూర్చున్న నలుగురు ప్రయాణికులు ప్రమాదానికి గురై నలుగురు గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణం ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఎస్సై దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. గాయపడిన పెదపాక బంగారమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

## పలు పత్ర ద్రావణం తయారుపై రైతులకు అవగాహన



**బాడంగి, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** బాడంగి గ్రామంలో రైతుల సమక్షంలో 200 లీటర్ల పలు పత్ర ద్రావణంను రైతులతో కలిసి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం సామూహికంగా తయారు చేశారు. ద్రావణం తయారీలో ఎనిమిది రకాల ఆకులు, ఆవు మూత్రం, ఆవు పేడను కలిపి ఐదు రోజుల పాటు మురగబెట్టాలి. ఆ తరువాత కలపడం ద్వారా పలు పత్ర ద్రావణం సిద్ధమవుతుంది. ఈ ద్రావణాన్ని వరిపొలములో, కూరగాయల మొక్కలకు, పేరడ తోటలకు స్ప్రే చేయవచ్చు.దీని వాడకం వల్ల పంట దిగుబడి గణనీయంగా పెరుగుతుంది. చీడపీడల నివారణ కలిగించి, పంటలకు ఏ విధమైన తెగుళ్లు రాకుండా రక్షణ కల్పిస్తుంది అని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై. సత్యనారాయణ రైతులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో ఆయన తో పాటు రైతులు, ఎస్ హెచ్ జి సభ్యులు, ఐ సి ఆర్ పి లు టీ. రామలక్ష్మి, ట్రైనింగ్ టీ. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలి : ఏపిటిఎఫ్ డిమాండ్



**బొబ్బిలి, ఆగస్టు 19: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ , ఉపాధ్యాయుల పింఛను దారులకు చెల్లించాల్సిన 23 వేల కోట్ల ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జెసి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏపిటిఎఫ్ కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావొస్తున్నా నేటికి ఒక్క కరువు భత్యాన్ని కూడా విడుదల చేయక పోవటం ప్రభుత్వ ఉదాసిన వైఖిరికి నిదర్శనం అన్నారు. అనేక పర్యాయాలు విజ్ఞప్తులు చేసినా కనీసం బకాయిల విడుదల విషయంలో ప్రభుత్వం స్పందించక పోవటం శోచనీయం అన్నారు. ఉద్యోగ ,ఉపాధ్యాయులకు, పింఛను దారులకు ప్రభుత్వం పై విశ్వాసం సన్నగిల్లుతుందన్నారు. వెంటనే ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను చెల్లించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు బోధనేతర పనులతో ఉపాధ్యాయులు ఉక్కిరి బిక్కిరి అవుతుందన్నారు. భోదనకు తీవ్ర ఆటంకంగా బోధనేతర పనులు ఉన్నాయన్నారు. వాటినుంది ఉపాధ్యాయులను తప్పించి భోదనకు పరిమితం చేయాలన్నారు. మూల్యాం కన ప్రక్రియ ఉపాధ్యాయులకు పెను భారంగా ఉందని దానిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లీవ్ యాప్ ను ఆధారం చేసుకొని ఇవ్వటం సమంజసం కాదన్నారు. ఆ పద్ధతిని మార్చి ఉపాధ్యాయుల బోధనా,సామాజిక సేవా కార్యక్రమాలు, విద్యాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను పరిగణలోనికి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బంకురు జోగినాయుడు, బొబ్బిలి మండల అధ్యక్షులు సిహెచ్జె ప్రవీణ్ కుమార్, అర్ఎన్ రాజు, సభ్యులు పాల్గొన్నారు.

## వరి నాట్లలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

### పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రైతులకు దిశా నిర్దేశం

**పూసపాటిరేగ, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** వరి నాట్ల విషయంలో యాజమాన్య పద్ధతుల పాటిస్తే అధిక దిగుబడులను సాధించవచ్చునని రైతులకు మండల వ్యవసాయ అధికారిని నీలిమ దిశా నిర్దేశం చేశారు. మండలంలోని కుమిలి, రెల్లి వలస వ్యవసాయ క్షేత్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని నీలిమ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలిమా రైతులు వారి ఆకుమారులపై పలు సూచనలను అందించారు. వారి ఆకుమడులు వుడిచే సమయంలో పలు యాజమాన్య పద్ధతు లను పాటించాలన్నారు. నారుమడులు ఉడిచే సమయంలో గాలి బాటలో నిర్వహించాలని ఎలా చేయడం వలన పంట ఏపుగా పెరగడంతో పాటు గాలి, వెలుతురు లభిస్తుందన్నారు. ఫలితంగా పురుగు ఉధృతం కూడా నివారించవచ్చునన్నారు. అంతేకాకుండా రైతుల అడిగిన పలు సందేహాలను వ్యవసాయ అధికారిని నీలిమ నివృత్తి చేశారు.



# పరిశీలన పేరిట అర్హుల పింఛన్లలో భారీగా కోత

## – వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ



**నెల్లిమర్ల, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేయక పోగా పరిశీలన పేరిట అర్హుల పింఛన్లను భారీగా కోత విధిస్తోందని వైస్ ఎంపీపీ, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ అన్నారు. నెల్లిమర్లలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు తక్షణమే పింఛను మంజూరు చేసేవారని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. కొన్నేళ్లుగా పింఛన్లు అందుకుంటున్న వారికి కొత్త నిబంధనలతో కొర్రీ పెడుతుందని చెప్పారు. గత సదరం సర్టిఫికెట్లను రద్దు చేసి వికలాంగత్వం తక్కువ ఉందని నెపంతో వేలాది మందిని పింఛన్లకు దూరం చేస్తున్నారని చెప్పారు. అర్హులైన వారికి అనర్హులని నోటీసులు ఇవ్వడంతో వారు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. మంచానికే పరిమితిమై రూ.15వేలు పింఛను అందుకుంటున్న వికలాంగులకు వైకల్యం శాతం తగ్గించి రూ.6వేలు పింఛనకు పరిమితం చేస్తున్నారని చెప్పారు. అధికారమే పరమి అవధిగా భావించిన కూటమి నాయకులు గత ఎన్నికలలో ఇబ్బడి ముబ్బడిగా హామీలు గుప్పించి గద్దెనెక్కిన తరువాత సంక్షేమ పథకాలలో కోతవిధించడం తగదన్నారు. వైసిపి హయాంలో ప్రతినెలా కొత్త పింఛన్లు మంజూరు చేసేవారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పైబడినా కొత్తగా ఒక పింఛను కూడా మంజూరు చేయలేదన్నారు. తక్షణమే తొలగించిన అర్హుల పింఛన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా 186వ ఫోటోగ్రఫీ దినోత్సవం



**బొబ్బిలి, ఆగస్టు 19: మేజర్ న్యూస్ :** 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వీర బొబ్బిలి ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బొబ్బిలిలో ఫోటోగ్రాఫర్స్ ర్యాలీగా బయలుదేరి బొబ్బిలి గవర్నమెంట్ హాస్పిటల్లో సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు ఆధ్వర్యంలో రోగులకు సుమారు 50 మందికి పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే పుర వీధులలో ర్యాలీ చూస్తూ లోకబందు రెసిడెన్సీలో ఫోటోగ్రాఫర్స్ అందరూ కలిసి ఫోటోగ్రఫీ డే సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఆవాల సన్యాసిరావు, మరియు సీనియర్ ఫోటోగ్రాఫర్ రవిశంకర్ సంఘం అధ్యక్షుడు రంగా, కార్యదర్శి రాజన్, కోశాధికారి మురళి, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పూసపాటిరేగ దుకాణదారులపై అక్రమ వసూళ్లు

## – పంచాయతీకి ఎటువంటి సంబంధం లేదంటున్న సర్పంచ్



**పూసపాటిరేగ, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న పాత ఆర్ అండ్ బి రహదారిలో కూరగాయలు, చేపల బజార్లలో కొన్ని పార్టీలకు చెందిన నాయకుల అండ దండలతో ఆసిల్ల పేరుతో అక్రమ వసూళ్లు చేయడంపై పంచాయతీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు సర్పంచ్ టొంపల సీతారాం తెలిపారు. గ్రామ సచివాలయంలో పంచాయతీ చాంబర్లో సర్పంచ్ సీతారాం చిన్న చిన్న దుకాణాలు నిర్వహించే వారిపై కొన్ని పార్టీలకు చెందిన వారు రోజువారి అక్రమ వసూలు చేయడంను ఖండిస్తూ విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ సర్పంచ్ గా తనను గాని, పంచాయతీ బాడీని గాని సంప్రదించకుండా పంచాయతీకి చెందిన కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సిండికేట్ గా మారి పాత జాతీయ రహదారి స్థలంతో పాటు జాతీయ రహదారి పక్కన ఉన్న చిన్నపాటి దుకాణాలలో ఎటువంటి రసీదులు లేకుండా బలవంతంగా దుకాణదారుల నుంచి రోజువారి అనధికారిక ఆశీలు పేరుతో వసూలు చేయడం పంచాయతీకే చెడ్డపేరుగా మారిందని, ఈ విషయంలో సర్పంచ్ గా తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేశారు అక్రమ వాసుల దందాపై పలువురు కూరగాయల వర్తకులు తనకు చరవానీల ద్వారా అడుగుతున్నారని, ఈ విషయంలో పంచాయతీ ప్రమేయం గాని తన ప్రేమేయంగానే లేదని చెప్పినట్లు విలేకరుల వద్ద సర్పంచు సీతారాం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కూరగాయలు, చేపలు, మాంసాల మార్కెట్లలో ఉన్న స్థలం ఆర్ అండ్ బితో పాటు ఇరిగేషన్ కు సంబంధించిన స్థలమని అక్రమ వసూలు చేసే అధికారం ఏ నాయకులకి ఏ పార్టీకి లేదని ఈ సందర్భంగా సర్పంచ్ సీతారాం స్పష్టం చేశారు. ఆసీలు వసూలు చేసేవారు అధికారికంగా రసీదులు ఇవ్వాల్సి ఉంటుందని ఇటువంటి రసీదులు లేకుండా అనాధికారికంగా వసూలు చేస్తున్న వారిపై పంచాయతీ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సర్పంచ్ హెచ్చరించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రాంబాబును వివరణ కోరగా అక్రమ వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి రాలేదని పంచాయతీ కి తెలియకుండా అనధికారిక దందా నిర్వహిస్తే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పెరుమాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆస్పత్రిని

# జిల్లా వైద్యాధికారిణి ఆకస్మిక తనిఖీ

## – రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా వైద్యాధికారిణి



**తెర్లాం ఆగస్టు 19 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ జీవనరాణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఓపి ఫార్మసీ ల్యాబ్ వ్యాక్సినేషన్ పనితీరు గురించి అడిగి అనంతరం రికార్డుల పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో సేవలు పరిపూర్ణంగా అందించాలని ఈ సీజన్లో వచ్చే జ్వరాలు వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ ఎస్ వెంకటేష్ నీ ఆదేశించారు. అలాగే వైద్యశాలకు వచ్చిన వారితో గౌరవంగా చూడాలని వారికి మనమిచ్చే మందుల కన్నా పలకరింపు ముఖ్యమని అది ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అదేవిధంగా మందులు ఎప్పటికప్పుడు పరిపూర్ణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి రోగులతో సరదాగా మాట్లాడి వారిని సంతోషపెట్టే విధంగా వైద్య సేవలు అందించాలన్నారు .అనంతరం ఆసుపత్రి ఆవరణ చూసి మరల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు డాక్టర్ ఎస్ వెంకటేష్ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు సిసి ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ శివ వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ నమోదు–నేడు చివరి రోజు



**బాడంగి, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** రైతుల ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకంలో గ్రీవెన్స్ నమోదుకు(నేడు) బుధవారంతో గడువు ముగుస్తుందని మండల వ్యవసాయ అధికారి జి. సూర్యప్రకాశ్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన, "మండలంలో అర్హత కలిగిన ప్రతి రైతు ఈ చివరి అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలి. రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సహాయకుల వద్ద ఆధార్, 1బి పత్రం, మొబైల్ నెంబర్‌తో హాజరై గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలి" అని సూచించారు. అంతేకాక, ఈ సదవకాశాన్ని కోల్పోకుండా సమయానికి దరఖాస్తులు నమోదు చేసుకుని పథక లబ్ధిని పొందాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# చెత్తసంపద కేంద్రాల నిర్వహణపై చిత్తశుద్ధి ఉండాలి: డిఎల్‌డిఓ



**చీపురుపల్లి ఆగస్టు 19 మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన చెత్త నుండి సంపద కేంద్రాల నిర్వహణపై పంచాయతీ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచెయ్యాలని డిఎల్ డిఓ హేమసుందర్ పంచాయతీ సిబ్బందికి సూచించారు. మండలంలోని కరకాం గ్రామపంచాయతీని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో తాగునీటి నిర్వహణ, మురుగునీరు, చెత్త చెదారాలు తొలగింపు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. సచివాలయాల ద్వారా ఆధార్ సేవలు, పౌర సేవలు అందిస్తున్నందుకు వసూలు చేస్తున్న రుసుములను ఖాతాలకు జమ చేయాలన్నారు. తల్లికి వందనం, కౌసలం, స్వమిత్వ సర్వే వంటి అంశాలను పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రత్యేకించి సచివాలయాలకు సంబంధించి రిజిస్టర్లు, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచనలు చేశారు. వర్షాకాలం కావడంతో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున గ్రామాలలో గల పారిశుధ్య, నీటి ట్యాంకులను శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయాలని సిబ్బందికి ఆదేశించారు. పేరుకుపోయిన తడి, పొడి చెత్తలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ గ్రామాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన చెత్త నిల్వల కేంద్రాల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తోటపల్లి కాలువను పరిశీలించిన తహసీల్దార్ శ్రీను



**బొబ్బిలి, ఆగస్టు 19: మేజర్ న్యూస్ :** వర్షాకాలం దృష్ట్యా తోటపల్లి కాలువను మంగళవారం బొబ్బిలి తహసీల్దార్ ఎం.శ్రీను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ సందర్భంగా తోటపల్లి కాలువకు ఎక్కడా గండిపడలేదని చెప్పారు. అనంతరం చింతాడ, పక్కి, రాముడు వలస గ్రామాలను పరిశీలించారు. కాలువ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని సంబంధించిన గ్రామాల రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.

## వల్లరిగుడబలో సామాజిక తనిఖీలుపై గ్రామసభ

– ఉపాధిహామీలో పారదర్శకతకై సామాజిక తనిఖీలు

– ఎస్ఆర్‌పి ఈదుబిల్లి పున్నపు నాయుడు వెల్లడి



**గరుగుబిల్లి, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పారదర్శకతకై సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం నిర్ణయ యాప్ ద్వారా గ్రామ సభలను నిర్వహించడం జరుగుతోందని సామాజిక తనిఖీ విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపునాయుడు అన్నారు.మండల పరిధిలోని వల్లరి గుడబ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు పూర్తి చేసిన నేపథ్యంలో మంగళవారం గ్రామ సభను నిర్వ హించారు.ఈసందర్భంగా ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపునాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయ తీల్లో వ్యయం చేసిన నిధులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహించడం జరిగిం దని పేర్కొన్నారు.సామాజిక తనిఖీ బృందం సభ్యులు ముందుగా గ్రామాల్లో చేపట్టిన పనులను తనిఖీ చేయడం జరిగిందన్నారు.తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ స్థాయి లో గ్రామ సభను నిర్వహించామన్నా రు. గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పూర్తయిన అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో ప్రజా వేదిక కార్యక్రమం జరుగు తుందన్నారు.ఈసమావే శంలో గ్రామపంచాయతీ సర్పంచ్ రౌతు గోవిందనాయుడు, క్షేత్ర సహాయకులు అధికారి రాంప్రసాద్, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన డిఆర్డిఏ పిడి సుధారాణి





**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 19 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలంలో డిఆర్డిఏ పిడి ఎం.సుధారాణి మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె ముందుగా తాడికొండ వీడివీకే ను పరిశీలించి చింతపండు కేక్ మిషన్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. కేక్ మిషన్ పనిచేయకపోవడానికి గల కారణాలను సిబ్బందిని అడిగి పూర్తిగా పనిచేసే విధంగా చేయాలనీ సిబ్బందిని ఆదేశించారు. అలాగేతాడికొండలో ఎక్కువగా లభించే కరక్కాయలను వీడి వీకె ద్వారా కొనుగోలు చేసి మార్కెటింగ్ జరిగేటట్లు చేయాలన్నారు. అనంతరం ఆమె ఇరిడి గ్రామములో గల జీడిపిక్కల స్టాక్ పాయింట్‌ను పరిశీలించి టెంట్ హౌస్ వినియోగం పై గ్రామ సంఘ అధ్యక్షురాలిని అడిగి తెలుసుకున్నారు.వీడీవీకే ద్వారా పంటలు పండించే అల్లం, పసుపు ఉత్పత్తులను పండించేటట్లు యూనిట్ గా చేయిం చాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆమె మండ గ్రామంలోని అన్ని రకాల మిల్లెట్స్ , మిల్లెట్స్ బిస్కెట్స్ మరియు ఆర్గానిక్ ద్వారా పండించే ఉత్పత్తులను విజిట్ చేసి నిర్వహిస్తున్న సంఘ సభ్యులతో మాట్లాడారు. ఉత్పత్తుల హ్యాకింగ్ పై బ్రాండింగ్ గురించి మరియు మార్కెటింగ్ గురించి సూచనలు, సలహాలు చేశారు మరియు అవసరమైన మిషన్ కొనుగోలు నిమిత్తం రుణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈమె వెంట వి.డి.వి.కే డి.పి.యం శ్రీరాములు, ఏ.పి.యం కే. సతీష్ కుమార్, సిబ్బంది మరియు విఓఏలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు 25 వేల రూపాయలు సహాయం

– వెల్ఫేర్ బోర్డు తక్షణమే ఏర్పాటు – ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) పాలకొండ ప్రాంతం కమిటీ డిమాండ్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్త్రీ శక్తి పథకం (మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం)తో నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం తక్షణమే వాహన మిత్ర క్రింద 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్( సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు పాలకొండ ఆంజనేయ గుడి ఆవరణంలో మంగళవారం ఆటో కార్మిక సంఘాల కమిటీ సమావేశంలో ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ పాలకొండ ప్రాంతం గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ ఈనెల 15 నుంచి అమలు చేస్తున్న ఫ్రీ బస్ సౌకర్యంతో స్వయం ఉపాధి రంగంగా జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్ల తీవ్రంగా నష్టపోతున్నారు. సొంత పెట్టుబడితో ఒకపక్క ఫైనాన్స్ కిస్తీలు, మరోవైపు ఆర్టీవో ఆఫీసులో పన్నులు చెల్లిస్తూ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ ఆటో రవాణా రంగా కార్మికులందరికీ వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీనిచ్చి, అధికారంలోకి వచ్చి 14 నెలలైనా హామీ ఇంతవరకు అమలకు నోచుకోలేదన్నారు. రవాణా రంగం నుంచి ప్రభుత్వం పన్నుల రూపంలో రూ.కోట్ల వసూలు చేస్తున్నప్పటికీ రవాణా రంగ కార్మికులకు ఇంత వరకు సంక్షేమ చట్టాన్ని రూపొందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు? వాహన మిత్ర కింద పదివేల నుంచి 15 వేలకు పెంచి ఇస్తామని కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదని అన్నారు.ఆటోడ్రైవర్ లకు జరిగే నష్టానికి ప్రభుత్వం బాధ్యత తీసుకొని ఆర్థికంగా ఆదుకోవాలని, లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో డ్రైవర్ కు ఏడాదికి 25 వేల రూపాయలు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ కి వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 21వ తేదీన పాలకొండ ప్రాంతంలో నిరసన కార్యక్రమం చేపట్టాలని సమావేశం తీర్మానించింది. కాదా రాము అధ్యక్షతన జరిగిన ఆటో కార్మిక సంఘాల సమావేశంలో పి. శేఖర్, పి.మహేష్, డి.దుర్గారావు, కే.శ్రీను మహేష్, బి.ప్రసాదు, ఎన్.రాంబాబు, పి.సాయికుమార్, పి.గౌరేశ్వరరావు, పి.రామారావు శంకర్రావు, శ్రీను, రామారావు, సాయి, కోటి, సురేష్ పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్





**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 19 (మేజర్ న్యూస్) :** మండలంలో పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవర్ మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా మండలంలోని టిక్క బాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను పర్యవేక్షించారు. పాఠశాలలోని విద్యార్థులు విద్యపై ఎంతవరకు పరిజ్ఞానం ఉంటుందో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులను, వంటశాలను, ఆట స్థలమును పరిశీలించారు. ఉపాధ్యాయుల నుండి విద్యార్థులకు ఏ విధంగా బోధను అందిస్తున్నారు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.2023 సంవత్సరంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థి సవర సిద్దు పాము కాటుకు గురైన సంఘటన ఉపాధ్యాయుల నుండి అడిగి తెలుసుకున్నారు. 2023 వ సంవత్సరంలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి నేడు 9వ తరగతి చదువు తున్నాడనీ, ఆ విద్యార్థిని సబ్ కలెక్టర్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆ విద్యార్థి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నాడని ఉపాధ్యాయులు తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి దగ్గరకు వెళ్లి వారు చదువుతున్న విధానాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించారు.భోజన పదార్థాలు రుచిగా ఉన్నాయన్నారు.మంచి క్రమశిక్షణ కలిగి ఉన్నత విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరము గుమ్మలక్ష్మీపురం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈయన వెంట ప్రధానోపాధ్యాయులు జ్ఞాన ప్రకాష్, శ్రీనివాసరావు, డిప్యూటీ వార్డెన్ రాజేంద్రప్రసాద్, మండల తాసిల్దార్ ఎన్.శేఖరం, మండల వ్యవసాయ అధికారి పి.శంకరరావు,ఆర్.ఐ.బి. శివరామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర







**పార్వతీపురం, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి ఉన్నత పదవులను అందజేయడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఏఎంసి చైర్ పర్సన్ గా గొట్టాపు గౌరీ, వైస్ చైర్మన్ గా రౌతు వేణుగోపాల నాయుడు, డైరెక్టర్లు తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న వారందరికీ అధిష్టానం గుర్తించిందని, ఆ కారణంతోనే ప్రతి ఒక్కరికి ఏదో ఒక పదవిని ఇస్తుందన్నారు.

ఇందులో భాగంగానే పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని, సుదీర్ఘంగా తెలుగుదేశం పార్టీ కోసం పని చేసిన వారందరికీ పదవులు ఇవ్వడం జరిగిందని, నూతన కార్యవర్గం రైతుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా గొట్టాపు గౌరి, వైస్ చైర్మన్ గా రౌతు వేణుగోపాల్ నాయుడు, అలాగే సభ్యులందరూ కలిపి ఈ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి చేయాలని అన్నారు. రైతుల కష్టాలను తెలుసుకొని వారి కష్టాలను తీర్చే బాధ్యత మీపై ఉందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పనిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పాటుపడుతున్నారని, వారి అడుగుజాడల్లో నడుచుకొని మనందరం పనిచేయాలని, రైతు అనేవారు మీసం మేలేసి తిరిగే విధంగా మనం పని చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం 20 సెంట్లు ఉన్న ప్రతి రైతుకు 20,000 అందించి వారి అభివృద్ధికి ప్రోత్సహించింది అన్నారు. రాబోయే రోజుల్లో రైతులు మరింత బలపేతం అయ్యే విధంగా ఓ ప్రణాళిక సిద్ధం చేసిందని అన్నారు. కౌలు రైతులను ఆదుకున్నందుకు కూడా ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని సిద్ధాంతంతో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ముందుకెళ్తున్నారని, అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రవేశపెట్టి ఇటీవల వారి ఖాతాల్లో డబ్బులను జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఏఎంసీ పరిధిలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు , కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలుపత్ర ఉండగా రసయనాలు దండగ



**బొబ్బిలి ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం పాతబొబ్బిలి లొ మండల వ్యవసాయ అధికారి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా అడిషనల్ డీపీఎం స్వామి నాయుడు సమక్షంలో మంగళవారం పలుపత్ర ద్రావణం 400 లీటర్లు తయారు చేయడం జరిగినది ఈ పల్పత్ర ద్రావణం కి 10 రకాల ఆకులు వాడిన పువ్వులు కలబంద తులసి ఇవన్నీ కలిపి పది లీటర్ల గోమూత్రం వేసి ఐదు రోజులు మురగనిచ్చిన తర్వాత వడగట్టి స్ప్రే చేసినట్లయితే పోషక లోపాలు పురుగులు తెగులు నివారణ చేస్తాయని ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి శంకర్రావు తెలియజేశారు. ఈ కార్యక్రమమాలో వి ఏ ఏ తనుజ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూమికి పోషక విలువ లే కాకుండా మంచి ఆరోగ్యకరమైన ఆహారం తింటామని భవిష్యత్తు పిల్లలకు కూడా ఆరోగ్యం గా ఉంటారని తెలియజేశారు. విజయనగరం జిల్లా మార్కెటింగ్ రమేష్ మాట్లాడుతూ ఒక్కొక్క ఆకు వల్ల ఒక్కొక్క రకమైన పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శ్రీను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు మహిళ రైతులు గ్రామ పెద్దలు రైతులు పాల్గొనడం జరిగినది.

## పెన్షన్ రద్దు మార్పులుపై అప్పీల్‌కు అవకాశంఎంపీడీఓ



**లక్కవరపు కోట, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** పెన్షన్ రద్దు లేదా పెన్షన్ రకం మార్పు నోటీసులు అందుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించింది అని ఎంపీడీఓ ఎస్ అప్పారావు తెలిపారు. ఇందుకోసం ఎంపీడీఓ కార్యాలయంలో పత్రాలు సమర్పించి మళ్లీ రీ–అసెస్ మెంట్‌కు హాజరు కావాల్సి ఉంటుంది అని ఎంపీడీవో అన్నారు మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీనికోసం సమర్పించవలసిన పత్రాలు పై వివరించారు ఎంపీడీఓ కి ఉద్దేశించి రాసిన అప్పీల్ అర్జీ,ఆధార్ కార్డు జిరాక్స్,పెన్షన్ రద్దు/మార్పు నోటీసు ప్రతులు, పాత సదరం సర్టిఫికేట్, కొత్త సదరం సర్టిఫికేట్,పెన్షన్ దారుడు ఆసుపత్రిలో చికిత్స పొందినట్లయితే సంబంధిత మెడికల్ డాక్యుమెంట్లు, అప్పీల్ సమర్పించిన తర్వాత ఎంపీడీఓ కార్యాలయం ద్వారా లబ్ధిదారులకు మళ్లీ "రీ–అసెస్ మెంట్" నోటీసు జారీ చేయబడుతుందని.లబ్ధిదారులు మళ్లీ హాజరై వైద్యపర మైన పునఃపరిశీలనలో పాల్గొనవలసి ఉంటుందని ఎంపీడీఓ తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం వార్షికోత్సవం



**బొబ్బిలి, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** బొబ్బిలి పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి గణపతి దేవునికి బొబ్బిలి డిఎస్పీ భవ్యరెడ్డి, ఇన్స్పెక్టర్ కె.సతీష్ కుమార్ వారి సిబ్బంది తో పూజలు, పాళాభిషేకం లు చేసారు.అనంతరం బొబ్బిలి డిఎస్పీ శ్రీమతి భవ్యరెడ్డి ఆధ్వర్యంలో బొబ్బిలి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.సతీష్ కుమార్ మరియు సిబ్బందిచే అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో సుమారు 1200 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదములు స్వీకరించారు.

## మదిని దోచుకునే మధుర జ్ఞాపకం ఫొటో

**– కుసుమంచి సుబ్బారావు**




**విజయనగరం టౌన్, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** మదిని దోచుకునే మధుర జ్ఞాపకం ఫోటో అని కుసుమంచి ఫౌండేషన్ అధ్యక్షులు సుబ్బారావు పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, కుసుమంచి ఫౌండేషన్ సంయుక్తంగా ఫూల్‌బాగ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అందమైన జ్ఞాపకాలు, తీయటి అనుభూతులు ఫోటోలు అని అన్నారు. ఎపి గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ కాలాను గుణంలో ప్రకృతిలో చోటుచేసుకునే మార్పులను బంధించి పదిలంగా దాచుకుని మళ్లీ మళ్లీ చూసుకునే అవకాశం ఫొటోతోనే సాధ్యమని అన్నారు. ప్రతి కెమెరాకు ఒక దృష్టి ఉంటుంది. అట్టడుగున పడి కన్పించని కథలు, నిజజీవిత కథలు, పట్టించుకోవాల్సిన అవసరం ఉన్నా ఎవరూ పట్టించుకోని కథలు, వ్యధలు, సంప్రదాయ జీవనశ్కైలులు, వాటిలో వస్తున్న అనూహ్య మార్పులు, పదాలకు దొరకని దృశ్యాలు సమగ్ర భావాల చిత్రమే ఫోటోగ్రఫీ అని అన్నారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా లో 50 సంవత్స రాలుగా ఫోటోగ్రఫీ రంగంలో కృషిచేసిన ఎం.వసంత్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. జిల్లా కేంద్రంలో ఉన్న సీనియర్ ఫోటోగ్రాఫర్లను, మీడియాలో పనిచేస్తున్న ఫోటోగ్రాఫర్లును, వీడియోగ్రాఫర్లను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లాశాఖ కార్యదర్శి సుభద్రాదేవి, మహిళా విభాగం అధ్యక్షురాలు పిన్నింటి కళావతి, జిల్లా ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ కార్యదర్శి అరవింద్, పండు, కాండ్రేగుల శేఖర్, రాజేశ్వరరావు, కట్లమూడి గోపి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యం పాశుపతహెూమం





**లక్క వరపు కోట, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** మండలం లోని శ్రీ వీర భద్ర స్వామి ఆలయం లో వేద పండితుల అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో శ్రీ సుబ్రహ్మణ్యం పాసు పత హెూమం మంగళ వారం వైభవంగా నిర్వహిం చడం జరిగింది అలాగే సంగం వీధిలో గల శ్రీ పట్టాలమ్మ ఆలయంలో అమ్మ వారికీ సాముూహిక కుంకుమర్చాన మహిళలుచే శ్రీ హరి శర్మ చేయించారు ఈ సందర్బంగా శ్రీ హరి శర్మ పాసు పాత హెూమం పూజ యొక్క విశిష్టతను వివరించారు ఈ విధంగా సుబ్రహ్మణ్యం స్వామి హెూమం చేయడం వలన గృహంలో దుష్ట శక్తి తొలగిపోతాయి అని మనిషి ఎదుర్కొంటున్నా కష్టాలు తొలగి విజయం సుఖం సంతోషం లభిస్తుంది అని ఆర్థిక ఇబ్బంది పోయి ధన ప్రాప్తి కలుగుతుంది అని ఆరోగ్యం సిద్ధిస్తుంది అని వివాహం ఆలస్యం అవుతున్న వారికి వివాహము త్వరగా అవురుంది అని ఉద్యోగాలు వ్యాపారం అభివృద్ధి జ్ఞాపక శక్తి పెరిగి అన్ని విషయాలలో అన్ని వేళలా శుభం సిద్దిస్తుంది అన్నారు సుబ్రహ్మణ్యం స్వామి మహిమ కలిగిన వాడని అన్ని సమస్యలకు పరిస్కారం ఈ హెూమం ద్వారా లభిస్తుంది అన్నారు శ్రావణ మాసం మంచి రోజులలో ఇటువంటి పూజలు చేయడం ఆయా వ్యక్తులకు వారి కుటుంబం కీ శ్రేయస్కరం అని తెలిపారు.

## ఘనంగా ముగడమ్మ తల్లి వారాల పండుగ



**బాడంగి, ఆగస్టు 19 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని అతిపెద్ద గ్రామమైన ముగడ గ్రామంలో మంగళవారం ముగడమ్మ తల్లి వారాల పండుగను అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు కనుసన్నల్లో, టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ చప్ప శివుడు నాయుడు, పెద్దలు తెంటు మురళి తదితరుల సమక్షంలో పండుగ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ప్రతి సంవత్సరం ఈ కాలంలో జరుపుకునే ఈ వారాల పండుగలో అమ్మవారు పాల జంగిడి ఘటాలను తిరువీధుల్లో తిప్పుతూ గ్రామస్తులు సమూహంగా పాల్గొని, అధిక వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. గ్రామస్తులంతా వారి మొక్కలను చెల్లించుకున్నారు గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ముగడమ్మ తల్లి వారాల పండుగను కొనసాగించడం సంప్రదాయంగా మారిందని, గ్రామ ఏకతా–సామరస్యాలకు ఈ వేడుక ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.

## స్త్రీశక్తి ఉచిత బస్సు పథకానికి విశేషమైన ప్రజా స్పందన



**బాడంగి, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ పథకంకు రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ పథకం ప్రారంభ మైన రోజునుంచే మహిళలు విస్తృతంగా ఉపయోగించు కుంటూ, రోజు రోజుకీ మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీ యంగా పెరుగుతున్నది.ఇప్పటికే లక్షలాది మహిళలు జీరో ఫేర్ టికెట్తో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తూ ప్రయోజనం పొందుతున్నారు అని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు అన్నారు. మంగళవారం సూర్య ప్రతినిధితో ఓ సందర్భంలో ఆయన మాట్లాడుతూ "స్త్రీలకు ఆర్థిక భారం తగ్గించి, వారి శక్తి సామర్థ్యాలకు కొత్త దిశను ఇచ్చే ఈ పథకం నిజంగా స్త్రీశక్తికి బలాన్నిస్తోంది" అని అన్నారు.అలాగే, అనుభవజ్ఞుడైన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. "అభివృద్ధి–సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం" అని పాలవలస గౌరు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చును ఆదా చేసుకోవడంతో పాటు సమాజంలో మరింత స్వావలంబన సాధిస్తున్నారని ఆయన అన్నారు.

### వినాయక చవితి మండపాలకు

## అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి



**– ఎస్ఐ ఎం.రాజేష్**

**సీతానగరం, ఆగస్టు 19 (మేజర్ న్యూస్) :** వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి అని ఎస్సై ఎం.రాజేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో వినాయక మండపాలకు, వినా యక చవితి మహెూత్సవాలు జరుపుకునే భక్తులు వారి కమిటీ మెంబర్స్ వివరాలతో,కార్యక్రమాల వివరాలు, అనుప పండుగ ఊరేగింపు జరుపుకునే రూట్ మ్యాప్ పాల్గొనే భక్తులు వారి సంఖ్యతో కూడిన పూర్తి వివరాలతో మీ పరిధిలో గల పోలీస్ స్టేషన్కు సమర్పించాలని తద్వారా భక్తులకు ఎటువంటి ఆటంకం జరగకుండా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు ఏర్పాటు చేయడం జరుగుతుందని. ముందస్తు అనుమతి తీసుకోని ఎడల అటువంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

వరి పంటలో పసుపు రంగు జిగురు అట్టల వినియోగంపై

# రైతుల అవగాహన కార్యక్రమం



**సీతానగరం ఆగస్టు 19 మేజర్ న్యూస్** : మండలంలో కె వెంకటాపురం గ్రామఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ ఆధ్వర్యంలో గ్యాప్ పొలంబడి.. పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వరి పంటలో పసుపు రంగు జిగురు అట్టల వినియోగంపై రైతుల అవగాహన కార్యక్రమంతో పాటు సీతానగరం, లక్ష్మీపురం : వరి పంటలో కీట నియంత్రణకు పసుపు రంగు జిగురు అట్టల వినియోగం గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు లక్ష్మీపురం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడుతూ, "పసుపు రంగు జిగురు అట్టలు వరి పంటలో తెల్ల రసం పీల్చే వంటి కీటకాలను సహజ పద్ధతిలో నియంత్రిం చడంలో అత్యంత ప్రభావకరంగా పనిచేస్తాయని, రసాయనిక పురుగుమందుల వినియోగం తగ్గుతుంది. పర్యా వరణానికి హాని లేకుండా కీట నియంత్రణ సాధ్యం. ఖర్చు తక్కువ మరియు వినియోగం సులభం.మిత్ర కీటకాలకు హాని చేయదు. వరి పంట నాణ్యత మెరుగుపడేందుకుఈ అట్టల ఎంతో ప్రయోజ నాలు కలుగుతుందని.వినియోగ పద్ధతిలో ఎకరానికి 10–15 అట్టలు ఏర్పాటు చేయాలని, వీటిని భూమి నుండి 6–8 అడుగుల ఎత్తులో ఉంచాలని సూచించారు. వారానికి ఒకసారి అట్టలను తనిఖీ చేసి, అవసరమైతే మార్చాలని సిఫార్సు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలకు వరం స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం

**– మహిళలకు మరో సంక్షేమ బహుమతిగా స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం**

**– పెదభోగిల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ కంకణపల్లి అరవింద్**



**సీతానగరం, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మహిళలకు మరో సంక్షేమ బహుమతిగా స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం అని తెలుగుదేశం పార్టీ నాయకులు పెదభోగిల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ కంకణపల్లి అరవింద్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడితూ రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా, ఎక్కడికైనా ఐదు రకాల బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్య మును కూట మి ప్రభుత్వం కనిపించిందని రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి మహిళలతోనే సాధ్యమని భావించి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల సాధికారతకు పునాది వేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని.స్త్రీ శక్తి పథకం మహిళలకు వరమని ఇది కేవలం ఆర్థిక భారాన్ని తగ్గించే పథకమే కాదు,మహిళల జీవితాల్లో ఆత్మ గౌరవం నింపే పథకం అని .కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చి ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ముందుకు సాగుతుందని ఈవిషయంలో చంద్రబాబునాయు డుకు ఎవరు సాటి రారని . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో ఇచ్చిన మాట ప్రకారం 3 వేల రూపాయలు అవ్వ,తాతలకు పింఛన్లను నాలుగు వేలు చేశారని. దివ్యాంగులకు 3వేల నుండి 6వేల రూపాయలు పెంచిన ఘనతతో పాటు మహిళలకు మూడు ఉచిత సిలిండర్లు ఇచ్చి హామీలను నిలబెట్టుకోవడం . ప్రతి కుటుంబంలోనూ ఎంత మంది పిల్లలు పాఠశాలకు వెళ్తే అంతమంది కి ఇచ్చిన మాట ప్రకారం తల్లులు ఖాతాల్లో 15 వేల రూపాయలు వేసి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిన ఘనత చంద్రబాబునాయు డుకే దక్కుతుందన్నారు.అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకి 20 వేల రూపాయలు ఇస్తానని ఇచ్చిన హామీని మొదటి విడతగా పిఎం కిసాన్ తో పాటు ఏడు వేల రూపాయలు ఇచ్చి రైతు పక్షపాతి అని నిరూపించుకున్నారని .చంద్రబాబు నాయుడు స్త్రీ శక్తి పథకం అమలు చేసి ఇచ్చిన మాట నిడబెట్టుకున్న ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు.ఈ కూటమి ప్రభుత్వంలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ,రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్, పార్వతిపురం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# ఏరియా ఆసుపత్రిలో వైద్యులు పని తీరు మార్చుకోండి



**పాలకొండ, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** ఏరియా ఆసుపత్రి లో వైద్యులు పని తీరు మార్చుకోవాలని, మానవత్వం తో మెలగాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయధికారి నాగభూషణరావు అన్నారు. మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రి ని సందర్శించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు నమ్మకం కల్పించాలి రోగికి ఈరోజు చూసిన వైద్యులు రేపు అందుబాటులో లేకపోతే ఎలా అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓపి తర్వాత కూడా ఆసుపత్రిలో కొంత సమయం ఉండాలన్నారు. అలాగే వైద్యులు స్థానికంగా నివాసం వుండాలని, తద్వారా మరింత సమయం పేషెంట్ కు వైద్యం అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈయన తో పాటు ఇంచార్జ్ సూపరిండెంట్ డా. చిరంజీవి, వైద్యులు వున్నారు.

# దేసూరిగెడ్డ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలి

**– ప్రతి ఏటా వరద ఉధృతికి నీటి ముంపులో వరినాట్లు – సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాం**

**– గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ వెల్లడి – నీటి ముంపు కారణంగా వరి పంట దిగుబడి అంతంత మాత్రమే**







**గరుగుబిల్లి, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామ పరిధిలోని దేసూరిగెడ్డ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు, అధికా రులు తగు చర్యలు చేపట్టాలని రైతులు పేర్కొం టున్నారు. గత కొన్నేళ్లుగా దేసూరిగెడ్డ అభివృద్ధి పనులు చేపట్టక పోవడంతో భారీ వర్షాలు కురిసిన సమయం లో పైగ్రామాల నుంచి ఏమాత్రం నీటి ఉధృతి అధికమైనా రావుపల్లి గ్రామా నికి చెందిన వరి పంటలు నీటి ముంపునకు గురవుతున్నాయని దీంతో వరి పంట ఎందుకు పనికి రాకుండా పోతుందని అంటున్నారు. దాదాపు ఎకరాకు 30 బస్తాలు మేర ధాన్యం దిగుబడి రావాల్సి ఉన్నప్ప టికీ ఉభాలు చేపట్టిన దగ్గర నుంచి ఎక్కువ రోజులు నీటి ముంపులోనే వరి పంట ఉండడంతో కేవలం 10 నుంచి 15 బస్తాలు మాత్రమే ధాన్యం దిగుబడి వస్తుండడంతో పంటకు పెట్టిన మదుపులు రావడం లేదని రైతులు అంటున్నారు. తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు రావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దేసూరి గెడ్డ వరద ఉధృతికి గత కొన్నేళ్లుగా వరి పంట ఉబాలు చేపట్టిన కొద్ది రోజులకే నీటి ముంపునకు గురవుతున్నాయి.గడి చిన మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు దేసూరి గెడ్డ వరద ఉధృతి కారణంగా రావుపల్లి గ్రామానికి చెందిన దాదాపు 400 ఎకరాలు మేర గడిచిన కొద్దిరోజుల క్రితం చేపట్టిన వరి నాట్లు నీటి ముంపునకు గురయ్యాయి. దీంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా దేసూరి గెడ్డ సమస్య పరిష్కారంకై తగు చర్య లు చేపట్టాలని కోరుతూ పార్వతీ పురం మన్యం జిల్లా కేంద్రంలో నిర్వ హించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్‌కు వినతి పత్రమును అందజేయడం జరిగిందని గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహే శ్వరరావు (మహేష్) తెలిపారు. దేసూరి గెడ్డ వరద ఉధృతికి ప్రతి సంవత్సరం వరి ఉభాలు చేపట్టిన కొద్ది రోజులకే వరి నాట్లు నీటి ముంపునకు గురవ్వడంతో రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారన్నా రు. దేసూరి గెడ్డకు ఇరువైపులా తుప్పలు, డొంకలు, ఎక్కువగా ఉండడంతో భారీ వర్షాలు కురిసిన సమయంలో నీటి ఉధృతికి పంట పొలాలు నీటి ముంపునకు గురవు తున్నాయని తెలియ జేయడం జరిగిందని సర్పంచ్ మహేష్ పేర్కొ న్నారు. ప్రస్తుత సీజన్ అనంతరం రావుపల్లి దేసూరిగెడ్డ అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుకూల మని జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగిందని దీంతో సమస్యను పరిష్క రించేందుకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా జల యాజ మాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కు జిల్లా కలెక్టర్ ఆదే శించడంజరిగిందన్నారు.ప్రజా ప్రతి నిధులు, అధికారుల సహకారంతో దేసూరి గెడ్డ అభివృద్ధి పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తే ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యకు మోక్షం కలుగుతుందని రైతులు అంటున్నారు.

# శ్రీవరి పద్ధతిలో నాట్లు వేసుకోవడం ద్వారా అధిక ప్రయోజనం

**– జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజ్**



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 19 (మేజర్ న్యూస్)** : శ్రీవరి పద్ధతిలో నాట్లు వేసుకోవడం ద్వారా రైతులు రాధిక ప్రయోజనాలని పొందవచ్చని జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజ్ తెలిపారు. మండలంలోని దుడ్డుకల్లు పంచాయతీ, బుడ్డెంఖర్జ గ్రామంలో జీవ రైతు పేకాపు మురళి క్షేత్రంలో నవధాన్యాలు సాగు చేసిన నేలలో వరుసలలో వరి నాట్లు వేసే కార్యక్ర మంలో పాల్గొనే మాట్లాడారు. రైతులు 15 నుంచి 20 రకాల విత్తనాల మిశ్రమాన్ని రుతుపవనాలు రావడానికి ముందే జల్లుకుని 45 రోజులు తరువాత భూమిలో కలిగి దున్నడం వలన ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు సమృద్ధిగా అందుతాయని, దీని వలన ఏ విధమైన అనవసరపు ఖర్చులు లేకుండా అధిక దిగుబడులు సాధించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో పెట్టుబడులు పెరిగి, దిగుబడులు తగ్గిపోతున్న తరుణంలో నూతన సాంకేతిక పద్ధతులు ప్రకృతి వ్యవసాయంలో జోడించడం వలన ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరుగుతాయని, మానవాళి మునుగడకు, సకల జీవరాసుల సౌఖ్యంగా జీవించడానికి ఏ విధమైన రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా సహజ సిద్ధమైన వనరులను ఉపయోగించుకోవడం వలన అధిక ప్రయోజనం కలుగుతుందన్నారు. శ్రీవరి లేదా వరుసల్లో వరి నాట్లు వేసుకోవడం వలన పిలకలు ఎక్కువగా వచ్చి దుబ్బు ఏపుగా పెరిగి అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ మేరకు రైతులందరూ శ్రీ విధానం పాటించడం ద్వారా అధిక దిగుబడితో పాటు ఆదాయం పొందాలని సూచించారు. మండల పరిధిలోని 27 గ్రామాలలో 563 మంది రైతులతో జీవ కార్యక్రమాలు నాబార్డ్ ఆర్థిక సహకారంతో జట్టు సంస్థ పర్యవేక్షణలో వ్యవసాయ మరియు వాటి అనుబంధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని,రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు సహకరిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం కార్యకర్తలు, రైతులు సహకారంతో తమ యొక్క కార్యక్రమాలు నిర్వహించుకోవడం వలన బహుళ ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.ప్రభోదు, జట్టు ట్రస్ట్ కోడైరెక్టర్ ఎం.నూకమ్ నాయుడు, కోఆర్డినేటర్ జి. మురళీ మోహన్, జి.గోవిందరావు రైతులు తోయక ఆమని, గూడెపు రమణమ్మ, పేకాపు బాగ్యలక్ష్మి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బిక్కు బిక్కు మంటూ గడుపుతున్న గిరి విద్యార్థులు

### శిథిలావస్థలో పాఠశాల భవనం.



**దుంబ్రిగుడ, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** పాఠశాల భవనాలు శిథిలవస్తలో చేరి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితిలో ఉండటంతో ఆ పాఠశాలలో చదువుతున్న గిరి విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువులు కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరమ పంచాయతీ పరిధిలోని తుండ్రంగుడ పాఠశాలలో 27 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.ఆ పాఠశాల పరిధిలో రెండు గ్రామాల నుండి విద్యార్థులు చదువుకుంటున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ భవనాలలోనే గిరి విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే వర్షాకాలంలో కురుస్తున్న విపరీతమైన వర్షాలకు భవనాలు కూలిపోయే స్థితిలో ఉన్నాయి.గత ప్రభుత్వం నాడు నేడు పథకం కింద అనేక పాఠశాల భవనాలను నిర్మించింది కానీ తుండ్రంగూడ పాఠశాల భవనాన్ని నిర్మించకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.ఆ భవనాలు శిథిలావస స్థితిలో చేరుకోవడంతో విద్యనభ్యసించడానికి విద్యార్థులు బిక్కు బిక్కుమంటున్నారు. పూర్తిగా శిథిలవస్థలావస్థలో చేరి పాఠశాల భవనాలు ప్రమాదకరంగా ఉన్నాయి. పాఠశాలకు అదనపు భవనం నిర్మిస్తే విద్యను అందించడానికి బాగుంటుందని గ్రామస్తులు విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు. వర్ష కాలంలో వర్షపు నీరు తరగతి గదుల లోపల కారుతుండడంతో తరగతులు నిర్వహించడానికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీంతో భయపడి పాఠశాలకు పంపించలేకపోతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు స్పందించి శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న తుండ్రంగుడ పాఠశాల భవనాలను కూల్చివేసి నూతన భవనాలను నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

# చోడపల్లి నుండి అప్పన్నపాలెం వరకు వెయ్యబోయే రింగు రోడ్డు బాధ్యతలతో చోడపల్లి సచివాలయంలో సమావేశం

### టిడిఆర్ బాండ్లు మాకొద్దు నగదు అయితేనే సహకరిస్తాం

### ఇల్లు పోయిన వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి నిర్వహించితులు డిమాండ్



**అచ్చుతాపురం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** అప్పన్నాపాలెం జంక్షన్ నుంచి చోడపల్లి మీదగా అనకాపల్లి వెళ్లే మెయిన్ రోడ్డుకి రింగ్రోడ్డు కోసం భూములు ఇల్లు కోల్పోతున్న రైతులు ఇల్లు యజమానులు తో చోడపల్లి సచివాలయంలో వుడా డిప్యూటీ డైరెక్టర్ చైతన్య టౌన్ ప్లానింగ్ అధికారి వెంకటేశ్వరరావు సమావేశం నిర్వహించడం జరిగింది. రోడ్డు విస్తీర్ణం వల్ల టిడిఆర్ బాండ్ల వల్ల లాభాలు ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది బాధ్యత రైతులు అభిప్రాయాలు తెలపాలని వివరించడం జరిగింది రామన్నపాలెం రైతులు మాట్లాడుతూ రోడ్డు ప్లానింగ్ జిరాయితీ పంట పొలాల్లో నుంచి రోడ్డు వేయడం వల్ల రైతులందరికీ నష్టదాయకంగా ఉన్నది బంజరి ప్రభుత్వ భూములు ఉండగా జిరాయితి భూముల్లో అడ్డంగా రోడ్డు వేయడం వల్ల రైతులు జీవనోపాధి కోల్పోయి అవకాశాలు ఉన్నాయి కావున రోడ్డు ప్లానింగ్ మార్చాలని రైతులు వినిపించడం జరిగింది చోడపల్లి ఊరు మీదగా రావడం వల్ల ఇల్లు స్థలాలు కోల్పోవడం వలన కుటుంబాల జీవితాలు రోడ్లపాలు అవుతాయని ప్రత్యక్ష న్యాయం చూపించాలని వాపోయారు 50 అడుగుల కంటే పంటలు పండే భూములను తీసుకోవద్దని టి డి ఆర్ బాండ్లు వద్దు నగదు రూపంలో నష్టపరిహారం ఇవ్వాలని ఇల్లులు స్థలాలు కోల్పోయిన వారికి ప్రత్యక్ష న్యాయంగా ఇల్లు కట్టించి ఇవ్వాలని భూములు కోల్పోయిన వాళ్లకి భూములు ఇవ్వాలని అభిప్రాయాలు తెలపడం జరిగింది చోడపల్లి సర్పంచ్ జి భానువెంకట్ బాధ్యత రైతులు ఇల్లు యజమానులే అబిప్రయాలే నా అభిప్రాయం అని అన్నారు బాధ్యతరైతులు మద్దతుగా సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు మాట్లాడారు అధికారుల మినిట్స్ రాసుకొని పై అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారన్నారు ఈ కార్యక్రమంలో ధర్మిరెడ్డి నాయుడుబాబు లాలం సత్తిబాబు ధర్మరెడ్డి రఘు డి సన్యాసినాయుడు డి గోవిందు డి సత్యం కాకి శీను రమణ లోకనాథం అప్పలరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం సిబ్బంది అన్ని రకాల పనులు చేయాలి

### డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మంజులవాణి



**రావికమతం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది అన్ని రకాల పనులు చేయాలని అనకాపల్లి జిల్లా డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మంజులవాణి మంగళవారం తెలిపారు. మండలంలో పారిశుధ్య సిబ్బందివేతనాలు బకాయిలపై సమీక్షించేందుకు ఆమె మంగళవారం ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 522 సచివాలయాల్లో ప్రస్తుతం 3900 మంది సిబ్బంది పనిచేస్తున్నారన్నారు.. సచివాలయనాకి 11 పోస్టులు కేటాయించినప్పటికీ 6 నుంచి 8 మంది సిబ్బంది తో సచివాలయ పరిధిలో అన్ని రకాల సేవలు అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. డిజిటల్ అసిస్టెంట్ లేరని వెల్ఫే అసిస్టెంట్ లేరని సాకుతో సచివాలయ పరిధిలో ప్రభుత్వ సేవలకు అంతరాయం ఏర్పడకూడదన్నారు. ఆయా సచివాలయంలో పనిచేసే ఇతర ఉద్యోగులు అయినా వెటర్నరీ, మహిళా పోలీస్, అగ్రికల్చర్ అసిస్టెంట్, సర్వేయర్ లు కూడ అన్ని పనులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనికి విరుద్ధంగా వ్యవహరించిన ఉద్యోగులపై పంచాయతీ కార్యదర్శి లిఖిత పూరకమైన ఫిర్యాదు చేసిన ఎడల సంబంధిత ఉద్యోగులపై వేటు తప్పదని ఆమె హెచ్చరించారు. జిల్లాలో వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగానికి 1,09,861 మంది దరఖాస్తు చేసారన్నారు . వీరిలో కేవలం డిగ్రీ కన్నా పై చదువులు చదివిన వారి విద్యా అర్హత సర్టిఫికెట్లు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు ఈ కారణంగా ఇంతవరకు 14,175 డిగ్రీ పైబడి చదివిన దరఖాస్తుదారుల సర్టిఫికెట్లు మాత్రమే సచివాలయ సిబ్బంది అప్లోడ్ చేశారని తెలిపారు. ప్రభుత్వం తాజాగా దరఖాస్తుదారులలో పదవ తరగతి ఇంటర్మీడియట్ చదివిన వారి సర్టిఫికెట్లు కూడా అప్లోడ్ చేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఆగస్టు 25 నాటికి పదవ తరగతి నుంచి డిగ్రీ ఆపై చదివిన దరఖాస్తుదారుల సర్టిఫికెట్లు అప్లోడ్ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు.

# విద్యార్థులు సేవా దృక్పథం అలవాటు చేసుకోవాలి



**పాయకరావుపేట, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా సేవా దృక్పదం అలవాటు చేసుకోవాలని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు.శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల 49వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితం ఇతరులకు సహాయం చేయడం కోసమేనని. అది విద్యార్థులు జీవితాంతం కొనసాగించాలని అన్నారు. తమ విద్యార్థులు 2004 నుంచి ఇప్పటి వరకు 2,300 యూనిట్ల రక్తాన్ని ఇచ్చి తమ సేవా నిరతి చాటుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ బ్లడ్ బ్యాంకు ప్రెసిడెంట్ జి.ఎల్.ఎల్ కిరణ్,రోటరీ బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డా.కామరాజు,కళాశాల ప్రిన్సిపల్ ఎ.రామకృష్ణారెడ్డి,డైరెక్టర్ హెచ్ ఆర్ వి.వి.ఎస్.బి బంగార్రాజు,వైస్ ప్రిన్సిపల్ పెనుగొండ సుబ్బారావు,స్పేసెస్ డిగ్రీ కళాశాల ఎన్సీసీ,ఎన్ఎస్ఎస్,రోటరాక్ట్ యంగ్ లీడర్స్, సబల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వేత్తలకు ఎంఎస్ఎంఈలో శిక్షణ ఇవ్వడం జరిగింది




**సబ్బవరం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం అసకపల్లి గ్రామం,%c కాలనీ సామాజిక భవనం నందు Thredz IT Private Ltd వారి ఆధ్వర్యంలో World Bank సౌజన్యంతో AP GOVT సహకారముతో కన్వీనర్ అయిన విజయ్ కుమార్ పర్యవేక్షణలో గత నెల అనగా జూలై 21వ తేది నుండి ఈ నెల ఆగస్ట్ 19వ తేది వరకు 30 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు MSME లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ 20 రోజుల శిక్షణలో పారిశ్రమ ఏర్పాటు, అందలి లాభనష్టాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు గూర్చి ట్రైనర్ అయిన గండి సత్యనారాయణ చాలా చక్కగా బోధించడమైనది. మొదటి బ్యాచ్ శిక్షణ విజయవంతంగా పూర్తి అయినది. రెండవ బ్యాచ్ కు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు గల ఔత్సాహిక నిరుద్యోగ యువతీ యువకులు పేర్లు నమోదు చేసుకున్నవలసిందిగా కోరడమైనది.ఈరోజు చివరి కార్యక్రమానికి సబ్బవరం యూనియన్ బ్యాంక్ మేనేజర్ గారు రమేష్ వచ్చి దశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలను ఆయన పర్యవేక్షణ చేసి ఋణాలు మంజూరుకు సమ్మతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అన్ని విషయాలు క్షుణ్ణంగా నేర్చుకున్నారు. రెండవ బ్యాచ్ పేర్లు నమోదు చేసుకోమని కోరడమైనది.

# నర్సీపట్నంలో 54 లక్షల విలువచేసే గంజాయి... పట్టుకున్న పోలీసులు


**- ఒక కారు, రెండు బైకులు,3 సెల్ ఫోన్లు,
216 కేజీల గంజాయి స్వాధీనం
- నలుగురు ముద్దాయిలు పరార్,
ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన పోలీసులు**



**నర్సీపట్నం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** అనకాపల్లిజిల్లా నర్సీపట్నం రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలోని మంగళవారం 216 కేజీల గంజాయిని పట్టుకున్నారు.ఈ సందర్భంగా నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీనివాసరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ఎస్పీ వారి సమాచారం మేరకు నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ, గొలుగొండ ఎస్ఐ రామారావు, నర్సీపట్నం రూరల్ ఎస్ఐ పి రాజారావు నిఘా సిబ్బంది, గొలుగొండ మండలం కొమీర గ్రామ శివారున మాటు వేసి ఒక కారును అక్రమంగా తరలిస్తున్న 216 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు.కారులో 09 బస్తాలు గంజాయి, ఒక్కొక్క బస్తాలో 24 కేజిల గంజాయి ఉన్నదని, మొత్తం పట్టుకున్న గంజాయి 216 కేజీల ఉంటుందని,దీని మార్కెట్ విలువ సుమారు రూ.54 లక్షలు ఉంటుందన్నారు ,గంజాయిని తరలిస్తున్న కారు నెం.TN 18 BM 3838 మహీంద్రాXUV 300, AP 31 CM 2708 టివిఎస్ అపాచి, AP 40 FR 8799 సుజికి జిక్సర్ రెండు మోటార్ సైకిల్స్,మూడు సెల్ ఫోన్స్ ను ముగ్గరు ముద్దాయిల అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ గంజాయి ఒడిస్సా రాష్ట్రంలో చిత్రకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జనాభాయ్ దగ్గర కేజీ రూ.5 వేలు చొప్పున కొనుగోలు చేసి అక్కడ నుండి గిరిజనులతో మోత ద్వార అన్నవరం, భూసులకోట, బీబీ పట్నం, బుచ్చంపేట మీదుగా తెచ్చి కొమిర గ్రామ శివారుల్లో డంప్ చేశారన్నారు. అక్కడ నుండి తమిళనాడు వాళ్లకు అప్పగిస్తారన్నారు.ఇక్కడ నుండి హైవే వరకు పైలట్ గా కూడా ఇద్దరు వ్యవహరించారన్నారు. గంజాయి ని తమిళనాడు కు కార్ ద్వారా తరలించి అక్కడ చిన్న చిన్న ప్యాక్కెట్ ల గా చేసి ఒక కేజీ సుమారు 25 వేలు రూపాయలు చొప్పున అమ్ముతుంటారని అన్నారు. ముగ్గరు ముదాద్దయిలు పట్టుబడగా, నలుగురు వ్యక్తులు పారిపోయరన్నారు. తప్పి పోయున వారు గురించి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నామన్నారు.

# పెరిగిన రైవాడ నీటిమట్టం

**దిగువకు 500 క్యూసెక్కులు నీరు విడుదల**



**దేవరాపల్లి, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** అల్పపీడనం ప్రభావంతో గత రెండు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా రైవాడ జలాశయం నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరుకుంది. జలాశయం అత్యధిక నీటిమట్టం 114 మీటర్లు కాగా మంగళవారం సాయంత్రానికి 113.35 మీటర్ల వద్ద నమోదయింది. ప్రస్తుతం జలాశయంలోకి వరద నీరు(ఇన్ఫ్లో) 2000 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరుతుంది. జలాశయం నీటిమట్టం 113.35కి నీటిమట్టం చెరగానే స్పిల్ వే గేట్ తెరచి శారదా నదిలోకి వరద నీరు విడుదల చేశారు. నది పరివాహక ప్రాంత ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని జలాశయం డిఈఈ ఆర్. సత్యం నాయుడు కోరారు.

# వాడపల్లి వినాయక విగ్రహానికి వెండి మకర తోరణం సమర్పణ

**మునగపాక, ఆగస్టు 20, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామం లో పెద రామాలయంలో గురు వారం ఉదయం వినాయక స్వామికి గణంగా పూజలు చేసి మకర తోరణం గణపతి స్వామి వారికి సమర్పిం చడం జరిగింది. పెద్ద రామాలయంలో వెలసిన వినాయక స్వామికు మకర తోరణం (ఖర్చు 10,000/-) పెతకంశెట్టి తాతారావు కుటుంబ సభ్యులు విరాళాంగా సమర్పించి ఉన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పెతకంశెట్టి రామ జోగినాయుడు,కోయిలాడ దశావతారం, డాక్టర్ పెతకంశెట్టి తరని మళ్ల శేషు,మళ్ల అప్పలనాయుడు మళ్ల పెదనాయుడు మళ్ల జగదీ కొణతాల శివరామకృష్ణ పెతకంశెట్టి లీలా భాస్కర్ మళ్ల కన్నుమనాయుడు, కాండ్రేగుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినులకులకు ఈవ్టీజింగ్ బాల్యవివాహాలపై అవగాహన కల్పించిన మంప ఎస్సై శంకర్ రావు......



**కొయ్యూరు, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని లకు మరియు ఇంటర్ విద్యార్థినిలకు ఈవ్టీజింగ్, బాల్యవివాహాలపై మంప ఎస్సై శంకర్ రావు అవగాహన కల్పించారు.అలాగే ఎవరైనా వ్యక్తులు విద్యారిని ల పట్ల ప్రవర్తించే తీరును గమనించాలని , ఆయన అన్నారు.అలాగే శక్తి యాప్ గురించి విద్యార్థిని లకు కు వివరించారు.

# గుడ్డిప చింతల బంధ చెరువు హద్దులు గుర్తింపు



**రావికమతం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** మండలంలో గుడ్డిప చింతలబంద చెరువు హద్దులు గుర్తించేమని తహసీల్దార్ అంబేద్కర్ మంగళవారం తెలిపారు. ఈ చెరువు ఆక్రమణలకు గురైందని గ్రామానికి చెందిన గుమ్మాల అప్పల నాయుడు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ మేరకు ఎమ్మార్ఐ రమణ, సర్వేయర్ శ్రీనివాస్ తో కలిసి మంగళవారం చింతల బంద చెరువు ను పరిశీలించేమని చెప్పారు. అలాగే చెరువు సరిహద్దులను గుర్తించామని వివరించారు. ఆక్రమణలు తొలగించడానికి శాంతి భద్రత సమస్యల తలెత్తే అవకాశం ఉందన్నారు. అలాగే ఇరిగేషన్ అధికారులు, పోలీస్ సిబ్బంది కి కూడ ఈ నివేదికను జిల్లా కలెక్టర్ కు సంబంధిత అధికారులకు పంపేమని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు.

# 200 కేజీల గంజాయిని పట్టుకున్న పోలీసులు.



**పాయకరావుపేట, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట సీతారాంపురం జంక్షన్ వద్ద సుమారు రూ.40 లక్షలు విలువ చేసే 200 కేజీల గంజాయిని పాయకరావుపేట పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నర్సీపట్నం డి.ఎస్.పి పి.శ్రీనివాసరావు వివరాలను వివరించారు.బైపురెడ్డి రత్నం, ఎర్రమిల్లి నాగ వీర శివ,కోళ్ల నాగ సతీష్ గంజాయి తరలిస్తుండగా పట్టుబడినట్టు తెలిపారు.వీరి వద్ద నుంచి 200 కేజీలు గంజాయి తో పాటు మహేంద్ర ఎక్స్.యు.వి 500 కారు,నాలుగు సెల్ ఫోన్లు,3000 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.గంజాయి ముఠా సభ్యులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సి.ఐ అప్పన్న,ఎస్.ఐ పురుషోత్తం,కానిస్టేబుల్ లు డి.సతీష్,ఎస్.విజయ,డి.రాము, హెూంగార్డ్ మదీనా ను డి.ఎస్.పి పి.శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.

# రెండవ రోజు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



**మునగపాక, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి గ్రామంలో ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా నిర్వహించే రాష్ట్రస్థాయి స్త్రీ పురుషుల కబాడీ పోటీలు గురువారంసాయంత్రం ఆరు గంటలకు ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీ సుందర వెంకట సతీష్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ , గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేందర్ రెండవ రోజు రాష్ట్రస్థాయి స్త్రీ పురుషుల కబాడీ పోటీలను ప్రారంభించడం జరిగింది ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీ సుందరపు వెంకట్ సతీష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ 18 19 తేదీల్లో గెలుపొందిన కబడ్డీ టీములను 20 వ తేదీ నాడు స్త్రీపురుషుల ఫైనల్ పోటీలు నిర్వహిస్తామని విజేతలకు 20వ తేదీన నిర్వహించే ఎమ్మెల్యే గారి పుట్టినరోజు నాడు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని నిర్వాహకుడైన దొడ్డి శ్రీనివాసరావు గారు తెలియజేశారు. టెక్కలి పరశురాం, పార్లమెంట్ టిడిపి నియోజకవర్గ యువత కార్యదర్శి మల్ల రాజేష్, బొడ్డేడ అప్పలనాయుడు, దాడి ముసలి నాయుడు మొల్లేటి సత్యనారాయణ, ఆదారి గణేష్ జెకె బ్రదర్స్ పోలమరశెట్టి మురళి గోసాల గోవింద్ పోలమర శెట్టి నాగు భీమి శెట్టి సత్యనారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత మంత్రికి గుర్తుకు రాలేదా...?



**కోటబొమ్మాళి, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** జిల్లాలో రైతులకు సకారంలో ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతుండటం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు గుర్తుకు రాలేదా అని మండల వైకాపా అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. దీనిపై వైకాపా టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో టెక్కలిలో ర్యాలీ నిర్వహించి ఆర్‌డీవోకు వినతి పత్రం అందించినంత వరకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని మంత్రికి గుర్తుకు రాలేదా అని ఎద్దేవా చేశారు. ఆయన మంగళవారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ రైతులకు ఎరువులు లేక నానా ఇబ్బందులు పడుతుంటే మంత్రి ఎరువులు పై అధికారులతో మాట్లాడి రైతులకు అందజేయకుండా షికార్లు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అసలు రైతులకు ఎరువుల సమస్య లేనట్లుగా మంత్రి వ్యవహరిస్తున్నారని, టెక్కలి నియోజకవర్గంలో రైతులతో మాట్లాడితే ఎరువుల సమస్య ఎంత తీవ్రంగా ఉందో మంత్రికి అర్థమవుతుందని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే కూన రవి పై నిరాధారణ ఆరోపణలు..



**నరసన్నపేట, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనాత్మకంగా నిరాదరణ పొందూరు మండలం తోలాపి కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్య శాసనసభ్యుల కూన రవికుమార్ పై చేస్తున్న అసత్య ఆరోపణలను రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు తీవ్రంగా ఖండించారు. మంగళవారం తన స్వగృహంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేజీబీవీ కాంట్రాక్ట్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న సౌమ్య సిసి రూల్స్ అతిక్రమించి కొంతమంది వ్యక్తుల ప్రోత్సాహంతో 30 సంవత్సరాలుగా మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందిన కూన రవికుమార్ పై ఆరోపణలు చేయడం క్షమించరాని నేరం అన్నారు. వెంటనే సిఐడి దర్యాప్తు నిర్వహించి నిజాలను రాబెట్టాలని, ఆమెకు ప్రోత్సహిస్తున్న వారిని శిక్షించాలని రోణంకి డిమాండ్ చేశారు. వివరాలు పరిశీలిస్తే కేజీబీవీ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న సౌమ్య వ్యక్తిగత కుటుంబ చరిత్ర ఆమె క్యారెక్టర్ ఆమె మీద ఉన్న ఆరోపణలు, ఆమె చేస్తున్న ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారని, నిరాధారమైన ఆరోపణలు నీటి మీద రాతల్లా ఉన్నాయని అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే రవికుమార్ జూలై నెలలో సుపరిపాలన కార్యక్రమంలో తోలాపి సందర్శించిన సమయంలో అక్కడ ప్రజలు కేజీబీవీ ప్రిన్సిపల్ పై చేసిన ఫిర్యాదు మేరకు పరిశీలించాలని జిల్లా కలెక్టర్కు, సర్వ శిక్ష అధికారులకు సూచించారు. ఆమేరకు ఆగస్టు 4న ఆర్జేడీ, సర్వ శిక్ష ఏపీసి, విచారణ చేసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదు నిజమే అని నిర్ధారించి సీసీ రూల్స్ లో భాగంగా నేరారూపణ కలిగిన వ్యక్తి ఆ ప్రాంతంలో ఉండకూడదని ఆమెను బదిలీ చేశారు. ఇందులో రాజకీయ కక్ష పొందంటూ ఆమె ఆరోపించడం ఎంతవరకు సమంజసం.. ఎమ్మెల్యే నుండి ఒత్తిడి శారీరక హింస ఉందని, ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారా? జిల్లా అధికారులుఅందరూ ఒకటే వేధిస్తున్నారని ఆరోపించడంపై ఆమె ప్రశ్నించుకోవాలి. ఆమె గతంలో కొంతమంది వ్యక్తుల నుండి బ్లాక్ మెయిల్ చేసి లక్షల సంపాదించిన సంగతి అందరికీ తెలిసిందే..తప్పు చేసింది కాబట్టి అధికారులు నిజనిర్ధారణ చేశారు దాని ఫలితమే బదిలీ.. ఎమ్మెల్యే వేధిస్తున్నారంటూ గత మూడు రోజులుగా మీడియా ముందు ఆమె చేస్తున్న మహానటి ఆరోపణలు రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు హర్షించడం లేదని, ఎమ్మెల్యే విదేశీ పర్యటనలో ఉండగా ఈ ఆరోపణలు చేయడంపై ఆమె ఎవరి ప్రోత్సాహంతో చేస్తుందో అర్థమవుతుందని రోనంకి అన్నారు. తను ఎమ్మెల్యే వేధిస్తున్నారు అని జూలై నుండి ఇంతవరకు పోలీసులకు ఆమె ఎందుకు ఫిర్యాదు చేయలేదు. వేధింపులు పాల్పడినట్లయితే ఆ రోజే ఫిర్యాదు చేయాలి కదా.. ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ గత 30 సంవత్సరాలుగా ఆయన కాపాడుకుంటూ వస్తున్న వ్యక్తిత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం, కొంతమంది కుట్ర దారుల ఉచ్చులో కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్యపడి ఆరోపణలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కూన రవికుమార్ సొంత కుటుంబ సభ్యుల తప్పులు చేసినా ప్రశ్నించే తత్వం కలవాలని, ఆయనపై నిరాధారణ ఆరోపణ చేసిన ఈ సంఘటనపై రెండు రాష్ట్రాల ప్రజలు, అభిమానులు ఆందోళన ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని, వెంటనే సి బి సి ఐ డి దర్యాప్తు జరిపించి నేరారోపణ చేసిన వ్యక్తిపై, నేరాన్ని ప్రోత్సహిస్తున్న వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రోనంకి కృష్ణం నాయుడు డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ పాలనలో దళితులపై జరిగిన సంఘటనలు ఆయన ప్రస్తావించారు. దళిత మహిళ అంటూ ఆమె చేస్తున్న ప్రచారాన్ని తప్పు పట్టారు. కన్వర్టెడ్ క్రిస్టియన్ గా ఆమె ప్రభుత్వం నుండి పొందిన అన్ని రకాల లబ్దిని ప్రభుత్వం రాబట్టాలని, వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆమెకు అండగా నిలబడతామన్న ప్రతిపక్ష పార్టీలు వారు ఆమెను ఆదుకోవడానికి ముందుకు వస్తారా? ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ స్వార్థపూరిత ఆలోచనల వల్ల, కూన రవిని రాజకీయముగా దెబ్బతీయడానికి కేజీబీవీ ప్రిన్సిపాల్ ని పావుగా ఉపయోగించుకోవడం జరిగిందని అభిప్రాయపడ్డారు. ఈ సంఘటన పట్ల ఆమదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు కూన రవికుమార్ కు మద్దతుగా ఉంటామని, ఆయన పిలుపుమేరకు ఎటువంటి కార్యక్రమానికైనా సిద్ధంగా ఉన్నామని కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు, జల్లు చంద్రమౌళి, కరుకోల రమేష్ బాబు, పూజారి శైలజ, కిల్లి వేణుగోపాలరావు, ఉప్పాడ పూర్ణారావు, సీపాన త్రినాధరావు, కిల్లి లక్ష్మణరావు, గురువిల్లి గోపాలరావు, దుప్పట్ల మురళి, సిగులపల్లి ఆనందరావు, మార్పు అప్పలనాయుడు, సంపత్ రావు శ్రీనివాసరావు, హనుమంత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వయోడెక్ట్‌ను పరిశీలించిన అధికారులు

**ఆమదాలవలస, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** వయోడేక్ట్ ( వంశధార ప్రధాన కుడి కాలువ ) సాగునీటి ఉధృతిని తగ్గించే చర్యలు చేపట్టాలని ఆర్డీవో సాయి ప్రత్యూష తెలిపారు. ఆమదాలవలస పట్టణానికి సమీపంలో ఉన్న బొడ్డేపల్లి రాజగోపాలరావు వంశధార ప్రధాన కాలువను అధికారులతో



కలిసి మంగళవారం పరిశీలించారు. ఎగువ ప్రాంతం నుంచి ఎక్కువగా వర్షపునీరు ఇన్ ఫ్లో రావడంతో కాలువలోకి వరద నీరు చేరడంతో కాలువ పైనుంచి రోడ్డు మీదకు వరద నీరు వచ్చి పడుతున్నట్లు గుర్తించారు. ఈ సమస్య ప్రస్తుతానికి పరిష్కారం కావడంతో, మరలా నీటి ఉధృతిని అధికమైతే అరికట్టే చర్యలు చేపట్టాలని వంశధార శాఖ అధికారులకు సూచించారు. ప్రజలకు, రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ పరిశీలనలో తహసిల్దార్ రాంబాబు, మండల ప్రత్యేక అధికారి రాధా, డిప్యూటీ తాసిల్దార్ గోవిందరావు, మండల సర్వేయర్ గోవిందరావు, వంశధార శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టిబి ముక్త భారత్ అభియాన్ ర్యాలీ



**పలాస, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి అద్యక్షతన యూత్ రెడ్ క్రాస్ సొసైటీ కో ఆర్డినేటర్ ఎల్.గణపతి రావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి మాట్లాడుతూ టిబి (క్షయవ్యాధి) అనేది క్రమం తప్పకుండా చికిత్స చేయించుకుంటే పూర్తిగా నయం అయ్యే వ్యాధిఅని,అందువల్ల ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించి,అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు.అలాగే జన్ భాగిదారి ద్వారా పరిశు భ్రతను పాటించడం టిబి నిర్మూలనలో కీలకమైన అంశమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ పి. వెంకటరమణ,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి. మధు,లైబ్రేరియన్ బి.నరసింహులు,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతి చెందిన బాలుడు శాపంగా మారిన ఎరువు గుంత



**సారవకోట, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం బద్రి గ్రామానికి చెందిన సింహ దాలినాయుడు కుమారుడు సింహ లోకేష్ సుమారు మూడు సంవత్సరములు వయసుగల బాలుడు మంగళవారం కంపోస్ట్ పిట్ దీనినే ఎరువు గుంత అంటారు దీనిలో పడి మృతి చెందాడు ఈ మధ్య అల్పపీడనం ద్రోని సంభవించిన కారణంగా వర్షాలు రోజు కురుస్తుండడంతో ఇందులో నీరు చేరి చిన్నారి పడి పోయి మృతి చెందాడు ఇలాంటి సంఘటనలు మరల ఎక్కడ జరగకుండా ఉండడానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ కుమార్ తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు వర్షాలు కురుస్తున్న కారణంగా కాలువలు చెరువులు ఇంకుడు గుంతలు ఎరువు గుంతలు వాగులు వైపు చిన్నారులకు వెళ్ళనివ్వకుండా తగు జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు ఈ ఇంకుడు గుంతలు మరియు కంపోస్టు పిట్స్ దేనిని ఎరువుగుంత అంటారు వీటిపై మూతలు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ పనులు ఉపాధి హామీ పథకంలో ఏంటి ఆవరణ పక్కన ఈ గోతులు తవ్వించారు ఇంట్లో వాడిన కూరగాయలు పేడ ఇతర వేస్ట్ పదార్థాలు వేసి ఇది ఎరువుగా మారడానికి ఉపయోగిస్తారు.


# ఎగ్ స్టాల్ ప్రారంభించిన కూటమి నాయకులు..

### ప్రతిరోజు ఒక గుడ్డుతో ఆరోగ్యం మీ సొంతం..



**నరసన్నపేట, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం, మారుతీనగర్ జంక్షన్ వద్ద సెర్ప్ ఆధ్వర్యంలో మంజూరైన ఎగ్ స్టాళ్లను మంగళవారం ప్రారంభించిన, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, ఉప సర్పంచ్ కృష్ణ బాబు, మహిళా అధ్యక్షురాలు పుచ్చల కల్పన. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు , శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాలు మేరకు మహిళలను ఆర్థికంగా ఉపాధి కల్పిస్తూ ప్రోత్సహించాలని లక్ష్యంతో సెర్ప్ (వెలుగు డిపార్ట్మెంట్ ) ఆధ్వర్యంలో సండే హో యా మండే రోజ్ కావు అండే.. నినాదంతో ఎగ్ స్టాల్ సెర్ప్ అధికారులు మంజూరు చేశారు. ప్రతిరోజు ఆరోగ్యవంతమైన జీవితానికి ఒక గుడ్డు ప్రతి ఒక్కరు తినాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి కృతనిచ్చయముతో ఈ ఎగ్ స్టాల్ ను ఏర్పాటు చేశారని, దీనిని సక్రమంగా నడిపి నెలకి 15000 వరకు ఆదాయాన్ని పొందవచ్చని నాయకులు గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ సర్పంచ్, పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టీ బాబు , మహిళా అధ్యక్షరాలు పూచ్చల కల్పనా ,ఉప సర్పంచ్ సాసుపల్లి క్రిష్ణ బాబు , పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు , పిఎసిఎస్ డైరెక్టర్ సారిపల్లి మధు , వార్డ్ సభ్యులు బోయిన సతీష్ ,సీనియర్ నాయకులు బోయిన నరసింహమూర్తి, తెలుగు యువత సభ్యులు రావాడ గణపతి ,యర్రయ్య , వెలుగు సీసీలు వెంకటరమణ, పరమేశ్వరరావు, రవి పాల్గొన్నారు.

## పిసీసీ సభ్యుడు కె ఎస్ ఏ రామయ్య నాయుడు మృతి



**పరవాడ, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు. ఏఐటియుసి రాష్ట్ర నాయకులు. ఎన్ టి పి సి కార్మిక నేత కే ఎస్ ఏ రామయ్య నాయుడు మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు విశాఖలో గల ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం గుండెపోటుతో మరణించారని తెలిపారు. మృతి చెందిన రామయ్య నాయుడు స్వగ్రామం ధర్మారాయుడుపేటలో బుధవారం ఇంటి వద్దకు పర్థిక దేహాన్ని తీసుకొస్తామని గురువారం అంత్యక్రియలు చేస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. రామయ్య నాయుడు మృతికి పలు పార్టీల నాయకులు, అభిమానులు తమ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు.

## బాబు షురూటీ మోసం గ్యారంటీ

### గ్రామ రచ్చబండ కార్యక్రమం 11 వ రోజు

అచ్యుతాపురం ఆగస్టు 19 మేజర్ న్యూస్..యలమంచిలి నియోజకవర్గ





సమన్వయకర్త శ్రీ కరణం ధర్మశ్రీ బాబు షురూటీ మోసం గ్యారంటీ గ్రామ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా 11వ రోజు. ఎలమంచిలి మున్సిపాల్టీ పరిధిలో 12,13,14,15%ဎ%16 వార్డులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిచయం అవుతూ, గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని. చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని ప్రతి కార్యకర్తను ధర్మశ్రీ ఆకాంక్షించారు. వైసీపీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఎంపీపీ లిబోదెపు గోవింద్ టౌన్ పార్టీ అధ్యక్షులు లిబొద్దపు ఎర్రయ్య దొర ,రాష్ట్ర మహిళా విభాగం సహాయ కార్యదర్శి లిఅమృతవల్లి, వైస్ చైర్మన్లు లిఅరెపు గుప్తా లిబెజవాడ నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సేనాపతి లిసంధ్యారాణి రాము వైసీపీ సీనియర్ నాయకులు లినెట్టం సత్యనారాయణ గారు,నియోజకవర్గ బూత్ కమిటి అధ్యక్షులు మూర్తి , కౌన్సిలర్స్ కొఠారు కొండబాబు , త్రినాథ్, మరియు ఆయా గ్రామాల స్తానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

# జీవీఎంసీ మంత్రిపాలెంలో పుట్టగొడుగుల్లా అనాధికార నిర్మాణాలు

### భారీగా టౌన్ ప్లానింగ్ ఆదాయానికి గండి





**పరవాడ ప్రతినిధి, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** జివిఎంసి పరిధి 85 వ వార్డు మంత్రి పాలెం రెవిన్యూ అనధికార నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. గతంలో ఈ గ్రామం జీవీఎంసీ లో విలీనం కాకముందు గ్రామీణ నిరు పేదలకు గృహాలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ కాలనీని వికలాంగుల కాలనీ గా పిలుస్తారు. అయితే ప్రభుత్వం ఇటీవల ఈ ప్రాంతం లో ట్రై జంక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది .దీంతో అక్రమార్కులు కళ్ళు ఖాళీ స్థలాలపై పడింది. కొంతమంది తమకు గతంలో ఇచ్చిన పట్టా స్థలాల్లో ఇల్లు నిర్మించు కున్నా అదే పట్టా స్థలాల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో నిబంధనకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా తిరిగి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు . కానీ ఒక ఇంటి పట్టా తో ఒక ఇంటిని మాత్రం నిర్మాణం చేయాలి అలా కాకుండా ఖాళీ స్థలం ఉంది కదా అని చెప్పి మరో ఇల్లు నిర్మించటం చట్టరీత్యా నేరం. ఒకవేళ నిర్మాణాలు చేయాలనుకుంటే జీవీఎంసీ అనుమతులు తప్పనిసరి. కానీ జివిఎంసి సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో జోన్ 6 లో ఉన్న 85 వ వార్డులో ఇష్టానుసారంగా ఎవరు పడితే వాళ్ళు ఎక్కడపడితే అక్కడ ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారు. దీంతో జీవీఎంసీ కి ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం ఉంది. మంత్రి పాలెం గ్రామంలో రామాలయం వీధిలో ఒక భారీ భవనం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు. అదేవిధంగా వాటర్ ప్లాంట్ సమీపంలోనూ, గ్రామానికి ఎంట్రన్స్ లోను పదుల సంఖ్యలో అనుమతులు లేని నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. నియంత్రించాల్సిన టౌన్ ప్లానింగ్ సెక్రటరీ ప్యాకేజీఏ ముద్దు అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇటీవల కొత్తగా నియమితులైన టౌన్ ప్లానింగ్ సెక్రటరీ తన రూటే సపరేటు అన్న రీతిలో ప్లానింగ్ కన్నా కరెన్సీ కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు తీసుకోని ఇళ్ల నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ ఆదాయానికి గండి పడకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే అని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికే అనుమతులు లేని నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి ప్రజా సంఘాలు సిద్ధమయ్యాయి.

# రాంబిల్లి పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలు

### రిసెప్షన్ కౌన్సిలింగ్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





**అచ్చుతాపురం ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** రాంబిల్లి వార్షిక తనిఖీల్లో భాగంగా పరవాడ సబ్ డివిజన్ , రాంబిల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన రిసెప్షన్ మరియు కౌన్సిలింగ్ సెంటర్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సిబ్బంది ఫిర్యాదారులకు సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా సహకరించాలని,

మహిళలు, బాల బాలికలపై జరిగే నేరాలు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని,సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఎటువంటి అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు. పారిశ్రామిక ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సైబర్ నేరాలు పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి. ప్రధాన కూడళ్ళు, వ్యాపార సముదాయాల మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల వద్ద, ప్రజల యొక్క సహకారంతో తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా పటిష్టంగా ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తీవ్రమైన కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. స్టేషను ప్రాంగణంలో గల వాహనాలు ఏ కేసుల్లో సీజ్ చేసినవి, ఎందుకు స్టేషను ప్రాంగణంలో ఉన్నవి అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలకు ఆయా కేసుల వివరాలను ట్యాగ్ చేయాలన్నారు. విచారణ ఇంకా పూర్తికాని కేసులలో విచారణను వేగవంతం చేయాలని, ఛార్జ్ షీట్ త్వరితగతిన వేసి కోర్టు అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన ట్రైల్స్ కి వచ్చేలా చేయాలని అధికారులకు ప్రత్యేకంగా సూచించారు. రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని, ప్రస్తుతం వారు జీవనోపాధికి ఏమేమి పనులు చేస్తున్నారో ఆరా తీశారు. వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నివారించేందుకు పగలు, రాత్రి గస్తీలను పునర్వ్యవస్థీకరించి నేరాలు నివారించేందుకు పటిష్ట గస్తీ ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు మరియు సమస్యలు గూర్చి ఆరా తీశారు. జి.ఎం.ఎస్.కేలు అనుసంధానంతో సమస్యాత్మక ప్రాంతాలు మరియు వార్డులలో తరచూ సందర్శించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలు నిర్వహించిన సమయంలో పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ విష్ణు స్వరూప్,రాంబిల్లి సీఐ సిహెచ్.నర్సింగరావు, ఎస్సై డి.నాగేంద్ర మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బకాయి వేతనాలు చెల్లించకపోతే ఆందోళన

## సిఐటియు నేత ఉమామహేశ్వరరావు హెచ్చరిక



**అరకులోయ, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు బకాయి వేతనాలు చెల్లించకపోతే ఆందోళన చేపడుతామని కూటమి ప్రభుత్వాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న తీరును ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాధ్యతలను చేపట్టిన కార్మికులకు బకాయి పడ్డ వేతనాల చెల్లింపుకు చర్యలు తీసుకోకపోతే ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ పథకాన్ని ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు వేతనాలు మంజూరు చేయలేదని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం గత ఆరు నెలలుగా మధ్యాహ్న భోజన పథకం బిల్లులు విడుదల చేయకపోయినప్పటికీ నిర్వహణ బాధ్యతలను చేపట్టిన కార్మికులు ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. పెండింగ్ బిల్లులు మంజూరు చేయకపోవడం పట్ల కార్మికులు అప్పులు పాలవుతున్నారన్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు పెడుతున్న కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు.

## అత్యున్నత ప్రమాణాలే దేశ అభివృద్ధి కీలకం

### ఏయూలో ప్రారంభమైన మూడు రోజుల ఎఫ్.డి.పి కార్యక్రమం



**విశాఖపట్నం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** అత్యున్నత ప్రమాణాలతో ఉత్పత్తుల తయారీ దేశాభివృద్ధిలో కీలకంగా నిలుస్తుందని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (సౌత్) మీనాక్షి గణేషన్ అన్నారు. మంగళవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం సమావేశ మందిరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల తో సంయుక్తంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ బిఐ ఎస్ నిర్వహిస్తున్న ప్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ "స్టాండడైజేషన్ అండ్ కాన్ఫార్మిటీ అసిస్టెంట్" ను ఆమె ప్రారంభిందారు అనంతరం మాట్లాడుతూ సంస్థకు, ఒక వ్యవస్థకు శక్తినిచ్చేవి కేవలం ప్రమాణాలేనని అన్నారు. మూడు రోజుల శిక్షణలో భాగంగా అధ్యాపకులకు భారతీయ అంతర్జాతీయ ప్రమాణాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. 2023లో ఆంధ్ర విశ్వవిద్యాలయం బి ఐ ఎస్ తో అవగాహన ఒప్పందం చేసుకొని విభిన్న కార్యక్రమాలను, పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహిస్తోందని చెప్పారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యులు అందిస్తున్నారని ప్రశంసించారు. ఆచార్యులకు విభిన్న అంశాలపై బిఐఎస్ చెందిన నిపుణులు విస్తృత అవగాహన కల్పిస్తారని చెప్పారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు, బి ఐ ఎస్ సంయుక్తంగా కలిసి పనిచేయడం ఈ ఎఫ్ డిపి ప్రత్యేకతని వివరించాడు.

## రద్దు అయిన వికలాంగ ఫించను దారులు అధైర్య పడవద్దు

### మున్సిపల్ కమిషనర్ రామారావు



**పలాస, ఆగష్టు 19, మేజర్‌న్యూస్:** రద్దు అయిన వికలాంగుల పింఛను దారులు అధైర్యపడవద్దు అని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు. పలాస పురపాలక సంఘ కార్యాలయంలో వెల్ఫేర్ కార్యదర్శులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ రామారావు మాట్లాడుతూ రద్దయిన వికలాంగ ఫించను దారులతో వెల్ఫేర్ కార్యదర్శులు మరల దరఖాస్తు చేయించి కమిషనర్ వారి లాగిన్ లో అప్లోడ్ అయ్యేటట్లుగా చూడాలని ఆదేశించారు. దరఖాస్తు చేసుకున్న వికలాంగు పెన్షన్ దారులు కు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మరల వైద్యులతో చెకప్ చేయించి,తదుపరి వారికి పెన్షన్లు తిరిగి మంజూరు కాబడతాయని అన్నారు. రద్దు కాబడిన పింఛను దారుల్లో మనోధైర్యం నింపవలసిందిగా వెల్ఫేర్ కార్యదర్శి లకు సూచించారు. రద్దయిని పెన్షన్ దారులకు నోటీసులు జారీ చేసి వారితో మరల కొత్తగా దరఖాస్తు చేయించు కునేటట్లుగా పెన్షన్ దారులకు సహకరించాల్సిందిగా వెల్ఫేర్ కార్యదర్శులకు సూచించారు.

## నివగాం రోడ్డుకు తాత్కాలిక పరిష్కారం

### కొత్తూరు తహసీల్దార్ బాలకృష్ణ చొరవతో తక్షణ చర్యలు





**కొత్తూరు, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం నివగాం యస్ సి వీధి దగ్గర పాలకొండ హడ్డుబంగి ఆర్ అండ్ బి రోడ్డు గోతులు సమస్య కు తహసీల్దార్ కె బాలకృష్ణ తాత్కాలిక చర్యలు చేపట్టి సమస్య పరిష్కారం చేశారు. రోడ్డు ఏర్పడిన గోతుల్లో చేరిన నీరు వెళ్లేందుకు మార్గం లేకపోవడం తో ప్రోక్లీనర్ తో ప్రక్కన కాలువ త్రవ్వి నీరుబయటకు వెళ్ళేటట్లు చర్యలు చేపట్టారు. గోతుల్లో నిలువ ఉన్న నీరు బయటకు తొలగించారు. సోమవారం కురిసిన వర్షాలకు గోతుల నిండా నీరు చేరడంతో తహసీల్దార్ స్వయం గా వెళ్లి పరిస్థితి ని సమీక్షించారు. మంగళవారం వర్షం కాస్త తగ్గుముఖం పట్టడం తో తహసీల్దార్ తన సిబ్బంది తో వెళ్లి తాత్కాలిక చర్యలు చేపట్టారు. సహాయక చర్యల్లో మండల సర్వేయర్ గవరయ్య , సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగ కుండా తాత్కాలిక చర్యలు చేపట్టి రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలుగ కుండా రెవిన్యూ అధికార్లు చర్యలు చేపట్టడం పై గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## కరవంజలో పొలం పిలుస్తుంది..



**జలుమూరు, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** మండలంలోని కరవంజ గ్రామంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించినట్లు ఏవో కింజరాపు రవికుమార్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు ఎరువులు ఏ విధముగా వాడితే మంచి దిగుబడి వస్తుందని తెలిపారు, వ్యవసాయానికి తెగుళ్ల వస్తే వాటి నివారణ చర్యలు సంక్షిప్తంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం ప్రెసిడెంట్ జుత్తు అప్పలనాయుడు ,ఏ ఈ ఓ సురేష్ కుమార్, సహాయకులు జ్యోత్స్న, రైతులు పాల్గొన్నారు.

## పి సి బి డైరెక్టర్ గా సందీప్ పంచకర్ల బాధ్యత మహోత్సవములో భీమిలి నియోజకవర్గం జనసేన నాయకులు



**అనందపురం, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి డైరెక్టర్ గా భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ ,డాక్టర్ సందీప్ పంచకర్ల, విజయవాడ ప్రధాన కాలుష్య నియంత్రన మండలి కార్యాలయంలో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు హాజరయ్యారు. చైర్మన్ సమక్షంలో ఇద్దరు డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకారానికి , భీమిలి నియోజకవర్గం నాయకులు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు శాఖరి శ్రీను బాబు, జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్, జిల్లా ప్రోగ్రాం కమిటీ నెంబర్ బంంగార్ నాయుడు, తో నియోజవర్గ నాయకులు పి సి బి కార్యాలయంలో కలిసి నూతన డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సందీప్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు , ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు గోవింద్ బాలు, శివకృష్ణ, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, బొద్దాపు గోవింద్ ,కోయ్యి నాని, లోడగలు సురేష్, కొణితల శంకర్, సురేష్, సుబ్బు , విజయ్, భార్గవ్ ,హేమంత్, బంగారు రాజు, సాయి, ఆనంత్తదితర నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## జీవీఎంసీలో ఉద్యోగుల పదోన్నతపై మేయర్ సమీక్ష



**విశాఖపట్నం, ఆగష్టు 19 మేజర్ న్యూస్ :**జీవీఎంసీలో జూనియర్ సహాయక ఉద్యోగుల పదోన్నతులపై నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో జీవీఎంసీ అదనపు కమీషనర్ డివి రమణమూర్తి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సహాయక ఉద్యోగుల పదోన్నతులపై అదనపు కమిషనర్ మేయర్ కు పదోన్నతులకు సంబంధించి వివరాలను తెలియజేయగా, మేయర్ స్పందిస్తూ జీవీఎంసీలో జూనియర్ సహాయక ఉద్యోగులను సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించేందుకు గత ఐదు సంవత్సరాల నుండి పలు కారణాల వలన పదోన్నతులు కల్పించడం జరగలేదని, నేడు అందరి ఉద్యోగులను సమన్వయపరిచి వారి అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం అర్హత కలిగిన 30 మంది జూనియర్ సహాయకులకు సీనియర్ సహాయకులుగా పదోన్నతులు కల్పించడం జరుగుతుందని, అర్హత కలిగిన మిగిలిన వారందరికీ మార్చి 2026 నాటికి పదోన్నతులు కల్పించడం జరుగుతుందని మేయర్ హామీ ఇచ్చారు. జూనియర్ సహాయకులు సీనియర్ సహాయకులుగా పొందవలసిన పదోన్నతలపై ఎటువంటి అనుమానాలు లేకుండా సమిష్టిగా సమన్వయంతో అవగాహన కలిగి ఉండాలని అందరికీ పదోన్నతులు కల్పించడమే లక్ష్యంగా జీవీఎంసీ చర్యలు చేపడుతుందని మేయర్ ఉద్యోగులకు తెలిపారు.

## గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా



**విశాఖపట్నం, ఆగస్టు 19, మేజర్న్యూస్:** దక్షిణ నియోజకవర్గం లో నిరుద్యోగ యువతీ యువకుల కోసం జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ జాబ్ మేళా క్యాలెండర్ ను రాష్ట్ర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం ఆవిష్కరించారు. పదవతరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, ఏదైనా పీజీ చదివినవారికి ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఈనెల 22వ తేదీ ఉదయం 9 గంటలకు జైలు రోడ్డు వద్దగల ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో దాదాపు 30 కంపెనీలు 1000 మంది పైగా ఉద్యోగాలు కల్పించడం కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర మంత్రి పి ఎస్ సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం లో నిరుద్యోగ యువతీ యువకులు కు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళా ద్వారా యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ హరిప్రసాద్, రూరల్ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే శ్రీ రమేష్ బాబు, ఎలమంచిలి ఎమ్మెల్యే విజయకుమార్, డిప్యూటీ మేయర్ గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసులా జోలికొస్తే తరిమికొడతాం!

### - గుజ్జలి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఆదివాసీ లా చట్టాలకు వ్యతిరేకం

### - నవయుగ కంపెనీ అక్రమంగా నిర్మించిన సరిహద్దు దిమ్మను ధ్వంసం చేసిన ఆదివాసులు.



**అనంతగిరి, ఆగష్టు 19, మేజర్న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయతీ పరిధిలో గల గుజ్జలి గ్రామ సరిహద్దులో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నవయుగ కార్పొరేట్ కంపెనీ అక్రమంగా నిర్మించిన సరిహద్దు దిమ్మాలను సాంప్రదాయ ఆయుధాలైన గునుపాలు గొడ్డలి సుత్తిలతో ఆదివాసీలు తొలగించారు. ఆదివాసిలా, అడవి, భూమి జోలికొస్తే తరిమికొడతామని హెచ్చరించారు. గుజ్జెల్లి గ్రామాల్లో ఆదివాసీ లా సంప్రదాయ ఆయుధాల తో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనర్స, అనంతగిరి జెడ్పిటిసి దిసరి గంగరాజు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్, గుమ్మకోట పంచాయతీ సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాలో గుజ్జలి చిట్టంవలస, పెదకోట హైడ్రోజన్ నిర్మాణం కోసం 51 జీవో జారీ చేసిందని, ఏజెన్సీ ప్రాంతాని అదాని, నవయుగ మొదలగు కార్పొరేట్ కంపెనీ లకు అప్పగించడం అన్యాయం అన్నారు. గుజ్జేలీ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం పరిసర ప్రాంతాల్లో నవయుగ కార్పొరేట్ కంపెనీ అక్రమంగా సరిహద్దు దిమ్మలు నిర్మించారు. ఎగువ డ్యామ్ నిర్మాణం కోసం అరకు వేలి మండలం ఇరగాయి లోతేరు పంచాయతీల పరిధిలో దూదికొండ ముర్రిగూడ కాగువలస గ్రామ పరిసరాల్లో కూడ నవయుగ కార్పొరేట్ కంపెనీ అక్రమంగా నిర్మించిన సిమెంట్ దిమ్మలు నిర్మించారు. గుమ్మకోట పంచాయతీ కీ కనీసం తెలియదు దాని అన్నారు. అక్రమంగా సరిహద్దులో సిమెంట్ దిమ్మలు ఏర్పాటుపై గుమ్మకోట పంచాయితీ మరియు పాడేరు మండల పరిషత్ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తూ వాటిని వెంటనే తొలగించాలని రెవెన్యూ అధికారులకు, పోలీసు అధికారులకు మరియు ఐ. టీ. డి. ఏ అధికారులకు ఫిర్యాదు చేసినేటికీ 20 రోజులు కావస్తుందని, ప్రభుత్వ అధికారులు స్పందించలేదన్నారు. రాత్రిపూట గ్రామంలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం వల్ల ఆదివాసులు తీవ్రమైన భయభ్రాంతులకు గురి అవుతున్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల అరకు, అనంతగిరి మండలాలతో పాటు మన్యం పార్వతిపురం జిల్లా పాచిపేట మండలం కొన్ని గ్రామాలు కలిపి 35 గ్రామాలు జల సమాధి అవుతుందని, వేలాది ఎకరాల జిరాయితి, అటవీ భూములు, జీడిమామిడి తోటలు, చెట్లు వన్యప్రాణిలు జల సమాధి చేసి ఆదివాసులకు అడవి నుండి గెంటివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని, ఆదివాసి షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసుల హక్కులు చట్టాలు 1/70 చట్టం, పెసా చట్టం, అటవీ హక్కుల చట్టాలను ఉల్లంఘించి ఆదివాసుల గ్రామసభ అనుమతి లేకుండా ఏకపక్షంగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నవయుగ కంపెనీకి అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు తక్షణమే రద్దు చేయాలని ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూముల పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.

ఇప్పటివరకు గుమ్మకోట గ్రామపంచాయతీ, అనంతగిరి మండల ప్రజా పరిషత్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు రద్దు చేయాలని తీర్మానం చేశాయని, పిసా గ్రామసభలు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేకంగా తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వం పంపిన నిసిగ్గుగా ఆదాని నవయుగ బడా కంపెనీలకు ఆదివాసుల అడవులు భూములు దార దత్తం చేయడం అన్యాయమని ఆదివాసుల అడవి భూమి జోలికొస్తే ఎంతటి వారైనా తరిమికొడతామని హెచ్చరించారు. గిరిజనుల సమస్యలను పరిష్కారం చేయడం మానేసి కొత్త సమస్యలను సృష్టించి గిరిజన హక్కులకు చట్టాలకు విఘాతం కలిగించే చర్యలకు ప్రభుత్వాలు పూనుకోవడం అత్యంత దారుణమైన చర్య అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ పిసా కార్యదర్శి కిలో రామన్న ఆదివాసి గిరిజన సంఘం అనంతగిరి మండల నాయకులు వెంకటరమణ నరాజీ సురేష్ బాబు కొండన్న గుమ్మ కోట గుజ్జేలి తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## "ఏ యం సి "డైరక్టర్ గా కమలమ్మ



**కొత్తూరు, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** హిరమండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ గా కొత్తూరు గ్రామానికి చెందిన చోడవరపు కమలమ్మ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏ యం సి పాలకవర్గంలో డైరక్టర్ గా నియమించినందుకు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## "ఏయంసి" డైరక్టర్ కమలమ్మ బీజేపీ కాదు



**కొత్తూరు, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** ఏ యం సి డైరక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన చోడవరపు కమలమ్మ భారతీయ జనతా పార్టీకి చెందిన వారు కాదని మండల బీజేపీ పార్టీ ఖండించింది. జిల్లా బీజేపీ లో ఆమె క్రియాశీల మరియు సాధారణ సభ్యురాలు గా లేరని మండల బీజేపీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి కె దమయంతి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు సి హెచ్ నరసింహ మూర్తి, సీనియర్ నాయకులు జిల్లా మాజీ కార్యదర్శి వలురౌతు ప్రసాదరావు మీడియా సమావేశం లో వెల్లడించారు. బీజేపీ తరపున డైరక్టర్ గా నియమించినట్లు వచ్చిన ప్రకటన లు అవాస్తమన్నారు.బీజేపీ కి ఆమెకు ఎటువంటి సంభందం లేదనితెలిపారు.

## ఉదంద్రావు రమణబాబు ఖాతాలో మరో పురస్కారం



**నరసన్నపేట, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ సాహితీ సామాజిక సేవా సంస్థ కవితారల వేదిక వారు వాక్ స్వాతంత్ర్యం అనే అంశంపై దేశ వ్యాప్తంగా అంతర్జాల వేదికగా నిర్వహించిన కవితా పోటీలో నరసన్నపేటకు చెందిన కవి ఉదంద్రావు రమణబాబు విజేతగా నిలిచి కవితారల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఎస్.కె.నజీర్ గారి ద్వారా విజేత ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. సంస్థ నిర్వాహకురాలు శ్రీమతి సిద్దాబత్తిని రమాదేవి గారు మరియు నరసన్నపేటకు చెందిన పలువురు. రమణబాబుకు అభినందనలు తెలిపారు.

## ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రష్యన్ యూనియన్ ఆఫ్ ఇండస్ట్రియలిస్ట్స్ అండ్ ఆంట్రప్రెన్యూర్స్ మధ్య నైపుణ్యాభివృద్ధిలో వ్యూహాత్మక భాగస్వామ్యం



**విశాఖపట్నం, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రష్యా ప్రతినిధి బృందం విశాఖలో పర్యటించింది. పరిశ్రమ, వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రతినిధులు, రష్యన్ యూనియన్ ఆఫ్ ఇండస్ట్రియలిస్ట్స్ అండ్ ఆంట్రప్రెన్యూర్స్, ప్రముఖ విద్యావేత్తలు, సాంకేతిక నిపుణులు ఈ బృందంలో పాల్గొన్నారు. ఈ సమావేశం టెక్నికల్, వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రంగంలో అంతర్జాతీయ సహకారానికి ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఫోర్ పాయింట్ హొటల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ & ట్రైనింగ్ ప్రధాన కార్యదర్శి కోన శశిధర్ ఏపీ ఎస్ ఎస్ డి సి & మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో గణేష్ కుమార్ ప్రారంభించారు. రష్యన్ బృందానికి సీనియర్ ఆర్ఎస్‌పీపీ నేతృత్వం వహించింది. మెకానికల్, ఎలక్ట్రికల్, వెల్డింగ్, మెటలర్జీ రంగాల్లో నైపుణ్యం కలిగిన 12 మంది ప్రతినిధులు ఈ బృందంలో ఉన్నారు. రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్య , నైపుణ్య ఎకోసిస్టమ్ పై కోన శశిధర్ రష్యన్ ప్రతినిధులకు వివరించారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో విశ్వవిద్యాలయాల కీలక పాత్రపై ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ. జి.పి. రాజశేఖర్ సూచనలు చేశారు.రష్యా ప్రతినిధులు ఇండస్ట్రీ%–%అకాడెమియా భాగస్వామ్యాలు మరియు ప్రాంతీయ పరిశ్రమలకు అనుకూల సాంకేతికతలపై చర్చించారు. కరికులం రూపకల్పన, ప్రాక్టికల్ శిక్షణ, అప్రెంటిస్‌షిప్‌లు, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ తదితర అంశాలపై సంయుక్త చర్చలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ ఎస్ ఎస్ డి సి, ఆర్ఎస్పీపీ మధ్య లెటర్ ఆఫ్ ఇంటెన్ట్ పై సంతకాలు జరిగాయి. దీని ద్వారా సంయుక్త ప్రాజెక్టులు, శిక్షణా కార్యక్రమాల రూపకల్పన, జ్ఞాన మార్పిడి, వ్యూహాత్మక సహకారం కోసం మార్గం సుగమం కానుంది. ఈ ఒప్పందం ఆధారంగా ఆంధ్రప్రదేశ్ యువతకు దేశీయంగా మరియు రష్యన్ పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు మెరుగుపడనున్నాయి.

## పోటాస్ లోపం గల వరి చేనుకు నివారణ పద్ధతులు



**కోటబొమ్మాళి, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** ఖరీఫు సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న వరి సాగుకు పోటాస్ లోపం ఉందని దీని నివారణకు 20 కేజీల మ్యురేట్ ఆప్ పోటాష్‌ను ఎకరాకు వేసుకోవాలని అయుదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు జీఎస్. రాయ్, డాక్టర్ హరిలు అన్నారు. వీరు మండలంలోగల శ్రీజగన్నాథపురం గ్రామంలో వరి క్షేత్రాలను పరిశీలించారు. అలాగే మూడు రోజులు గా కురుస్తున్న వర్షాలు రైతులకు బాగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, ఏఈవో బి. అరుణ, వీఏఏ బాలకృష్ణ , రైతులు పాల్గొన్నారు.

## 8 లక్షల పది వేలకు వారపు సంత వేలం పాట ఖరారు




**కోటబొమ్మాళి, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** మండలంలో గల నారాయణవలసలో ప్రతి గురువారం జరిగే వారపు సంత అశీలు వసూళ్లు చేసుకొనుటకు గాను వేలం పాట మంగళవారం ఖరారైంది. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన వేలంపాటకు కోటబొమ్మాళి మండలం నారాయణవలస గ్రామానికి చెందిన టి. సంతోషి, జలుమూరు మండలం పెద్ద దూగం గ్రామానికి చెందిన తర్ర గణపతిరావులు పాటలో పాల్గొనగా సంతోషి రూ. 80,05,000 లుకు పాటను పాడగా అమె పై రూ. 5వేలు అధనంగా వేసి గణపతిరావు రూ. 80,10,000లకు పాటను సొంతం చేసుకున్నారు. ఈ పాట కాల పరిమితి 32 వారాలు ఉంటుందని 2026 మార్చి 31వరకు గణపతిరావు అశీలు వసూళ్లు చేసుకోవచ్చునని ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్ తెలిపారు.

## విదేశీ పక్షులు అక్రమ రవాణా

### – ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

### అటవీ శాఖ రేంజర్ మురళీకృష్ణ



**పలాస, ఆగష్టు 19, మేజర్ న్యూస్:** విదేశీ పక్షులను పశ్చిమ బెంగాల్ నుంచి తమిళనాడుకు మంగళవారం కారులో రవాణా చేస్తున్న ఇద్దరు స్మగ్లర్లు ను పలాస అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు.స్మగ్లర్లు నుంచి 236 వివిధ రకాల విదేశీ పక్షులను స్వాధీనం చేసుకుని పశ్చిమ బెంగాల్ కు చెందిన ఇద్దరు స్మగ్లర్లును అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు పలాస అటవీ శాఖ రేంజర్ మురళీకృష్ణ నాయుడు తెలిపారు. కాశీబుగ్గ అటవీ శాఖ కార్యాలయంలో మురళీ కృష్ణ విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పలాస మండలం సుమ్మాదేవి జాతీయ రహదారి సమీపంలో ఉన్న అమరావతి లాడ్జి వద్ద విదేశీ పక్షులు అక్రమ రవాణాకు సిద్ధమైందని సోమవారం రాత్రి తమకు సమాచారం రావడంతో లాడ్జి వద్దకు వెళ్ళి పరిశీలించగా కారులో ఎగ్జిటియిట్ పక్షులను ఉన్నట్లు గుర్తించామని,కారు వివరాలు సేకరించగా అదే లాడ్జిలో ఉంటున్న పశ్చిమ బెంగాల్ కు చెందిన గొంటి దాస్,అమృత ఘూయాన్ అనే ఇద్దరు స్మగ్లర్లు పక్షులను పశ్చిమ బెంగాల్ నుంచి తమిళనాడుకు తరలిస్తూ మార్గమధ్యంలో నిలిచినట్లు పరిశీలనలో తేలిందన్నారు.కారులో ఉన్న విదేశీ పక్షులు, స్మగ్లర్లును కాశీబుగ్గలో ఉన్న అటవీ శాఖ కార్యాలయానికి తీసుకు వచ్చి విచారణ చేయగా కారులో వివిధ జాతులకు చెందిన 236 విదేశీ పక్షులు లభ్యమయ్యాయి అని తెలిపారు.ఈ పక్షులను పశ్చిమ బెంగాల్ నుంచి తమిళనాడులో విక్రయించేందుకు తీసుకు వెళ్ళుతున్నట్లు విచారణలో తేలిందన్నారు.స్మగ్లర్లు పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నామని,పక్షులను విశాఖపట్నం జూకు తరలిస్తామని చెప్పారు. గతంలో కూడా 21 విదేశీ ప్రాణులను జాతీయ రహదారి మార్గం గుండా అక్రమ తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని మురళీ కృష్ణ తెలిపారు.

## మహేంద్ర తనయ కాజ్ వేలో వరద ఉధృతిని పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్.



**పాతపట్నం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** మహేంద్ర తనయ క్యాజు వే కు దగ్గరలో ఉన్న రెండు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు మరియు తాసిల్దార్ ప్రసాదరావు కోరారు. వరద తగ్గిన తర్వాత ప్రజలు క్యాజు వే ద్వారా రాకపోకలు సాగించవచ్చని చెప్పారు. మండలంలో మరెక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగలేదని చెప్పారు. మండల సిబ్బంది అందరూ అక్రమంగా అప్రమత్తంగా ఉన్నారని చెప్పారు. సచివాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి 24 గంటలు విధుల్లో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో మరియు ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసు కుంటున్నట్లు చెప్పారు.

## కేజీబీవీ ప్రిన్సిపాల్‌ను పరామర్శించిన రెడ్డి శాంతి



**పాతపట్నం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:**ఆమదాలవలస టీడీపీ ఎమ్మెల్యే కూన రవి కుమార్ వేధింపుల కారణంగా ఆత్మహత్యా యత్నం చేసి, శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పొందూరు కేజీబీవీ ప్రిన్సిపాల్, దళిత మహిళ రేజేటి సౌమ్యను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు కుంబా రవిబాబు, నర్తు రామారావు, పలు నియోజకవర్గాల సమన్వయకర్తలు, జిల్లా నాయకులుతో కలిసి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు సౌమ్యకు వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## పాతపట్నంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**పాతపట్నం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఫోటో అండ్ వీడియోగ్రఫీ నియోజకవర్గం సంఘం ( పి.ఎన్.పీ.వీ.డబ్ల్యూ.ఏ )అధ్యక్షుడు తూలుగు భుజంగరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఫోటోగ్రఫీ కనుగున్న డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ ని కనుగునేందుకు డాగ్యూరే చేసిన కృషిని వివరించారు. అతని వల్లే మనం ఫోటోగ్రఫీ పై ఆధారపడి జీవిస్తున్నామని ఈ రోజు నిర్వహిస్తున్న ఫోటోగ్రఫీ దినోత్సవం ఫోటోగ్రాఫర్ లకు పండగ దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ సంఘ అధ్యక్షుడు తూలుగు భుజంగరావుతో పాటు రాము ఫోటో స్టూడియో,కస్తూరి ఫోటో స్టూడియో,సునీత ఫోటో స్టూడియో,వెంకట్ ఫోటోగ్రఫీ, మధు డిజిటల్,శంకర్ డిజిటల్స్,సాయి డిజిటల్, ఈశ్వర్ స్టూడియో, తదితరులు పాల్గున్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు.గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలపై పలాస నియోజకవర్గంలో ఏదైనా సమస్యల తలెత్తాయా, లేకుంటే రైతులకు గాని,ఇటు విద్యుత్ సరఫరా విషయంలో గానీ,పశువులకు గాని ఎటువంటి నష్టం జరిగిందా అనే కోణంలో ఎమ్మెల్యే శిరీష మంగళవారం అధికారులతో ఫోన్ ద్వారా అరా తీసారు.ఎటువంటి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.దురదృష్ట వశాత్తూ నష్టం వాటిల్లినట్లైతే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సంభందిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే శిరీష సూచించారు.

## కానిస్టేబుళ్ళుగా ఎంపికైన అభ్యర్థులు నేడు హాజరుకావాలి

**– జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం (తండేవలస) వద్ద ఉదయం 9గం.లకు హాజరు కావాలి**

**– జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** గత డిసెంబర్,జనవరి నెలలో శ్రీకాకుళం జిల్లా,ఎచ్చెర్ల పోలీసు పరేడ్ గ్రౌండులో జరిగిన కానిస్టేబుళ్ళ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరై, సివిల్,ఎపిఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన పురుష,మహిళా అభ్యర్థులు నేడు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం,తండేవలస,(ఆర్.టి.ఓ కార్యాలయం దారి,శ్రీకాకుళం గ్రామీణ మండలం)వద్ద ఉదయం 9గంటలకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా, ఎచ్చెర్ల పోలీసు ఆర్మ్డ్ రిజర్వ్ పరేడ్ గ్రౌండులో సెలక్షన్స్ ప్రక్రియకు హాజరై, ఎపిఎస్పీ, సివిల్ విభాగాల్లో ఎస్.సి.టి. పి.సి.లుగా తుది రాత పరీక్షలో ఎంపికైన పురుష, మహిళా అభ్యర్థులు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం (డి పి టి సి) వద్ద హాజరుకావాలన్నారు. అభ్యర్థులు తీసుకురావలసిన ధృవీకరణ పత్రాలు.

1)అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్పుడు అప్లికేషనుతో జతపర్చిన ధృవకరణ పత్రాలు అన్నియు ఒరిజినల్ సర్టిఫికేట్స్,

2) పై అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు గెజిటెడ్ అధికారితో అటెస్టేషను చేయించిన మూడు సెట్ల జెరాక్స్ కాపీలు,

3) ఇటీవల తీయించిన మూడు పాస్పోర్టు సైజ్ కలర్ ఫోటోలు తో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

4)తదుపరి,హాజరైన అభ్యర్థి అటెస్టేషను ఫారం నందు పూర్తి వివరాలు పొందుపరిచిన తర్వాత గెజిటెడ్ అధికారితో ధృవీకరణ చేయంచడం తప్పనసరి.

## అభ్యంతరాలను ఆగస్టు 22లోగా తెలియజేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



**శ్రీకాకుళం, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** అభ్యంతరాలను ఆగస్టు 22వ తేదీలోగా తెలియజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. పలాస రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఈ-డివిజనల్ మేనేజరు, పోస్ట్ నకు జిల్లా సెలక్షన్ కమిటి నియామక నోటిఫికేషన్ కు సంబంధించి ఆగస్టు 10వ తేదీన వ్రాత పరీక్ష నిర్వహించారు. దీనికి సంబంధించి ఫలితాలు, అనుభవంనకు మార్కులతో కూడిన ప్రొవిజనల్ జాబితాను జిల్లా వెబ్ సైట్ srikakulam.ap.gov.in ఆగస్టు 20వ తేదీన ఉదయం 10 గంటలకు ఉంచబడునని ఆ ప్రకటనలో వివరించారు. ప్రొవిజనల్ జాబితాలో అనుభవంనకు మార్కుల పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఆగస్టు 22వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోగా శ్రీకాకుళం జిల్లా రెవిన్యూ అధికారికి నేరుగా అందజేయవలసినదిగా తెలిపారు. అభ్యర్థులు వివరాలకు జిల్లా వెబ్ సైట్ ను సందర్శించుకోవాలన్నారు.

## ఓబీసీలను బీసీల్లో కలిపేవరకు పోరాటం..



**జలుమూరు, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** తెలంగాణలో 26 ఓ బి సి కులాల జేఏసీ చైర్మన్, శ్రీరామరక్ష ఫౌండేషన్ అధ్యక్షులు బొడ్డేపల్లి శ్రీరామచంద్ర ఆహ్వానం మేరకు ఇటీవల వారి మాతృమూర్తి అమాయమ్మ స్వర్గస్తులైన విషయం తెలుసుకొని శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన స్వగృహం ఆమదాలవలస మండలం గుత్తావెల్లి గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణలోని మన ఆంధ్ర ఓ బి సి కులాలకు చెందిన ఏ ఏ కులాలను అయితే తొలగించారు ఆ కులాలన్నీ బీసీ ఏలో చేర్చే వరకు పోరాటం ఆపకూడదు అవసరమైతే భారత రాష్ట్రపతిని ద్రౌపదీ ముర్ము ను కలిసి అవసరమైన రోడ్ మ్యాప్ సిద్ధం చేసేందుకు విజయవంతంగా కృషి చేయాలని సూచించారు. వెనుకబడిన వర్గాల వారిని తొక్కేస్తున్న అగ్రవర్ణాల అరాచకాల్ని అడ్డుకట్ట వేసేందుకు ప్రతి ఒక్కరితో భాగస్వామిగా ముందుకు కదులుతామని భారత ఉపరాష్ట్రపతి అభ్యర్థి( 2025)మరియు శ్రీముఖలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు నాయుడు గారి రాజశేఖర్ అన్నారు..

## కుండపోత వర్షాలకు కూలిన ఇల్లు



**అరకులోయ, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** గత వారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ఓ గిరిజనుడి ఇల్లు కూలిపోయింది.కాయ కష్టం చేసి మట్టి గోడలు,పై కప్పు రేకులతో గిరిజనుడు గొల్లోరి. అప్పలస్వామి నిర్మించుకున్న నివాస గృహం కుండపోత వర్షాలకు నేలమట్టమయింది. అరకులోయ మండలం,బస్కి పంచాయతీకి చెందిన మొర్రిగుడ గ్రామంలో సోమవారం వేకువ జామున ఈ సంఘటన చోటు చేసుకుంది.ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలకు తడిసి ముద్దయిన పేద గిరిజనుడి ఇంటి మట్టి గోడ కూలిపోగా,పై కప్పు రేకులు ధ్వంసమయ్యాయి.ఈ ఘటనలో ఇంట్లో భద్రపరిచిన పంట గింజలు నాశనమయ్యాయి.జోరు వానలో గిరిజనుడు ఇల్లు కూలిపోయిందన్న సమాచారాన్ని తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి కిండంగి.రామారావు మొర్రిగుడ గ్రామాన్ని మంగళవారం సందర్శించి కూలిన ఇంటిని పరిశీలించి బాధిత గిరిజన కుటుంబీకులను పరామర్శించారు.కుండపోత వర్షాల కారణంగా నివాస గృహాన్ని కోల్పోయి కట్టుబట్టలతో వీధిన పడ్డ గొల్లోరి.అప్పలస్వామి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అనంతరం గ్రామ రెవిన్యూ అధికారిణికి వినతి పత్రం సమర్పించారు.